8-5Pg1exHMNWJQE.qxd:8-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 97 పేజీలు: 16 వెల: 6.50

**సువేందు పిఎ హత్య కేసుపై సిఐడి దర్యాప్తు**

**హార్ముజ్ తెరిచేందుకు ఇరాన్, అమెరికా ఒప్పందం**

5లో



## ఇంకెంత దూరం?

**ఇంకా దోలాయమానంలోనే విజయ్ ప్రభుత్వం ఏర్పాటు**

**మెజారిటీ ఎమ్మెల్యేల జాబితాతో రావాలన్న గవర్నర్**

**తెరపైకి మళ్లీ రిసార్టు రాజకీయాలు**

**15 మంది అన్నాడిఎంకె ఎమ్మెల్యేలను పుదుచ్చేరి తరలించిన పళనిసామి**

**తమిళనాట రసవత్తరంగా కోలీవుడ్ సస్పెన్స్ థ్రిల్లర్**

**చెన్నై, మే 7:** తమిళనాట రాజకీయాలు ఇపుడు కోలీవుడ్ సస్పెన్స్‌థ్రిల్లర్ సినిమాను తలపిస్తున్నాయి. ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ మార్కును చేరుకోలేకపోవడంతో టివికె విజయ్ తన ప్రయత్నాలను ముమ్మరంచేసారు. రాష్ట్ర గవర్నర్ ఆర్లేకర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరిన విజయ్‌కు చుక్కెదురే అయింది. మెజార్టీ మార్కు కనిపించడంలేదని 118 మంది ఎమ్మెల్యేల జాబితాతో రావాలని అయితే అప్పటివరకూ మరో పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించబోమని కూడా గవర్నర్ విజయ్‌కు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండుపర్యాయాలు గవర్నర్‌ను కలిసిన టివికె విజయ్ ఆపార్టీనేతలకు అదే సమాధానం రావడంతో భవిష్యత్తు కార్యాచరణపై న్యాయనిపుణులను కూడా విజయ్ పార్టీ సీనియర్లు సంప్రదింపులు జరిపారు. మరోపక్క రెండేసి స్థానాలు గెలిచిన విసికె, సిపిఐ పార్టీలు తమ నిర్ణయాన్ని హైకమాండ్ వద్దచర్చించి చెపుతామని శుక్రవారానికి వాయిదావేసారు. ఇదిలా ఉంటే ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్న టివికెను ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని బిజెపి చెప్పుచేతల్లో >>2

# సంక్షేమం సర్కార్ బాధ్యత

**బిజినెస్ రిఫార్మర్ పురస్కారం మన సమష్టి కృషికి నిదర్శనం**

**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,440 కోట్లు కేంద్ర సాయం**

**100 సంక్షేమ పథకాలు నూరుశాతం అమలు**

**కలెక్టర్ల సమావేశంలో వివరించిన సిఎం చంద్రబాబు**




గురువారం సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రులు అచ్చెన్నాయుడు, లోకేష్ తదితరులు

**విజయవాడ, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సచివాలయంలో గురువారం రెండు రోజుల పాటు జరిగే 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది..కాన్ఫరెన్సులో స్వాగతోపన్యాసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రతినిధులు అధికారుల కలయికే ప్రభుత్వం అన్నారు.ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా అనేక విధానాలు తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వాటిని సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను మనం ఖచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవి. అన్నారు.ఇప్పుడు డిబిటి ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయి.గత పాలకుల కారణంగా రాష్ట్రం గుంతలు పడిన రోడ్లతో విధ్వంసమైంది. ఇప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తున్నాం.అన్నారు.వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన్నారు,బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం మనందరి సమిష్టి కృషి అన్నారు.. 94 కేంద్ర పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల చెల్లించాల్సిన బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు.. ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ అన్నారు.మంత్రులు, సిఎస్ మొదలు కుని... గ్రామ స్థాయి అధికారి వరకు పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కింది అన్నారు.ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని >>2

# మమత సర్కార్ డిస్మిస్

**• ఆమె పదవికి రాజీనామా చేయకపోవడంతో తన అధికారాలను వినియోగించిన గవర్నర్ రవి • మమత పదిహేనేళ్ల పాలనకు తెర • రేపు కొలువుదీరనున్న కొత్త సర్కారు • సువేందు అధికారికే సిఎం ఛాన్స్?**

**కోల్‌కత, మే 7:** బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిఎం పదవికి రాజీనామా చేయనని భీష్మించుకు కూర్చున్న మమతా బెనర్జీకి గవర్నర్ ఆర్ ఎన్ రవి షాక్ ఇచ్చారు. మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో బెంగాల్ టిఎంసి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు. బెంగాల్ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్‌ఎన్‌రవి ప్రకటించారు. అలాగే గవర్నర్ మొత్తం మంత్రివర్గాన్ని రద్దు చేశారు. దీంతో మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగినట్లైంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ తన విచక్షణాధికారాలను ఉపయోగించారు. మే 7వ తేదీ అర్ధరాత్రితో బెంగాల్ అసెంబ్లీ 5 ఏళ్ల కాలపరిమితి ముగుస్తోంది. మరోవైపు ఓడిపోయినా మమతా బెనర్జీ సిఎం పదవికి రాజీనామా చేయలేదు. ఈ నేపథ్యంలో గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ నిర్ణయంతో మమతా 15 ఏళ్ల పాలనకు తెరపడింది. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బిజెపి శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బిజెపికి ఓటర్ కట్టబెట్టాడు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఓటర్ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బిజెపి అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ >>2





## వర్మకు షాక్!

**పిఠాపురం టిడిపి ఇన్‌చార్జి నుంచి తొలగింపు**

**కూటమిలో చెలరేగిన వివాదాలపై అధిష్ఠానం సీరియస్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే 7 (ప్రభాతవార్త) :** తెలుగు దేశం పార్టి అదిష్టానం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వర్మకు షాక్ ఇచ్చింది.ఫ్లెక్సీల వివాదం టిడిపి ఇంఛార్జ్ మార్పుకు చోటుచేసుకుంది. ప్రస్తుతం టిడిపి ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్న ఎస్‌విఎస్‌ఎన్ వర్మను బాధ్యతల నుండి తప్పిస్తూ అధిష్టానం ఝులక్ ఇచ్చింది. దీంతో నియోజకవర్గంలో మార్పులు చోటుచేసుకో బోతున్నాయి.విషయం తెలిసిన వర్మ కన్నీటి పర్యంతమయ్యారు. తనకు అదిష్టానం సంప్రదించాక ఈమేరకు చర్యలు తీసుకున్నారని వర్మ అనుయాయులు చెబుతున్నారు. తరచుగా వర్మ వ్యవహారం కూటమిలో >>2

## రాష్ట్రంలో 12 అదనపు జిల్లా సెషన్స్ కోర్టులు

**విజయవాడ,మే 7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా 12 అదనపు జిల్లా సెషన్స్ కోర్టులు ఏర్పాటు చేస్తూ న్యాయ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో 14వ అదనపు జిల్లా సెషన్సు కోర్టు, గుంటూరులో అదనపు ఫ్యామిలీ,జిల్లా సెషన్స్ కోర్టు,కృష్ణా జిల్లా గుడివాడలో 17వ అదనపుజిల్లా సెషన్స్ కోర్టు, కర్నూలులో 8వ అదనపు జిల్లా ,సెషన్స్‌కోర్టు. నంద్యాలో 9వ అదనపు జిల్లా ,సెషన్స్‌కోర్టు. విశాఖ పట్టణంలో 14వ అదనపు జిల్లా , సెషన్స్‌కోర్టు. 15వఅదనపు జిల్లా, సెషన్స్ డకోర్టు, 2వఅదనపు ఫ్యామిలీ, జిల్లా ,సెషన్స్ కోర్టు. గాజువాకలో 3వ అదనపు జిల్లా, సెషన్స్‌కోర్టు.గాజువాకలో ఫ్యామిలీ.అదనపు జిల్లా ,సెషన్స్‌కోర్టు. నర్శీపట్టణంలో అదనపు జిల్లా ,సెషన్స్‌కోర్టు. కడప జిల్లాలో అదనపు జిల్లా ,సెషన్స్‌కోర్టు ఏర్పాటవుతున్నాయి.

# రాష్ట్రంలో ఉత్తమ ఆసుపత్రిగా 'స్విమ్స్'

**రూ.100 కోట్లతో స్విమ్స్ ఆధునీకరణ**

**తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం**

**టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు**




గురువారం స్విమ్స్‌లో రూ.55 కోట్లతో ఏర్పాటుచేసిన ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభిస్తున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తదితరులు

**తిరుపతి హెల్త్, మే 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాయలసీమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)ను అభివృద్ధి చేస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మకర్తల మండలి అధ్యక్షులు బిఆర్ నాయుడు వెల్లడించారు. తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో రూ.55 కోట్లతో ఏర్పాటుచేసిన పెట్ సిటీ స్కాన్, గామా కెమెరా, హైఎనర్జీ అడ్వాన్స్ లీనియర్ యాక్సిలరేటర్ ఆధునిక వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్. నాయుడు మీడియాతో మాట్లాడుతూ స్విమ్స్ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో మెరుగైనవైద్యం అందుతోందని చెప్పారు. క్యాన్సర్ వైద్య చికిత్సలకోసం శ్రీ బాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకం నిధులతో ప్రారంభించిన.పెట్ సిటీ స్కాన్, గామా కెమెరా, హై ఎనర్జీ అడ్వాన్స్‌డ్ లీనియర్ యాక్సిలరేటర్ వైద్య పరికరాలు రోగు లకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇందులో దాదాపు రూ.18కోట్ల >>2



# కల్తీ నెయ్యిపై 'హైలెవెల్' కమిటీ

**ఏకసభ్య కమిషన్ నివేదికపై తులనాత్మక అధ్యయనం**

**వారంలోగా నివేదికకు ఆదేశం**

**మరికొందరు 'పెద్దల' గుట్టురట్టయ్యే అవకాశం**

**తిరుమల,మే 7ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూల పవిత్రతను కాపాడాల్సిన ముఖ్యపెద్దలు లోపాలను అవకాశంగా మార్చుకుని లక్షల్లో దండుకున్నారనే కేసులో ఇక మరింతగా లోతుగా విచారణకు హైలెవల్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో టిటిడి గత పెద్దల్లో మళ్లీ గుబులు రేకెత్తోంది. ఈ వ్యవహారంలో ఎటుపోయి ఎటొస్తుందో.. ఎవరి మెడలకు ఉచ్చుబిగుస్తుందోననేని ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాపై ఏకసభ్యకమిటీ నివేదికల అంశంలో "వార్త"ముందే చెప్పింది. ఈనెల 3వతేదీ "కల్తీ"నెయ్యి కేసులో ఇక "పెద్దోళ్లు" జోలికెళతారా!? -టెండర్ల నిబంధనల మార్పులో కర్త,కర్మ,క్రియ తేల్చేసిన ఏకసభ్యకమిటీ "అని వివరంగా పేర్కొంది. 2019-24 మధ్యకాలంలో గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి వైసిపి బోర్డు ఛైర్మన్, కొందరు టిటిడి అధికారులు చేతులు కలిపి ఏకంగా టెండర్ల నిబంధనలే మార్పుచేసి, అర్హతలేని డెయిరీలకు నెయ్యిసరఫరా చేయడం అప్పగించారనేది 2024లోనే గుప్పుమంది. ఇప్పుడు ఇదే విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, పోలీస్ బాస్ డిజిపి, న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా హైలెవల్ కమిటీని నియమించింది. ఏకసభ్యకమిటీ దినేశ్‌కుమార్ ఇచ్చిన నివేదికను కూడా సూచాయంగా పరిగణించ కుండా మరింతగా లోతుగా విచారణ చేసి లోపాలు, పెద్దల పాత్ర ఏ మేరకు ఉందనేది తేల్చడానికి సిద్ధమవనున్నారు. 2019-24 మధ్యకాలంలో తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి అంశంపై ఏక సభ్య కమిటీ అందించిన నివేదికను అధ్యయనం చేసేందుకు ముఖ్యులైన ఉన్నతాధికారులతో హైలెవెల్ కమిటీని నియమించడం సంచలనమే. రానున్న వారంలోగా నివేదిక సమర్పించాలని ఆగమేఘాలపై ఉన్నత స్థాయి కమిటీకి ఆదేశించడం విశేషం. తిరుమల లడ్డూతయారీలో నాణ్యతతో పాటు ఇతర వివాదస్పద అంశాలపై కూడా >>2



# మరో రెండు రోజులు పిడుగుల వానలు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయని దీని ప్రభావంతో మరో రెండు రోజులపాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ >>2

**కోట్లాది రూపాయలు కమీషన్‌లకే?**

**ఎపి ప్రభుత్వమే 250 కోట్లు టిబి డ్యాంకు కేటాయింపు**

**ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు 58 శాతం వరకు నిధులు విడుదల?**

**ఎక్కువ పర్సెంటేజీలు ఇచ్చిన వారికి ఎక్కువ నిధులు**

**రింగ్‌మాస్టర్‌గా మారిన ఓ సీమ ఎమ్మెల్యే?**



**హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి బిల్లులు చెల్లింపులో**

# 8 శాతం కమీషన్?

**అనంతపురం, మే 7 ప్రభాతవార్త బ్యూరో:** తుంగభద్ర డ్యాం పరిధిలో కర్ణాటకలో చేసిన కోట్లాది రూపాయల హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీ పనులకు సంబంధించి గత ఏప్రిల్,మే నెలల్లో కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న బిల్లుల్లో భారీగా అవినీతి చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు మాత్రమే దాదాపు 8 శాతం కమీషన్‌ను తుంగభద్ర బోర్డు అధికారులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున తుంగభద్ర బోర్డులో ఉన్న కొందరు కీలక అధికారులు బిల్లుల చెల్లింపులో అడ్డదిడ్డంగా వ్యవహరించినట్లు ఇప్పటికీ కొనసాగిస్తున్నట్లు తెలియవచ్చింది. ఒక్కొక్క కాంట్రాక్టర్‌కు చేసిన పనులకు సంబంధించి దాదాపు 58 శాతం మొత్తాన్ని విడుదల చేసినట్లు సమాచారం. కమీషన్లు సరిగా ఇవ్వని వారికి తక్కువ శాతం నిధులు కూడా విడుదల చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2023లో టిబి డ్యాం పరిధిలో ఆంధ్రా సరిహద్దుల వరకు ఇటు అనంతపురము అటు కర్నూలు వరకు ఉన్న హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీ పనులకు టెండర్లు పిలిచారు. ఆ పనులు కూటమి ప్రభుత్వం హయాంలో పూర్తి అయ్యాయి. చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఇచ్చేందుకు, ఇతర పనుల కొసం ఇటీవల ఏపీ ప్రభుత్వ బడ్జెట్‌లో దాదాపు 250 కోట్ల రూపాయలను కేటాయించి, ఏపీ ప్రభుత్వ వాటా క్రింది తుంగభద్ర బోర్డుకు ఇచ్చారు. ఈ 250 కోట్లకు అదనంగా కర్ణాటక వాటా క్రింద కూడా నిధులు >>2

## ఒకే గొడుగు కిందకు విద్యా శాఖ

**- మంత్రి లోకేష్**

**విజయవాడ,మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విద్యాశాఖ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ, ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించబోతున్నట్టు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విభాగాల పనితీరును దీని ద్వారా పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. "విద్యాశాఖకు సంబంధించి ఒక సమగ్రమైన కేపీఐ (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్) డ్యాష్‌బోర్డును రూపొందించాం. విద్యా >>2

8-5pg2exHMNWJQE.qxd:8-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1





గురువారం బీహార్‌లో కొత్త మంత్రి వర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ

# ఇంకెంత దూరం?

>> నడుస్తున్నారంటూ యువజన కాంగ్రెస్ లోక్‌భవన్‌వద్ద ధర్నాకు పిలుపునిచ్చింది. శుక్రవారంలోపు ప్రభుత్వం ఏర్పాటుకు విజయ్‌ను ఆహ్వానించకపోతే తాము ఆందోళన చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్‌పార్టీ మద్దతిచ్చినందువల్లనే గవర్నర్ ఏకపక్షంగా వ్యవహాటిస్తున్నారని విమర్శించింది. మరోపక్క అన్నా డిఎంకెకు చెందిన 12 మంది ఎమ్మెల్యేలతో ఎంపి షణ్ముగం రిసార్టుకు తరలించి ప్రత్యేక సమాలోచనలుచేస్తున్నారు. అన్నా డిఎంకెలో మెజార్టీభాగం టివికెకు మద్దతివ్వాలని మతతత్వ పార్టీలకు స్థానం కల్పించకూడదన్న వాదన లేవదీస్తున్నారు. ప్రభుత్వంలో చేరి కేబినెట్‌పదవులను డిమాండ్‌చేయవచ్చని, తమిళనాడు ఉనికిని కోల్పోనీయకూడదన్న వాదన తెస్తున్నారు. అలాగే మాజీ సీఎం ఎంకె స్టాలిన్‌సైతం శుక్రవారం తమ నిర్ణయాన్ని తెలియజేస్తామని ప్రకటించారు. సమీకరణాలు హటాత్తుగా ఎవ్వరూ ఊహించనివిధంగా మారినా ఆశ్చర్యంలేదని రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు. మరోపక్క అటు అన్నాడిఎంకె, ఇటు డిఎంకె పార్టీలు రెండూ కూడా ప్రభుత్వం ఏర్పాటుకు టివికె పార్టీని ఆహ్వానించాలని బలనిరూపణకు అవకాశం ఇవ్వాలని గతంలో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా ఇవే పరిణామాలుచోటుచేసకున్నాయని నాయకులు తెరపైకి తెస్తున్నారు. ముందునుంచి టివికెకు మద్దతివ్వబోమని చెపుతున్న అన్నాడిఎంకె, డిఎంకెలు కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని భావించినా వాటికి సరైన మెజార్టీకూడాలేదు. ఈలోపు అన్నాడిఎంకెలోనే చీలిక ఏర్పడి చీలికవర్గం టివికె విజయ్‌కు మద్దతిచ్చేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే టివికెకు చెందిన సీనియర్ నాయకులతో మంతనాలు జోరుగా సాగిస్తున్నారు. ఇప్పటికే 12 మంది ఎమ్మెల్యేలతో షణ్ముగం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తుంటే అన్నాడిఎంకె ఇతర ఎమ్మెల్యేలను పుదుచ్చేరిలోని ప్రత్యేక శిబిరానికి తరలించి పళనిస్వామి వర్గం తమ వర్గం ఎమ్మెల్యేలను కాపాడుకుంటోంది.

**తెరపైకి మళ్లీ రిసార్ట్ రాజకీయాలు**

తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా కాపాడుకునేందుకు అన్నాడీఎంకే పార్టీ అప్రమత్తమైంది. బుధవారం 15 మందికి పైగా తమ పార్టీ ఎమ్మెల్యేలను పొరుగున ఉన్న పుదుచ్చేరిలోని ఓ విలాసవంతమైన రిసార్టుకు తరలించింది. ఎన్నికల్లో 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే), ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మంది మద్దతును కూడగట్టలేకపోయింది. ఈ క్రమంలో టీవీకేకు కొందరు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు మద్దతు పలకవచ్చనే ప్రచారం జరగడంతో, పార్టీ అధిష్ఠానం వెంటనే ఎమ్మెల్యేలను తరలించే ప్రక్రియ చేపట్టింది. అన్నాడీఎంకే నేత, ఎంపీ సీవీ షణ్ముగం పుదుచ్చేరిలోని ది షోర్ త్రిశ్వమ్ రిసార్టులో 20కి పైగా గదులను బుక్ చేసినట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ (5) మద్దతుతో కలిపి విజయ్ బలం 112కు చేరినప్పటికీ, మెజారిటీకి ఇంకా దూరంలోనే ఉండటంతో టీవీకే కూడా తమ ఎమ్మెల్యేలను చెన్నై సమీపంలోని మామల్లపురంలో ఉన్న రిసార్టుకు తరలించింది. మరోవైపు తమిళ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. బద్ధ శత్రువులైన డీఎంకే (59), అన్నాడీఎంకే (47) మధ్య తెర వెనుక చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ విజయ్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిశారు. అయితే, 118 మంది ఎమ్మెల్యేల మద్దతును నిరూపించుకున్న తర్వాతే రావాలని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో ప్రధాన పార్టీలన్నీ ఎమ్మెల్యేలను కాపాడుకునే పనిలో పడటంతో తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటు వ్యవహారం మరింత ఉత్కంఠగా మారింది.

**డిఎంకె అన్నాడిఎంకె కలిస్తే మూకుమ్మడిరాజీనామాలే...!**

టివికెను ప్రభుత్వం ఏర్పాటుచేయనీయకుండా డిఎంకె, అన్నాడిఎంకెలు రెండూ కలిసినా వారికి కూడా మెజార్టీ మార్కు చేరుకోవడం కష్టమే. ఈ రెండుపార్టీల్లో ఎవరో ఒకరు మరొకరికి మద్దతు ఇవ్వడంద్వారా ప్రభుత్వం ఏర్పాటుచేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. డిఎంకె,ఎఐఎడిఎంకె శిబిరాల్లో ఇందఉకు సంబంధించి ప్రత్యేక అత్యవసర సమావేశాలు కూడా జరిగాయి. టివికె వరకూ విజయ్‌కు 108 స్థానాలున్నప్పటికీ రెండుసీట్లలో పోటీచేయడంవల్ల 107 స్థానాలు మాత్రమే ఉంటాయి. ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతుతో ఆపార్టీకి 112 స్థానాలు వరకూ వచ్చాయి. టివికెకు మరో పదిస్థానాలవరకూ అవసరం అవుతుంది.

# రాష్ట్రంలో 15 లేబర్ అడ్డాల నిర్మాణం

**విజయవాడ మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 15 లేబర్ అడ్డాలు నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు తెలిపారు. పని కోసం రోడ్ల మీద వేచి ఉండకుండా లేబర్ అడ్డాల్లో కూర్చొంటారు. పని లేని సమయంలో కార్మికులకు స్కిల్ డెవలప్మెంటులో శిక్షణ ఇస్తాం. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వారిలో ఆరోగ్య అవగాహన కల్పించాలి. ప్రీవెంటివ్ హెల్త్ సక్సెస్ అయితే ప్రజలకు వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయి. జిల్లాల వారీగా హెల్త్ స్కోర్‌లు తయారు చేయండి. సోలార్ రూఫ్ టాప్, కుసుమ్ స్కీంలను ఇంటిగ్రేట్ చేసి ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు పాఠశాలలు, కళాశాలలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయండి. రానున్న కాలంలో విద్యుత్ నిమిత్తం ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం రానంతగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సోలార్ పవర్‌ఉత్పత్తి జరగాలి. 22 లక్షల పంపు సెట్లకు పీఎం కుసుమ్ ద్వారా సోలార్ పవర్ పెట్టుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది.

# ఉత్తమ ఆసుపత్రిగా 'స్విమ్స్'

>> విలువైన పెట్ సిటీ స్కాన్ పరికరం క్యాన్సర్, మెదడు సంబంధిత వ్యాధులు, గుండె జబ్బులను త్వరగా గుర్తించడంలో ఉపయోగపడుతుందన్నారు. రూ.5 కోట్ల విలువైన గామా కెమెరా అవయవాల పనితీరును, కణజాల స్థితిని చిత్రాల రూపంలో చూపిస్తుందని, క్యాన్సర్, ఇన్ఫెక్షన్లు, గుండె, మెదడు, థైరాయిడ్, ఎముకలు, మూత్రపిండాల పనితీరును అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని వివరించారు. అదేవిధంగా, రూ.29 కోట్ల విలువైన హై ఎనర్జీ అడ్వాన్స్డ్ లీనియర్ యాక్సిలరేటర్ ద్వారా అధిక శక్తి గల ఎక్స్‌రేలు లేదా ఎలక్ట్రాన్ కిరణాలను క్యాన్సర్ ట్యూమర్పై ఖచ్చితంగా ప్రసారం చేస్తుందని, దీని వల్ల చుట్టుపక్కల ఆరోగ్యకర కణజాలానికి హాని తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ యంత్రం మెదడు, రొమ్ము, ప్రోస్టేట్, ఊపిరితిత్తులు వంటి భాగాల్లో క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడుతుందన్నారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రామారావు స్థాపించిన స్విమ్స్ విశ్వవిద్యాలయం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. 30 ఏళ్లుగా టిటిడి సహకారంతో రూ.450 కోట్లతో ఆసుపత్రిలో మెరుగైన వైద్యసౌకర్యాలు ఏర్పాటుజరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టిటిడి చైర్మన్ బిఆర్. నాయుడు మార్గదర్శకత్వంలో ఇదివరకెన్నడూ లేనివిధంగా రూ.600 కోట్లతో పలు భవనాలు నిర్మించుకుంటున్నామని వెల్లడిచారు. ఆరు నెలల క్రితం దాతల సహకారంతో ఎంఆర్ ఐ, సిటి స్టిమ్యులేటర్ యంత్రాలు ప్రారంభించామని గుర్తు చేశారు. మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో క్యాన్సర్ బ్లాకు ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో భవిష్యత్తులో రోబోటిక్ సర్జరీలు, వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా సిమ్యులేటర్స్, వర్చువల్ డిసెక్షన్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.105 కోట్ల విరాళాలతో స్విమ్స్ పలు వైద్యపరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు వెల్లడించారు. శ్రీ బాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకానికి విరివిగా విరాళాలు అందించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తోడ్పాటునందిస్తున్న దాతలకు, కార్పొరేట్ సామాజిక బాధ్యతగా నిధులు అందిస్తున్న సంస్థలకు స్విమ్స్ కుటుంబం తరఫున పాదాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు సదాశివరావు, పనబాక లక్ష్మి, జానకి దేవి, భానుప్రకాష్ రెడ్డి, తుడ ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు సి. దివాకర్రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మున్సిపల్ మాజీ డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, ఇతర నాయకులు స్విమ్స్ అధికారులు, రేడియేషన్ అంకాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ విభాగం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గొడుగు కిందకు విద్యా శాఖ

>>ర్థుల హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వంటి కీలక అంశాలను ఇందులో పొందుపరిచాం. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో ఈ డ్యాష్‌బోర్డు కలెక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు. 'డెమాక్రటైజేషన్ ఆఫ్ డేటా' తమ లక్ష్యమని, త్వరలోనే ఈ డ్యాష్‌బోర్డును ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఉత్తమ విధానాలు (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేసేందుకు జిల్లాల కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా, స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు మెంటార్‌గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను నియమిస్తున్నట్టు తెలిపారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి.

# యుద్ధవిమాన ప్రాజెక్టుకు 15న శంకుస్థాపన

## పుట్టపర్తి సమీపంలో ఏర్పాటు

**విజయవాడ,మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి సమీపంలో ఐదవ తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టుతో పాటు, దీనికి అనుబంధంగా వచ్చే పరిశ్రమల ద్వారా సుమారు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు సమకూరుతాయని అంచనా వేస్తున్నారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ కేంద్రంలో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన సుమారు 140 అధునాతన మధ్యస్థ యుద్ధ విమానాలను (డీఆర్‌డివో) తయారు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (ఎఎంసీఏ)ఈ ప్రాజెక్టు ఏర్పాటు బాధ్యతలను ప్రధానంగా పర్యవేక్షిస్తోంది. తిలీదితి విమానాలకు అవసరమైన వ్యవస్థల రూపకల్పన, పరీక్షలు వివిధ భాగాల (మాడ్యూల్స్)కూర్పు పనులు బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడిఏ) వద్ద పూర్తి చేస్తారు. ఈ భాగాలను బెంగళూరు నుంచి శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి తరలించాలని ఈ ప్రతిపాదనలో పేర్కొన్నారు. విమాన నమూనాల తుది కూర్పు (ఫైనల్ అసెంబ్లీ) నేలపైన నిర్వహించే పరీక్షల కార్యకలాపాలు పుట్టపర్తిలోని కేంద్రంలో జరుగుతాయి. విమాన పరీక్షల సముదాయం శాస్త్రవేత్తల నివాస గృహాలు, తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం డీఆర్‌డీవోకు 600 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రైవేటు రంగ భాగస్వాములతో కలిసి ఏడీఏ ఈ కేంద్రాన్ని నిర్మించనుంది. ఏఎంసీఏ అభివృద్ధి తయారీ ప్రక్రియలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్,ఎల్ అండ్ టీ,భారత్ ఫోర్జ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా పలు అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటు కానున్నాయి.

### వారం - వర్జ్యం

08-05-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
షష్ఠి మ.12.19
ఉత్తరాషాఢ రా.9.17
వర్జ్యం : రా.1.38-రా.3.22
దు.ఉ.8.13-ఉ.9.04,
2) మ.12.29-మ.1.20
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** దైవం తోడు ఉంటే కాలం కలిసి వస్తుందని సమయం కోసం వేచి ఉంటారు. పోటీ పరీక్షలలో పాల్గొంటారు.

**వృషభం:** రాజకీయ యత్నాలు, చర్చలు ఫలిస్తాయి. సంతాన అభివృద్ధికి ఎంతో కృషి చేస్తారు. ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మిథునం:** పూర్వం కన్నా భిన్నంగా ప్రవర్తిస్తారు. దైనందిన జీవితంలో మార్పులు చేస్తారు. ఆ మార్పులు కలిసి వస్తాయి.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో లాభం నామ మాత్రం గానే ఉంటాయి. సొంత ఆలోచనలు మేలు చేస్తాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**సింహం:** పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గతంలో వద్దనుకున్న అవకాశాలు తిరిగి అనుకూలం చేసుకునే యత్నాలు చేస్తారు.

**కన్య :** విదేశీయానం, ఉద్యోగం వంటి ముఖ్యమైన విషయాలు కలిసి వస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** పలువిషయాలలో అభిప్రాయ భేదాలు, వాగ్వివాదాలు సంభవించడం చికాకు కలిగిస్తుంది. ఆరోగ్యం జాగ్రత్త.

**వృశ్చికం:** ఆరోగ్యపరంగా తీసుకునే జాగ్రత్తలు మంచి ఫలితాలనిస్తాయి. ఇతరులకు సహాయం చేసి విరోధులవుతారు.

**ధనుస్సు:** పొదుపు చేసిన ధనాన్ని పెట్టుబడి రూపంలో చూసుకోవలసి ఉంటుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. వస్త్రలాభం.

**మకరం:** మీ కృషి వల్ల మీరు సుఖపడకపోయినా మీ వాళ్ళు సౌఖ్యంగా ఉంటారు. ఆశ్చర్యకరమైన ఆహ్వానాలు అందుతాయి. వాహనసౌలభ్యం.

**కుంభం:** వాతావరణంలో వచ్చే మార్పులు ప్రభుత్వ విధానాలు ఆందోళన కలిగిస్తాయి. సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం:** కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొన్న కొన్ని అవమానాలు భరించాల్సి వస్తుంది. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సంక్షేమం సర్కార్ బాధ్యత

>> పాలన అందిస్తున్నామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. మంత్రుల నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధి, ఉద్యోగి వరకూ అంతా బాధ్యతగా ఉండాలి. వచ్చిన ఫిర్యాదులు వందశాతం పరిష్కారం కావాల్సిందే. ర్థికేతర ఫిర్యాదులను పరిష్కరించకుండా.. కొందరు పైకి కిందకు తిప్పుతున్నారు... వాటిని తక్షణం పరిష్కరించాలి.

ఆర్థికపరమైన ఫిర్యాదుల గురించి కూడా విచారణ చేసి సరైన వాటిని పరిష్కరించాలి. 2027 మార్చి నాటికల్లా రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన కావాలి. సమస్య పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచనలు చేస్తే సుపరిపాలన అందించినట్టే, డబ్బులు లేవనడం కాదు, సంపద సృష్టి పని చేయాలి, చేద్దాం. వెల్ఫేర్, డెవలప్మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఓ సైకిల్..అన్నారు. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో భద్రత, భరోసా కల్పించాం అన్నారు. పి4తో ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం అన్నారు. 26 కొత్త పాలసీలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపి అంటే నమ్మకాన్ని కల్పించాం అన్నారు..రాయల్ ఎన్ ఫీల్డ్‌ను డ్రైవ్ చేయడమనేది గర్వంగా ఉండేది. అన్నారు. నా కాలేజీ రోజుల్లోకూడా ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేయడం చాలా గొప్పగా ఫీలయ్యేవాళ్లం అన్నారు..అలాంటి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థను ఏపికి తెచ్చాం. రూ. 23 లక్షల కోట్ల ఎంఓయూలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల మేర ఉద్యోగాలు వస్తాయి. గ్రీన్ ఎనర్జీతో పాటు గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నాం. బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కినందున సిఎం చంద్రబాబుకు సమావేశంలో అంతా అభినందనలు తెలిపారు.

**ప్రభుత్వ కృషిని ప్రజలల్లో బలీయంగా తీసుకుని వెళ్లాలి**

విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. కేంద్రంతో సమన్వయంతో ఉంటూ దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ చేసామన్నారు. 100వరకు సంక్షేమ పథకాలను నూరుశాతం అమలు చేస్తున్నామన్నారు. రుణాల రీ షెడ్యూల్‌తో వడ్డీ తగ్గింపు జరిగిందన్నారు. రాష్ట్రానికి సెమీ కండక్టర్, డిఫెన్స్ పరిశ్రమలు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11440 కోట్లతో కేంద్ర సాయం అందిస్తుందన్నారు. వేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం జరుగుతుందన్నారు. జూలై నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు - విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుకు గెజిట్ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు, లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలు మరో 5 లక్షల మంది లక్ష్యం, శ్రీ సిటీలో రూ. 5 వేల కోట్లతో ఎల్ జీ, రూ.1000 కోట్లతో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన. రూ.5,400కోట్లతో రెన్యూ ఎనర్జీ సంస్థకు శంకుస్థాపన, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ రూ ప్లాంట్‌కు శంకుస్థాపన, విశాఖపట్నంలో రూ.1.35 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన. రూ.1 లక్షల కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు, 23 నెలల్లో 5.5 లక్షల ఇళ్లు పేదలకు అందజేత..మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి సంకల్పం, 50 వేల మంది కాంట్రాక్టర్లకు రూ.2 వేల కోట్లు చెల్లింపులు, ఉద్యోగులకు 23 నెలల్లో రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లింపులు, అగ్నిమాపక శాఖ బలోపేతం - రూ. 34 కోట్లతో కొత్త పరికరాలు, వాహనాలు. తగ్గిన క్రైమ్ రేట్ - మహిళల భద్రతకు ప్రాధాన్యత,.గంజాయిడ్రగ్స్‌పై ఉక్కుపాదం ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు ఇవన్నీ దాదాపు రెండేళ్ల పాలనలో చేసామన్నారు. వీటిని ప్రజల్లో బలీయం తీసుకుని వెళ్లాలి.

**డేటా, ఏఐ, క్వాంటం లాంటి టెక్నాలజీలకు కేంద్రంగా ఏపి**

డేటా, ఏఐ, క్వాంటం లాంటి టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుంది సీఎం చంద్రబాబు అన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి దిగ్గజ కంపెనీలు ఏపికి వచ్చాయి అన్నారు. రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకోగలుగుతున్నాం. వేసవిలో దేశ ప్రజలకు చల్లబరిచే ఏసిలు మన రాష్ట్రం నుంచే సరఫరా చేసే పరిస్థితికి వచ్చాం అన్నారు,.గత రెండు కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశంపై, జీఎస్డీపీ గ్రోత్, జిల్లాల వారీ జీఎస్డీపీ అంచనాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. జీఎస్డీపీ గ్రోత్ పై వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు.ఏ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, రోనాల్డ్ రోస్, వినయ్ చంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో సింగపూర్ పర్యటన అధ్యయనాలను మంత్రులు అందించారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నారాయణ, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని, బీసీ జనార్దన్ రెడ్డి సింగపూర్ ట్రైనింగ్ వివరాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, విద్యవైద్యం, పెట్టుబడుల గ్రౌండింగ్, జలధార వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షిస్తారు.

**గత ప్రభుత్వం అనవసరంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో పెట్టేసింది.**

గత ప్రభుత్వం అనవసరంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో పెట్టేసిందని సిఎం చంద్రబాబు అన్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోతున్న పరిస్థితి ఉందన్నారు. భూముల విషయంలో జీరో ఎర్రర్ రికార్డులు తయారు చేయాలి. అన్నారు. రోడ్లు, వంతెనలు, ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి అన్నారు. ప్రతీ మూడు నెలలకూ నిర్వహించే కలెక్టర్ల సదస్సు మంత్రులు, అధికారులకు క్వార్టర్లీ పరీక్షలు అన్నారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరికీ భయపడాల్సిన అవసరమే లేదు అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంతో ముఖ్యమో., పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యం. అన్నారు. జిల్లాల్లో అమలు చేసే ఉత్తమ పద్ధతులను బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేస్తాం అన్నారు. ఆ కలెక్టర్లనే వాటికి నోడల్ ఆఫీసరుగా పెడతాం అన్నారు. సీయింగ్ ఇజ్ బిలీఫ్ అనే విధానంలో 3 రోజుల కార్యదర్శులు, 6 రోజులు హెచ్వోడీలు, 8 రోజులు కలెక్టర్లు ఫీల్డ్ కు వెళ్లాలి అన్నారు. సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించుకోవాలి అన్నారు.



గురువారం న్యూఢిల్లీలో పునరుద్ధరించబడిన నెహ్రూ ప్లేస్ పోస్టాఫీసును ప్రజలకు అంకితం చేసే కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా

# కల్తీ నెయ్యిపై 'హైలెవెల్' కమిటీ

>> ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏకసభ్యకమిటీ నివేదికలోని సాంకేతిక, పరిపాలనాపరమైన, న్యాయపరమైన అంశాలను సమగ్రంగా సమీక్షించి, బాధ్యులపై ఎక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉందనేది తేల్చనున్నారు. అత్యున్నత స్థాయి కమిటీ తన నివేదికను వారంలోగా ప్రభుత్వానికి సమర్పించాలని డెడ్‌లైన్ విధించడం వెనుక కూడా పెద్దోళ్ళపై చర్యలకు సిద్ధమైందనే సంకేతాలు అందినట్లేనని టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. ఏడుకొండలస్వామికి అపచారం చేసిన వాళ్ళను ఆ దేవుడే క్షమించడనే వాదనలు గుప్పుమంటున్నాయి. కల్తీనెయ్యి వినియోగం, సరఫరాలో గత మాజీ ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, అప్పటి టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్(ఇప్పటికే చర్యలకు గురై పోస్టింగ్‌కూడాలేని), అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి(కీలకమైన డిఆర్‌డిఒ శాఖ పదవి నుండి తప్పుకుని, విశ్రాంతత)పాత్ర ఉందనేది సిబిఐ సిట్‌తోబాటు ఏకసభ్యకమిటీ నిగ్గుతేల్చిందనేది నివేదికలో ప్రధాన అంశం. ఇక కర్త, కర్మ, క్రియగా మారిన టిటిడి ముఖ్య గణాంకఅధికారి (ఎఫ్ఎఎ ఇఒ) ఒ.బాలాజీ(దీర్ఘకాల సెలవుపై వెళ్ళిపోయిన) వ్యవహరించి అక్రమాలకు వంతపాడారనేది ప్రధాన ఆరోపణలు.

# వర్మకు షాక్!

>> తలనొప్పులుగా మారడంతో పార్టీ అదిష్టానం సీరియస్ అయ్యింది. పార్టీ అదినేత చంద్రబాబు కూడా కుర్చీ కోసం, ఫ్లెక్సీలకోసం వివాదాలు చేస్తే ఊరుకోనని గట్టిగా హెచ్చరించారు. హైకమాండ్‌లో తామంతా సఖ్యతగా వున్నప్పుడు మీకెందుకు ఆ విరుగుపాటంటూ సిఎం అసహనం వ్యక్తం చేసిప్పుడే వర్మకు చెక్ పెడతారని ఊహాగానాలు వినిపించాయి. వర్మను గురువారం ఇంచార్జ్ బాధ్యతల నుండి తొలగించింది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటును టీడీపీ అధిష్టానం చేపట్టబోతుంది.

టిడిపి కమిటీ నియామకంపై పార్టీ అధిష్టానం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. పార్టీ కార్యకలాపాలకు వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయాలని అధిష్టానం చర్యలు చేపట్టింది. వర్మ దూకుడు స్వభావ వ్యవహారం కూటమిలో చీలికలు తెచ్చే విధంగా ఉండడంతో అధిష్టానం దిద్దుబాటు చర్యలు తీసుకుంది. పలుమార్లు అధిష్టానం నుంచి హెచ్చరికల నేపథ్యంలో కూడా ఆయన వ్యవహార శైలిలో మార్పు రాకపోవడంతో తక్షణ చర్యల్లో భాగంగా ఇంచార్జ్ పదవి నుంచి తొలగించింది. నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జి మార్పుకు దారి తీసిన పరిస్థితులు ఆయన లేవదీసిన ఫ్లెక్సీల వివాదమే ప్రధాన కారణం. ఇటీవల పిఠాపురంలో ప్రభుత్వ కార్యకలాపాల్లో ఫ్లెక్సీల విషయంలో అధికారులను, కూటమి నాయకులపై నానాయాగి చేసి పరుష పదజాలంతో విరుచుకుపడంతో పాటు జనసేన నాయకులను అవినీతిపరులుగా పేర్కనడంతో తోపులాటల వరకూ వెళ్లింది. అనంతరం చోటు చేసుకున్న పరిస్థితులపై నివేదికను తెప్పించుకున్న అధిష్టానం ఇంచార్జి మార్పుకు నిర్ణయం తీసుకుంది.

# సర్కార్ డిస్మిస్

>> ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బిజెపి చీఫ్ సమీక్ భట్టాచార్య ప్రకటించారు. మరోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువెందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఇసి అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె కుండబద్దలు కొట్టారు. బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి నేటితో గురువారంతో ముగిసింది. సిఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయలేదు. దీంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రకటించారు.

# మహానాడు ప్రతినిధుల నమోదు కమిటీ కన్వీనర్‌గా చింతకాయల విజయ్

**విశాఖపట్నం, మే 7,ప్రభాతవార్త:** ఈ నెల 27, 28, 29 తేదీలలో నెల్లూరు వేదికగా జరగనున్న తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమం మహానాడుఖకు సంబంధించి ప్రతినిధుల నమోదు కమిటీ కన్వీనర్‌గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నలుమూలల నుంచి మహానాడుకు తరలివచ్చే పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల పేర్ల నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించనున్నారు. సభకు హాజరయ్యే ప్రతినిధులందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా, సమన్వయంతో నిర్వహించే బాధ్యతను ఆయనకు అప్పగించారు.

# 8 శాతం కమీషన్?

>> విడుదల చేయడంతో ఎల్‌ఓసీల మేరకు తుంగభద్ర బోర్డు ఏప్రిల్, మే నెలల్లో కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటు కాంట్రాక్టర్లకు, అటు తుంగభద్ర బోర్డులోని అధికారులతో మధ్యవర్తిగా మాట్లాడేందుకు రాయలసీయ జిల్లాలకు చెందిన ఓ కీలక ఎమ్మెల్యే చక్రం తిప్పినట్లు తెలియవచ్చింది. ఈ కీలక ఎమ్మెల్యే ఎవరన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిబి డ్యాం క్రింద చేసిన పనులకు బిల్లులు చెల్లింపులలో జరిగిన అక్రమాలపై ఉన్నతస్థాయి అధికారులకు, ఏపీ ప్రభుత్వ పెద్దలకు కొందరు కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం, తుంగభద్ర బోర్డు ఏ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# పిడుగుల వానలు

>> తెలిపారు. ఇదే సందర్భంలో కొన్ని జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వివరించారు. గురువారం పోలవరం జిల్లా విఆర్ పురంలో 41.7 నెల్లూరుజిల్లా కొమ్మిపాడులో 41.3 కర్నూలుజిల్లా నగరడోన, కడప జిల్లా లో 41.2 నంద్యాలజిల్లాలో ఆళ్లగడ్డలో 41.1 పశ్చిమగోదావరి జిల్లా పోడూరులో 41, అనంతపురంజిల్లా తెరన్నపల్లి, ఏలూరుజిల్లా ధర్మాజీగూడెం, పల్నాడు జిల్లా బెల్లంకొండలో 40.8 ఎన్టీఆర్ జిల్లా చిలకల్లులో 40.3 తిరుపతిజిల్లా ఏర్పేడులో 40.1 ప్రకాశంజిల్లా కొప్పెరపాడులో 40 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటల నాటికి అల్లూరి జిల్లా గంపరైలో 21.5మిమీ, గుంటూరు జిల్లా మంగళగిరిలో 15.2మిమీ, తూర్పుగోదావరి జిల్లా కోరుమామిడిలో 13.2మిమీ, గుంటూరు పశ్చిమ నల్లపాడులో 12మిమీ వర్షపాతం రికార్డైందన్నారు. ఇక శుక్రవారం అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం .. అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. మరోవైపు అల్లూరి జిల్లా జికె వీధి మండలంలో తీవ్రవడగాలులు, అలాగే అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలు, తూర్పుగోదావరి జిల్లా గోకవరం, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు ..మండలాల్లో వడగాలులు.. వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.

# తిరుమల సమాచారం



## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**తిరుమల, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
తిరచుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం మధ్య ప్రదేశ్ మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పటేల్ కుటుంబం, అనంతపురం ఎంపి లక్ష్మీనారా యణ కుటుంబంతో కలసి ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. నైవేద్య విరామ సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఉన్నారు.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20 లక్షలు విరాళం

**తిరుమల, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**



దేశవ్యాప్తంగా మోకీళ్ళనొప్పులు, కాళ్ళు చేతులు సరిగా లేని దివ్యాంగులు, మతి స్థిమితంలేని పేద రోగులకు ఉచితంగా వైద్యసేవలందిస్తున్న టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. తిరుపతి టిటిడి బర్డ్ ఆస్పత్రిలో పలువురు పేదలకు ఉచితంగా కృత్రిమ పరికరాలు అందించేందుకు ఈ విరాళాలు దోహదపడుతాయి. గురువారం తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన నవ్య మార్కెటింగ్ సంస్థ బర్డ్ ట్రస్టుకు రూ.10,01,116లు విరాళంగా అందించింది. గుంటూరుకు చెందిన వెంకట కృష్ణ చైతన్య వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116లు విరాళంగా అందించారు. దాతల తరఫున టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు ఆలయం లోపల రంగనాయకుల మండపంలో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు డిడిలను అందజేశారు.

## దివ్యక్షేత్రంలో ఉట్టిపడుతున్న పవిత్రత

**• మాడవీధులు, కూడళ్ళకు కొత్తగా పుణ్యపురుషుల పేర్లు**



**తిరుమల, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన దివ్యక్షేత్రంలో మరింత పవిత్రత ఉట్టిపడేలా ఆధ్యాత్మిక భావం కలిగించేలా టిటిడి పేర్లు సూచించింది. పవిత్రమైన ఆలయ మాఢవీధులతోబాటు తిరుమలలోని పలు కూడళ్ళకు, మార్గాలకు భక్తాగ్రేసరుల పేర్లతో నిర్ణయించారు. ఇందుకోసం ఏర్పాటైన కమిటీ తిరుమల కొండ విశిష్టతను తెలియజేసేలా శ్రీవారి సేవలో తంచిన భక్తాగ్రేసరుల పేర్లు పెట్టారు. త్వరలోనే ఈ పేర్లు అధికారికంగా కొండపై అమల్లోకి రానున్నాయి. ఆలయానికి తూర్పున ఉన్న మాడ వీధిని "రుగ్వేదమార్గం"గా, దక్షి ణ మాడ వీధిని "యజుర్వేదమార్గం"గా, పశ్చిమ మాడ వీధిని "సామవేద మార్గం"గా, ఉత్తర మాడవీధి "అధర్వణవేద మార్గం"గా మార్చేశారు. టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి చొరవ చూపారు. ఆలయ మాఢవీదులతో బాటు శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న ఖాళీ వాహనసేవల్లో గ్యాలరీలుగా ఉండే ప్రాంతానికి "భగవద్రామానుజాచార్య ప్రాంగణం"గా, బేడీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంతానికి "సాళువ నరసింహరాయల ప్రాంగణం" అని పేర్లు పెట్టారు. కొండపై ప్రధాన కూడళ్ల పేర్లలో "లేపాక్షి కూడలికి "అన్నమయ్య కూడలి", ఆలయానికి ప్రధాన ప్రవేశద్వారంకు ముందుండే రామభగీచ కూడలికి "తొండమాన్ చక్రవర్తి కూడలి", ఎస్‌ఎంసి సర్కిల్‌కు "పురందరదాసు కూడలి"గా నామకరణం చేశారు. కాగా ఇప్పటికే ఔటర్ రింగ్‌రోడ్డుకు "తిరువేంకటపథం" అని, ఇన్నర్ రింగ్‌రోడ్డుకు "అన్నమాచార్య మార్గం" అనే పేర్లు కొనసాగించారు. రామభగీచ విశ్రాంతి గృహాల నుండి పుష్కరిణి వరకు ఉన్న మార్గానికి "శ్రీ కృష్ణదేవరాయల మార్గం"మని సూచించేలా త్వరలోనే శాశ్వత రాయిసూచిక బోర్డులు రానున్నాయి.

## సూర్యప్రభ వాహనంపై వేదనారాయణ స్వామి



**తిరుమల, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతి జిల్లా నాగలాపురం వేదనారాయణ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం స్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవ ఆలయ నాలుగు మాడ వీధుల్లో అత్యంత వైభవంగా సాగింది. గోవింద నామస్మరణల మధ్య భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామి అనుగ్రహం పొందారు. సకల లోకాలకు తేజస్సును ప్రసాదించే సూర్యభగవానుని ప్రతీకగా సూర్యప్రభ వాహనంపై స్వామివారు దర్శనమివ్వడం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. సకల జీవరాశులకు ప్రాణాధారమైన సూర్యుని మహిమను ప్రతిబింబించేలా ఈ వాహనసేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆ తరువాత ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత వేదనారాయణ స్వామి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షి ంచారు. ఈ కార్యక్ర మంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులరెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, భక్తులు

## ఎస్వీ బాలమందిరంలో ప్రవేశాలకు దరఖాస్తులు




**తిరుమల, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుపబడుతున్న అనాథ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న శ్రీ వేంకటేశ్వర (ఎస్వీ) బాలమందిరంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులను టిటిడి ఆహ్వానిస్తోంది. దరఖాస్తుదారులు హిందూ మతానికి చెందినవారై ఉండాలి. ఏప్రిల్ 27కి ఐదు సంవత్సరాలు నిండిన, 10 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి. ఆసక్తి గల వాళ్ళు తిరుపతిలోని ఎస్వీ బాలమందిరంలో లభించే దరఖాస్తు పత్రాలను, తెల్లకాగితంపై తమ వివరాలు రాసి సమర్పించవచ్చని టిటిడి తెలిపింది. దరఖాస్తుతో పాటు తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రాలు, సంరక్షకుల/ తల్లిదండ్రుల ఆదాయ ధ్రువీకరణ ప్రతులను, బాలబాలికలు జనన, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తులను సహాయ కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర బాలమందిరం, టి.టి.డి, భవానీనగర్, తిరుపతి- 517501 చిరునామాకు దరఖాస్తులను స్వయంగా, పోస్టు ద్వారా పంపవచ్చు. మరిన్ని వివరాలకు 0877-2264613 నంబర్‌లో సంప్రదించవచ్చు.

# భూ రికార్డుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**• రైతుల చేతికే భూముల డిజిటల్ లాకింగ్ • రెండేళ్లకే అసైన్డ్ ఇళ్ల పట్టాలపై సర్వ హక్కులు • సింగపూర్ పాలనా విధానాల అనుసరణతో ఉత్తమ రాష్ట్రంగా ఎపి • కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్**



**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
గత ప్రభుత్వం విధ్వంస పాలన నుండి రెండేళ్లలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టరల్ల కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. సూపర్ సిక్సకు మించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ వ్యవస్థలోనూ ఈ రెండేళ్లలో సమూల సంస్కరణలు తెచ్చామన్నారు. భూ రికార్డులు తారుమారు చేయడానికి ఎటువంటి అస్కారం లేకుండా ప్రతి దశలోనూ భూ యజమానికి ఈ కెవైసీ సదుపాయం కల్పించామన్నారు. పట్టా భూముల 1బి, అడంగల్ ను ఆన్లైన్లో భూ యజమానులే స్వంతంగా లాక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. భూయజమానుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా మ్యుటేషన్లు గానీ, రిజిస్ట్రేషన్లు గానీ చేసే అవకాశం ఉండదన్నారు. కొత్త పాస్ బుక్ కూడా ఈకేవైసీ చేసి డ్రాఫ్ట్ పాస్ పుస్తకాన్ని రైతులకు చూపించి వారు సంతృప్తి చెందిన తర్వాతే ముద్రణకు పంపిస్తున్నా మన్నారు. పేదలకు అసైన్ చేసిన ఇళ్ల పట్టాలకు గతంలో పదేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పిస్తే కూటమి ప్రభుత్వం రెండేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని వల్ల బడుగు కుటుంబాలకు ఆర్థిక భరోసా దొరుకుతుందన్నారు. పట్టణ గరిష్ట భూ పరిమితి చట్టం కింద నిషేధ జాబితాలో ఉన్న స్థలాల క్రమబద్ధీకరణ గడువు తేదీని ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగిస్తున్నామన్నారు. క్రమబద్ధీకరణ ప్రక్రియను కూడా సులభతరం చేశామని, గతంలో ప్రభుత్వం వద్దకు రావాల్సి ఉండగా ప్రస్తుతం సీసీఎల్ఏదే స్థాయిలోనే ఆదేశాలు ఇచ్చే విధంగా సవరణ చేశామన్నారు. విలేజ్ సర్వీసు ఇనాం భూములను 22ఎ నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ 1.36 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించామన్నారు. రాష్ట్రంలో 33,440 ఎకరాల షరతుల గల పట్టా భూములు ఉండగా 33,012 ఎకరాల భూములపై కూడా రైతులకు పూర్తి హక్కులు కల్పించామన్నారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిన భూములను రద్దు పరిచే అధికారాన్ని కలెక్టర్లు సక్రమంగా అమలు చేయాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్టమెంట్లను అనుసంధానించి బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూమి రికార్డులకు అత్యున్నత భద్రత కల్పిస్తున్నామన్నారు. కలెక్టర్లంతా ప్రభుత్వ ఆశయాలు, ఉద్దేశ్యాలను మరింత లోతుగా అర్థం చేసుకొని చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. సింగపూర్ పర్యటనలో ఎంతో నేర్చుకున్నాంవారం రోజుల పాటు సాగిన సింగపూర్ పర్యటనలో పాలనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గతంలో ఎన్నోసార్లు సింగపూర్ పర్యటనకు వెళ్లినప్పటికీ ఈ పర్యటన మాత్రం చాలా ప్రత్యేకమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గ్రామ, వార్డు సచివాలయాల రూపంలో భారీ వ్యవస్థ ఉండగా సింగపూర్ తన పనులను చాలా ఖచ్చితంగా, సమన్వయంతో చేయడంలో మేటి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తనకున్న విస్తృతమైన వ్యవస్థను, సింగపూర్ లాంటి ఖచ్చితత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలన్నారు. మనం 500 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నప్పటికీ సింగపూర్ లాగా వాటన్నింటినీ ఒకే చోట, సులభంగా అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి ఉండగా, వాటినకి సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించి పని చేయించాలన్నారు. ఎపి ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌళిక వసతులను సిద్ధం చేసి ఉంచేలా చూడాలన్నారు. ఏపీలో ప్రభుత్వ శాఖలు, జిల్లా పరిపాలన పటిష్టంగా ఉన్నప్పటికీ సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసేలా చూసుకోవాలన్నారు. ఇప్పటికే ఏపీ దేశంలో ఉత్తమ విధానాలను అనుసరిస్తూ ఉండగా సింగపూర్ విధానాలను కూడా మేళవింపు చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా మారుతుందని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## సుపరిపాలన, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రభుత్వ విధానం: సిఎస్ సాయిప్రసాద్



**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
సుపరిపాలనతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ప్రభుత్వ విధానం అని ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ స్పష్టం చేసారు. ఎపి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారుల సమీక్ష సమావేశాన్ని సాయిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ నిర్దేశించుకున్న లక్ష్యాలను రీఫోకస్ చేసేందుకు కలెక్టర్ల కాన్ఫరెన్సు ఉపకరిస్తోందన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సర్వీస్ డెలివరీ అనేది అత్యంత కీలకమైన అంశంగా గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన 10 సూత్రాల ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకార మవుతుందన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయగలం అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తేనే అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించగలమన్నారు. విద్య, వైద్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా ప్రజలకు అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్తూ నిర్ణయాలు తీసుకోవటంలో ఎలాంటి సంకోచం ఉండకూడదు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేయడంతో పాటుగా అనేక అంశాల్లో అధికార యంత్రాంగం కీలకంగా ఉండాలన్నారు.

## ఆర్థికపరమైన సవాళ్లను అధిగమిస్తూ ఎపి ముందుకు వెళ్తోంది

**• ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**



**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆర్థికపరమైన సవాళ్లను అధిగమిస్తూ ఎపి ముందుకు వెళ్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్సులో పయ్యావుల కేశవ్ ప్రసంగిస్తూ ప్రజలకు ఏం మేలు జరుగుతుందోననే అంశాన్ని ఆలోచించి ప్రతి పైసా ఖర్చు చేస్తున్నాం అన్నారు. ప్రజలకు మెరుగైన జీవితం కల్పించేలా ప్రాధాన్యతలను మార్చుకుంటూ వెళ్తున్నామన్నారు. వ్యవస్థలో లోపాలను సవరించు కుంటూ ఆదాయాలను పెంచుకోవాలి అన్నారు. రాష్ట్రంలోని డిజిటల్ ఇన్ఫ్రాను సమర్థంగా వినియో గించుకోవాలని అన్నారు. వృధా ఖర్చులను తగ్గించుకుని అభివృద్ధి కోసం వ్యయాలను పెంచాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన ప్రాజెక్టులపై ఎక్కువ ఖర్చు పెట్టాలన్నారు. ప్రజలకు ఫలితాలను చూపించేలా పని చేయాలి అన్నారు. బడ్జెట్టును దాటి ప్రతిపాదనలు చేయటం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులు అవసరమో దానిపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి పయ్యావుల కేశవ్ దిశానిర్దేశం చేశారు.

## పేదలకు వైద్య సేవలు మానవత్వానికి నిర్వచనాలే

**• గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ • 'మీ ఇంటికి - మీ డాక్టర్' ప్రాజెక్టుకు శ్రీకారం**




**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం, పేదలకు ఆరోగ్య అవసరాలను తీర్చడం వంటి సేవలు మానవత్వానికి నిర్వచనాలనేనని ఆంధ్రప్రదేశ్ గవర్నర్, రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అన్నారు. గురువారం లోక్‌భవన్‌లో నిర్వహించిన ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలసేమియా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మారుమూల చేరుకోలేని ప్రాంతాల లోని పేద కుటుంబాల ఇంటి వద్దకే ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించే లక్ష్యంతో, ఏడు జిల్లాల్లోని సుమారు 5 లక్షల పేద కుటుంబాలకు మూడేళ్ల కాలంలో సేవలు అందించే "మీ ఇంటికి - మీ డాక్టర్ ప్రాజెక్టు"ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, "మీ ఇంటికి - మీ డాక్టర్ ప్రాజెక్టు" కార్యక్రమ ఉద్దేశం గర్భిణీ స్త్రీలు, 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, సమీపంలోని ఆరోగ్య సంరక్షణ కేంద్రాలకు చేరుకోలేని మంచాన పడిన వృద్ధులకు వృద్ధాప్య సంరక్షణ అందించడం అన్నారు. మన చుట్టూ జన సమూహం, అభ్యున్నతి అనే సామాజిక బాధ్యత కింద రూ.8.40 కోట్ల వ్యయంతో, ఒక డాక్టర్, నర్సు, ఫార్మసిస్ట్ డ్రైవర్‌తో కూడిన మొబైల్ మెడికల్ యూనిట్లను అందిస్తారు. ఇంటింటికీ వెళ్లి ఉచిత ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు సమకూరుస్తారు. ఉచిత మందుల పంపిణీని చేపట్టేందుకు సహకరించిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ కృషిని ఆయన ప్రశంసించారు. తరచుగా నిర్లక్ష్యానికి గురయ్యే తలసేమియా వ్యాధిపై అవగాహన పెంచడం, ముందస్తు పరీక్షలను ప్రోత్స హించడం జరిగిందన్నారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి సహాయం చేయడంపై దృష్టి సారించించారన్నారు. ఈ రోజు ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని కూడా పాటిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో రెడ్ క్రాస్ ఉద్యమం అనే మహత్తర ఆశయానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, రెడ్ క్రాస్ అవార్డులు అందుకున్న నెల్లూరు, పశ్చిమ గోదావరి, బాపట్ల, కృష్ణా, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ జిల్లా శాఖల అధ్యక్షులు. ఇతర ప్రముఖులను ఆయన అభినందించారు. మానవ సేవ అనే ఆశయానికి పునరంకితం కావాలని, రెడ్ క్రాస్ ఎపి రాష్ట్ర శాఖను దేశంలోనే అత్యుత్తమ యూనిట్‌గా తీర్చిదిద్దాలని గవర్నర్ రెడ్ క్రాస్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ వై.డి. రామారావు, జనరల్ సెక్రటరీ సిఇఒ అశ్విని కుమార్ పరిడ, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము, పలువురు జిల్లా శాఖల ఛైర్మన్లు, రాష్ట్ర శాఖ నిర్వాహక కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## మరో 7 పోర్టుల అభివృద్ధి

**• ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి కృష్ణబాబు**

**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులకు అదనంగా మరో 7 పోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతోందని ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి కృష్ణబాబు తెలిపారు.వాటికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో గ్లోబల్ బెస్టు లాజిస్టిక్స్ అంశంపై ప్రజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులకు అదనంగా మరో 7 పోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. అవసరమైన భూసేకరణను బాధ్యతన జిల్లా కలెక్టర్లదే అన్నారు జాతీయ రహదారులకు సంబంధించి మాట్లాడుతూ 2025-26 లో రాష్ట్రంలో 24 వేల 117 కోట్ల రూ.ల విలువైన 969 కి.మీ.ల పొడవైన 39 పనులు పూర్తయినట్టు వివరించారు. 2026-27లో 30వేల 781 కోట్ల రూపాయల విలువైన 1467 కి.మీల పొడవైన 79 పనులు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. అదే విధంగా 2027-28 లో 8 వేల19 కోట్ల రూ.ల విలువైన 425 కి.మీ.ల పొడవున 11 జాతీయ రహదారుల అభివృద్ధికి లక్ష్యంగా నిర్ణయించామని పేర్కొన్నారు. 2025 నుండి 2028 వరకు మొత్తం 62వేల 967 కోట్ల రూపాయల విలువైన 2861 కి.మీల పొడవున 129 పనులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కాగా లక్షా3వేల 667 కోట్ల రూపాయలు విలువైన 2543 కి.మీ.ల పొడవైన 64 ప్రాజెక్టులు పైపులైనులో ఉన్నాయని కృష్ణబాబు వివరించారు రైల్వే ప్రాజెక్టులు గురించి వివరిస్తూ 43 వేల 101 కోట్ల రూపాయల విలువైన 2517 కి.మీల పొడవున 40 ప్రాజెక్టులు మంజూరై ప్రగతిలో ఉన్నట్లు వివరించారు. అంతేగాక 13 వేల 305 కోట్ల విలువైన 343 రైల్లే ఓవర్ బ్రిడ్జిటలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మాణంలో ఉన్నట్టు తెలిపారు. అలాగే 3 వేల 651 కోట్లతో 167 ట్రాఫిక్ సంబంధిత సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ల కింద 3వేల 81 కోట్లతో 74 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నారన్నారు. అదే విధంగా 64 వేల 417 కోట్ల రూపాయల విలువైన 624 ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మల్టీ మోడల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్ గురించి వివరిస్తూ అమరావతి విశాఖపట్నం, తిరుపతి ఎకనామిక్ రీజియన్స్‌లో మలీమోడల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు చెప్పారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్... బ్రాండ్ కాదు, అది వారసత్వం

**• ఎపికి ఎవరు వస్తున్నారో తెలుసా? అంటూ మంత్రి లోకేష్ "ఎక్స్"లో పోస్టు**




**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
రాయల్ ఎన్‌ఫీల్డ్ కేవలం ఒక మోటార్ సైకిల్ బ్రాండ్ కాదు, అది వారసత్వం, నాణ్యతకు ఒక ప్రతీక. ఇంతటి ఐకానిక్ కంపెనీని ఎపికి స్వాగతిస్తున్నందుకు గర్వంగా ఉందంటూ రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. "ఎక్స్" వేదిక చేసిన పోస్టులో వ్యాపార నిర్వహణలో ఎపి వేగం, ఇక్కడి మౌలిక సదుపాయాలకు ఈ పెట్టుబడి నిదర్శనమని లోకేష్ అన్నారు. "ఈ ప్లాంట్‌తో పాటుగా వచ్చే అనుబంధ పరిశ్రమలతో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి ఆటోమొబైల్, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న మా లక్ష ్యం మరింత బలపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి మరింత వేగవంతం కానుంది. ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం, ఐకానిక్ మోటార్‌సైకిల్ బ్రాండ్ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన నూతన తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనుంది. 1901లో సంస్థ ప్రారంభమైన నాటి నుంచి తమిళనాడు వెలుపల ఇంత భారీ స్థాయిలో విస్తరించడం ఇదే తొలిసారి. తిరుపతి జిల్లా సత్యవేడులో ఈ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం కంపెనీ రెండు దశల్లో సుమారు రూ.2,200 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్లాంట్ ద్వారా రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ సామర్థం దాదాపు 9 లక్షల యూనిట్లు పెరగనుంది. ఈ తాజా పరిణామాలపై తన సామాజిక మాధ్యమం ఖాతాలో లోకేష్ వ్యాఖ్యానించారు. ఇక మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో ఆసక్తికర వీడియోను పోస్టు చేశారు. ఎపికి ఎవరు వస్తున్నారో తెలుసా? అంటూ ప్రశ్నించారు. లోకేశ్ పోస్టు చేసిన వీడియోలో నీట్‌గా టక్ వేసుకొని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫిల్డ్ (బుల్లెట్) నడుపుతూ లోకేశ్ కనిపించారు. ఈ వీడియో ఏఐ సహాయంతో రూపొందించింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం మన్యం ప్రజల గుండెల్లో పౌరుషాగ్ని రగిలించిన విప్లవ యోధుడు అల్లూరి అని అన్నారు. తెల్లవారిని గడగడలాడించిన తెలుగువీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ దేశభక్తుని చరిత్రను స్మరించుకుంటూ నివాళి అర్పిద్దాం అంటూ ఎక్స్‌లో సిఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. ఆయన ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. తెలుగువారి తెగువను పరాయి పాలకులు చూపిన మహనీయుడన్నారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా మంత్రి లోకేశ్ నివాళి అర్పించారు. "భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవ మార్గంలో నడిపించిన యోధుడు అల్లూరి సీతారామరాజు. ఆయన జీవితం, త్యాగాలు, స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్ర పుటల్లో శాశ్వతంగా లిఖించబడ్డాయి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నా ప్రగాఢ నివాళులు అర్పిస్తున్నా" అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీతో సిఆర్‌డిఎ ఒప్పందం

**విజయవాడ, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విద్యా రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి వైద్య విద్య, నైపుణ్యాధారిత శిక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీతో ఎపి సిఆర్‌డిఎ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రాజధానిలో మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు అంశంపై గురువారం లీజ్ ఒప్పంద ప్రక్రియ అధికారికంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టు కోసం మంగళగిరి మండలం నిడమర్రు గ్రామ పరిధిలో సుమారు 23 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన సిఆర్‌డిఎ కేటాయించింది. ఈ ఒప్పంద కార్యక్రమం సిఆర్‌డిఎ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిఆర్‌డిఎ డైరెక్టర్ చిరాన్ రాయ్, ఆదిత్య ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఆద్విక్ బొల్లినేని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం ఆదిత్య ఎడ్యుకేషన్ ప్రతినిధులు తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాధారిత ఉన్నత విద్యను అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. విద్యార్థులకు విస్తృతమైన పరిశోధనలకు అవకాశం కల్పిస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ సంస్థలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
NIT No. 17 to 23/2026-27 తేది: 04.05.2026
(R&B) డివిజన్‌లో రూ.29.66 లక్షల సొమ్ముకు 07 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 08.05.2026 మ.3.00గం. నుండి 11.05.2026 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి.
DIPR.NO. 20322/CL/ADVT/1/1/2022-23 తేది: 07.05.2026

వార్త

అదును చూసి వ్యవహారించడమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.
న-ఆస్కార్‌వైల్డ్

# 'మత్తు' వదిలించలేమా?

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారితీస్తున్నదని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు పదేపదే చెబుతూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో ఈ మహమ్మారి యేడాదియేడాదికి విస్తరిస్తున్నది. ముఖ్యంగా ఈ వ్యసనం పద్దెనిమిదేళ్ల లోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారు వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు ఆత్మహత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా దాదాపు పద్దెనిమిదిశాతానికిపైగా పెరిగిపోయిందని చెప్తున్నారు. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం ఉంది. రెండు దశాబ్దాల క్రితం భారత్‌లో కోటిడెబ్బైలక్షల మందికిపైగా వాడకందార్లు ఉండేవారు. ఇప్పుడది పదికోట్లకు పైగా చేరుకున్నట్లు అనధికార అంచనా. మత్తుమందుల వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా దాదాపు పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులపై ఖర్చుపెడుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖఏజెన్సీలోను, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లో అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు బాగా విస్తరించినట్లు వార్తలు అందుతు న్నాయి. నాలుగేళ్ల క్రితం ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో నల్గొండ పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కూడా జరిగింది. ఈ అక్రమాలను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరు అని పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. ఇక విదేశాల నుండి భారీ ఎత్తున డ్రగ్స్ అటు ఆంధ్రప్రదేశ్‌కు, ఇటు తెలంగాణకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవై ఒక్కవేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టు బడినప్పుడు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చా యి. కొంతవరకు దర్యాప్తు జరిగినా ఆ తర్వాత ఏమైందో తెలియకుండాపోయింది. ఇక మత్తుమందు సరఫరా కోట్ల డాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థ లకు చేరుతుందని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తో పాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కశ్మీర్ ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టి సంబంధం ఉన్నట్లు బయ టపడింది. అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదని చెప్పొచ్చు. అన్నిటికన్నా ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేర ముఠాలు, మాదకద్ర వ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చు కుంటున్నాయి. ఈ ముఠాలు కొని సొంతంగా నెట్ వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచం నలుమూల లకు విస్తరించడంతోపాటు రసాయనికాలు తయారు చేసే యాంఫెటామైన్ థైపిస్ట్‌మెలెన్స్ ఎక్కడి కక్కడ తయారవు తున్నాయి. భారతదేశంలో ఈతరహా మత్తుమందులు పెద్దఎత్తునఉత్పత్తి చేస్తున్నారు. గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసిన వాడకందార్లు నమ్మకం ఉన్నవ్యాపారినే సంప్రదించేవారు. మత్తుమందులు తీసుకొని డబ్బులు చేతిలోపెట్టేవారు. ఆవ్యాపారంకూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తు మందు తెప్పిచ్చి అప్పగించేవాడు. అయితే అత్యంత పగడ్బందీగా జరుగుతున్నా నిఘా విభాగం అధికారులు కన్ను వేయడంతో ఎక్కడో అక్కడ దొరికిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితులులేవు. మత్తుమందు, రవాణా, చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు రెండువేల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారం జరుగుతున్నది. తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ముఖ్యంగా పట్టుబడిన కేసుల్లోకూడా పటిష్ఠంగా వ్యవహరించకపోవడం వల్లనో, లేక చట్టంలో ఉన్న లొసుగులేమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసుల్లో సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు విఫలం కావడం వల్ల అధికశాతం కేసులు న్యాయస్థానంలో వీగిపోతున్నాయి. ఈమహమ్మారిని పారద్రోలేందుకు ప్రత్యేక విభాగాలను ఎన్ని ఏర్పాటుచేసినా స్థానిక పోలీసుల సహకారం, తోడ్పాటు లేకుండా లక్ష్యాన్ని సాధించలేరు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాము లను చేయాలి. వారిపరిధిలో మాదకద్రవ్యాలు పెద్ద ఎత్తున పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేసే విధంగా చర్యలు ఉండాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది.

గతాన్ని గుర్తుపెట్టుకోనివారు, తిరిగి గతాన్ని అనుభవించవలసి వస్తుంది.



గౌతమబుద్ధ

ఆత్మ విశ్వాసం కలిగిన కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర.



స్వామి వివేకానంద

# దేశ రాజకీయాల్ని షేక్ చేసిన విజయ్

**తమిళనాడులో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉండటం వల్ల నేటి జంజి జనరేషన్‌కి చెందిన యువత కుల మత పార్టీలక తీతంగా టీవీకె పార్టీ విజయ్ నాయకత్వ గుణగణాలుచూసి అతి స్వల్ప కాలంలోనే విజయ్ ద్వారా తమిళనాడులోగొప్ప సామాజిక రాజకీయ పరివర్తన జరగాలని భావించినట్లుగా తాజా రాజకీయ ఫలితాలు నిరూపణ చేస్తున్నాయి. తమిళనాడుకు చెందిన హీరో స్థాయి నుండి ముఖ్యమంత్రి కాబోతున్న దళపతి విజయ్ ఆదర్శంగా తీసుకొని నిబద్ధత కలిగిన రాజీపడని రాజకీయాలని తెలుగు రాష్ట్రాల్లోని దళిత బహుజన నాయకులు చేసినట్లయితే అతి కొద్ది కాలంలోనే తెలుగు రాష్ట్రాల్లో కూడా జనాభా దామాషా ప్రకారం మెజార్టీగా 90శాతంఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీలైన రాజ్యాధికారం స్థాపించడం కష్టతరమైన పని ఏమీ కాదు.**

పుల్లెంల గణేష్

రెండువేల ఇరవై ఆరు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించాయి. సుదీర్ఘ కాలంగా డీఎంకే , ఏఐఏడీఎంకే మధ్య సాగుతున్న ద్విధ్రువ రాజకీయాలకు తెర దించుతూ, తన తొలి ప్రయత్నంలోనే తమిళగ వెట్రి కళగం అధినేత సి. జోసెఫ్ విజయ్ సంచలన విజయాన్ని నమోదు చేశారు. తమిళనాడులో విజయ్ ప్రస్థానం 2026 ఎన్నికల విశ్లేషణ తమిళనాడు రాజకీయాల్లో సినిమా తారల ప్రభావం కొత్తేమీ కాకపోయినా, ఎంజీఆర్ తర్వాత ఆ స్థాయిలో ప్రజల ఆదరణ పొంది, నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించబోతున్న ఘనత విజయ్‌కే దక్కింది. అధికార డీఎంకే కోటను బద్దలు కొట్టి, టీవీకే పార్టీ ఘన విజయం సాధించడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయి. విజయ్ తన మేనిఫెస్టోలో కేవలం హామీలు మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించారు. అవే ఆయనను యువతకు, మహిళలకు చేరువ చేశాయి. మహిళా సంక్షేమం కోసం ప్రతి నెలా మహిళలకు 2,500 రూపాయల ఆర్థిక సాయం, పెళ్లి కానుకగా 8 గ్రాముల బంగారం పట్టుచీర హామీ మహిళా ఓటర్లను విశేషంగా ఆకర్షించింది. గ్యాస్ సబ్సిడీ భాగంగా ఏడాదికి 6 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తామని ప్రకటించడం పేద, మధ్యతరగతి కుటుంబాలలో భరోసా నింపింది. యువతకు ఉపాధిని కల్పించడానికి తమిళనాడును ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చి లక్షలాది ఉద్యోగాల కల్పన చేస్తామన్న హామీ యువతలో ఉత్సాహం నింపింది. నీట్ రద్దు పోరాటం భాగంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం నీట్ పరీక్ష రద్దుకు గట్టిగా నిలబడతామని మాటివ్వడం గ్రామీణ విద్యార్థుల మనసు గెలుచుకుంది. పాత రాజకీయ వ్యవస్థలోని అవినీతిని అంతం చేస్తానని, పారదర్శకమైన 'న్యూ ఏజ్' పాలిటిక్స్ తీసుకొస్తానని విజయ్ ఇచ్చిన పిలుపు సామాన్యులను కదిలించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తలపతి విజయ్ జన నాయగన్ సినిమాని అనేక కారణాలతో విడుదల కాకుండా అడ్డుపడిన, కేంద్ర సంస్థలైన ఈడీతో విజయ్‌ని ముప్పు తిప్పలు పెట్టిన విజయ్ ఎక్కడ కూడా ఆత్మస్థైర్యం పోగొట్టుకోకుండా, తన అభిమానులు నిరుత్సాహ పడకుండా ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండంత ధైర్యాన్ని నూరిపోశాడు. అందుచేత సినిమా ప్రపంచంలో జన నాయగన్ సినిమాని కేంద్ర ప్రభుత్వం అడ్డుకున్నా తమిళ ప్రజల గుండెల్లో కొలువై ఉన్న జోసెఫ్ విజయ్ రాజకీయ పెను భూకంపాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదురుకోలేకపోయింది. విజయ్ తన రాజకీయ ప్రస్థానంలో కులం గురించి ప్రస్తావన లేకుండా మానవత్వమే తన కులంగా చెప్పుకొని కుల మతాలకి అతీతంగా ప్రజాస్వామ్య రాజ్యాంగ మానవతా నైతిక విలువలకి కట్టుబడి తన నాయకత్వాన్ని నిర్మించుకున్నాడు. అందుకే అన్ని వర్గాల ప్రజలు విజయ్ నాయకత్వాన్ని బలపరిచారు. 75 ఏళ్ల క్రితం డీఎంకే పార్టీ సాంస్కృతిక పునాదులకి అభిముఖంగా రెండు సంవత్సరాల క్రితం పార్టీ ఏర్పాటు చేసిన దళపతి విజయ్ తమిళ వేట్రీ కజగం పార్టీ కూడా మహనీయుల సిద్ధాంత మార్గంలోని తన సాంస్కృతిక రాజకీయ ప్రయాణం ఉంటుందని తమిళ ప్రజలనే కాదు యావత్ భారతీయుని నమ్మించగలిగాడు. ఇది విజయ్‌లోని గుణగణాలకి నీతినిబద్ధతకి నిజాయితీగల నాయకత్వానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ ఈ ఎన్నికల్లో వెనుకబడటానికి అనేక కారణాలు విశ్లేషకులు



చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఐదేళ్ల పాలనలో కొన్ని హామీలు నెరవేర్చకపోవడం, నిత్యావసర ధరల పెరుగుదల ప్రజల్లో అసంతృప్తిని పెంచింది. వారసత్వ రాజకీయాలపై విరక్తి పెరిగి, ఉదయనిధి స్టాలిన్ ఎదుగుదల, కుటుంబ పెత్తనంపై కొంతమంది ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. ఇది విజయ్ వంటి కొత్త నాయకుడికి కలిసొచ్చింది. విజయ్ 'మాస్' అప్పీల్ ఏంటి అంటే విజయ్‌కి ఉన్న భారీ ఫ్యాన్ బేస్ కేవలం సినిమాకే పరిమితం కాకుండా, ఒక సైన్యంలా పనిచేసింది. డీఎంకే కేడర్ కంటే టీవీకే కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించారు. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా తన సొంత నియోజకవర్గం కోల్తూర్‌లో టీవీకే అభ్యర్థి చేతిలో ఓడిపోవడం డీఎంకే పతనానికి పరాకాష్టగా నిలిచింది. ఇది మాత్రమే కాకుండా కీలకమైన అంశాలు ఏంటంటే 75 ఏళ్ల డీఎంకే పార్టీ చరిత్రలో కరుణానిధి మరణ అనంతరం పెరియార్, అన్నదొరై పేర్లకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చి అంబేద్కర్‌కి గౌరవ సామాజిక విలువని ఇవ్వకపోవడం, ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం మాత్రమే అంబేద్కర్ నామస్మరణ చేయడంతో దళితుల ఓట్లు చీలి, దళిత హీరో ఐన తలపతి విజయ్ వైపు మొగ్గు చూపారు, నిరుద్యోగ యువతలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత విజయ్ గుణగణాలకి, నీతి నిబద్ధతకి ఆకర్షితులను చేసి డీఎంకేపార్టీ ఘోర ఓటమికి ముఖ్యమైన కారణంగా సామాజిక రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విజయ్ విజయం తమిళనాడు రాజకీయాల్లో ఒక సరికొత్త మార్పుకు సంకేతం. కుల, మత రాజకీయాలకు అతీతంగా 'తమిళులే మన బలం' అనే నినాదంతో ఆయన ముందుకు సాగారు. సంప్రదాయ రాజకీయ పార్టీల వ్యూహాలను తిప్పికొట్టి, సామాన్యుడి గొంతుకగా మారడం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. అంతిమంగా తమిళనాడు ప్రజలు మార్పును కోరుకున్నారని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి దిగ్గజ పార్టీలను కాదని ఒక సినీ నటుడికి పట్టం కట్టడం అనేది సామాన్య విషయం కాదు. ఇప్పుడు అందరి దృష్టి విజయ్ పైన, ఆయన అందించబోయే 'వెట్రి' (విజయం) పాలన పైన ఉంది. అయితే తమిళనాడులో ఎక్కువ సీట్లు సాధించిన లార్జెస్ట్ పార్టీగా టీవీకే అవతరించగా, డిఎంకె 60 సీట్లతో రెండవ స్థానాన్ని, ఎఐఏడిఎంకె 47సీట్లతో మూడవ స్థానంలో ఉండగా, కాంగ్రెస్ ఐదు సీట్లు గెలుచుకుంది. లోకల్ పార్టీలు సింగిల్ డిజిట్స్ గెలుచుకున్నాయి. అయితే కాంగ్రెస్ లేదా లోకల్ పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం దలపతి విజయ్‌కి కష్టతరం కాదు అనే విధంగా రాజకీయ ఫలితాలున్నాయి. తమిళనాడులో దళపతి విజయ్ అతి తక్కువ కాలం నుండి ప్రభుత్వాన్ని సింగిల్ గా ఏర్పాటు చేసేలా ప్రభావం చూపిస్తాడని రాజకీయ విశ్లేషకులు మేధావులు కూడా ఊహించలేదు. కానీ తమిళనాడులో ఇలాంటి ఆశ్చర్యకరమైన రాజకీయ ప్రక్షాళన జరగడం తమిళనాడులో కొత్తేమీ కాదు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ప్రాంతీయ పార్టీలైన డీఎంకే, అన్న డీఎంకే పాలన చూసి తమిళ ప్రజలు విసుగెత్తిపోయారు. అంతేకాకుండా తమిళనాడులో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉండటం వల్ల నేటి జంజి జనరేషన్‌కి చెందిన యువత కుల మత పార్టీలక తీతంగా టీవికె పార్టీ విజయ్ నాయకత్వ గుణగణాలుచూసి అతి స్వల్ప కాలంలోనే విజయ్ ద్వారా తమిళనాడులోగొప్ప సామాజిక రాజకీయ పరివర్తన జరగాలని భావించినట్లుగా తాజా రాజకీయ ఫలితాలు నిరూపణ చేస్తున్నాయి. తమిళనాడుకు చెందిన హీరో స్థాయి నుండి ముఖ్యమంత్రి కాబోతున్న దళపతి విజయ్ ఆదర్శంగా తీసుకొని నిబద్ధత కలిగిన రాజీపడని రాజకీయాలని తెలుగు రాష్ట్రాల్లోని దళిత బహుజన నాయకులు చేసినట్లయితే అతి కొద్ది కాలంలోనే తెలుగు రాష్ట్రాల్లో కూడా జనాభా దామాషా ప్రకారం మెజార్టీగా 90శాతంఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలైన రాజ్యాధికారం స్థాపించడం కష్టతరమైన పని ఏమీ కాదు. అంతిమంగా టివికె అధినేత దళపతి విజయ్ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలను ఎంత వరకు అమలు చేసి భవిష్యత్తులో తమిళనాడు రాజకీయాలనే కాదు, దేశ రాజకీయాలని ఎంతగా ప్రభావితం చేయగలడో భవిష్యత్ కాలమే సమాధానం చెప్పే వరకు వేచి చూడక తప్పదు. ●

# గల్ఫ్ యుద్ధం సాకుతో పెరుగుతున్న ధరలు

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న యుద్ధ ఉద్రిక్తతలు, ఆర్థిక అస్థిరతలకు దారితీస్తున్నాయి. కానీ ఆ ప్రభావం ఎంతవరకు సహజమో, ఎంతవరకు కృత్రిమమో అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా వంటనూనెల ధరల పెరుగుదల నేపథ్యంలో, యుద్ధాన్నిసాకుగా చూపిస్తూ కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా, పేద, మధ్యతరగతి ప్రజలు ధరల దోపిడీకి బలవుతున్నారు. నెల రోజుల్లోనే వంటనూనెల ధరలు దాదాపు 20–22 శాతం పెరగడం సాధారణ మార్కెట్ పరిణామం కాదు. సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.200కు చేరడం, పామాయిల్, సోయాబీన్, రైస్‌బ్రాన్ నూనెల ధరలు వరుసగా పెరగడం ఇవి అన్నీ వినియోగదారులపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో యుద్ధ ప్రభావం, రవాణా ఖర్చుల పెరుగుదల, ఇంధన ధరలు ఎగిసిపడటం వంటి అంశాలు ఉన్నప్పటికీ, మరోవైపు దేశీయంగా కొందరు వ్యాపారులు నిల్వలను దాచిపెట్టి సరఫరాను తగ్గించడం వల్ల పరిస్థితి మరింత విషమిస్తోంది. భారతదేశం వంటనూనెల అవసరాల్లో పెద్ద భాగాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. అందువల్ల గ్లోబల్ మార్కెట్‌లో చిన్న మార్పుకూడా దేశీయ ధరలపై ప్రభావం చూపుతుంది. కానీ ఈ సహజ ప్రభావాన్నిమించి, కృత్రిమ కొరతలు సృష్టించడం ద్వారా ధరలను పెంచడం అనేది వ్యాపార నైతికతకు విరుద్ధం. ఇది కేవలం ఆర్థిక దోపిడీ మాత్రమే కాదు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసే సామాజిక అన్యాయం. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు, రవాణాఖర్చులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో, వంటనూనెల ధరల పెరుగుదల కుటుంబ బడ్జెట్‌ను పూర్తిగా దెబ్బతీస్తోంది. ముఖ్యంగా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు ఇది జీవన పోరాటంగా మారింది. రోజువారీ ఖర్చులను సమతుల్యం చేసుకోవడం కష్టసాధ్యంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాత్ర అత్యంత కీలకం. మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. గిడ్డంగులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, స్టాక్ లిమిట్లు విధించడం, కృత్రిమ కొరతలు సృష్టించే వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవడం అవసరం. ధరల నియంత్రణ కోసం పారదర్శక వ్యవస్థను అమలు చేయడం ద్వారా వినియోగదారులకు న్యాయం చేయాలి. దీర్ఘకాలిక పరిష్కారంగా దేశీయంగా ఆయిల్‌సీడ్స్ ఉత్పత్తిని పెంచడం అత్యవసరం. రైతులకు ప్రోత్సాహకాలు, సాంకేతిక సహాయం అందించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించవచ్చు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. అవసరానికి మించి కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం వంటి చర్యలు మార్కెట్‌లో మరింత కొరతను పెంచుతాయి. కాబట్టి బాధ్యతాయుత వినియోగంకూడా సమానంగా ముఖ్యం. మొత్తంగా, యుద్ధం ఒక కారణం కావచ్చు కానీ అది ధరల దోపిడీకి న్యాయం చేయదు. కృత్రిమ కొరతలు సృష్టించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం అసహనీయమైన చర్య. ●

# ప్రజావాక్కు

## ఉద్యోగులలో ఆందోళనలు

నేటి సాంకేతిక యుగంలో పెరుగుతున్న ఉద్యోగ కోతలు, కృత్రిమ మేధ వల్ల కలిగే మార్పులు ఉద్యోగులలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈవిఘాతం కేవలం తాత్కాలికం కాదు, ఇది ఒక తక్షణ సవాలు. దీనిని ఎదుర్కోవడానికి కేవలం నిష్క్రియాత్మక సర్దుబాట్లు సరిపోవు. సంస్థలలో పటిష్టమైనపునఃశిక్షణ కార్యక్రమాలుండాలి. ముఖ్యంగా మధ్య స్థాయి ఉద్యోగులు ఏఐ ఆధారిత విధుల్లోకి మారడానికిస్పష్టమైనమార్గాలను యాజమాన్యాలు కల్పించాలి. కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకోవడం ద్వారానే వృత్తిపరమైన ఎదుగుదల సాధ్యమవుతుంది. పరిశ్రమల సంఘాలు, ప్రభుత్వం కలిసి సరసమైన ధరకే నాణ్యమైన శిక్షణను అందించాలి. సంస్థలు తమ మానవ వనరుల ప్రణాళికను పారదర్శకంగా ఉంచడం ద్వారా ఉద్యోగులలో నెలకొన్న అనిశ్చితిని తగ్గించవచ్చు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విద్యార్థులకు అదనపు శిక్షలు

ఏపిలో కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నూతన బోధనా ప్రక్రియలు చేపట్టి వార్షిక పరీక్షల ముందే విద్యార్థులకు తగినశిక్షణ, అదనపు ఏర్పాట్లు చేసి తద్వారా వచ్చినఉత్తమ ఫలితాలు తల్లితండ్రులకు, విద్యాభిమానులకు ఆశ్చర్యపరిచింది. ఉత్తమ ర్యాంకర్లను అభినందించేకార్యక్రమాలుపిల్లలకు ఎంతో ఉత్సాహం, ఆనందం తృప్తిఏర్పడింది. చాలా వరకు ప్రైవేట్ సంస్థల ప్రకటనలు, వారి విద్యార్థుల ఫోటోలతో వస్తున్న మీడియాలో ప్రభుత్వపాఠశాల విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు, అధికార్లు చాటిచెప్పారు. ఇదేరీతిలో ఇంటర్మీడియట్ నుండి కూడా ఆ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోని చేరేందుకు ప్రోత్సహించి వారికి వీలైన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించి కళాశాల వనరుల అభివృద్ధి మరింత దీటుగా మెరుగు పరచాలి.

- బొల్లోజు మేఘనాదం విశాఖపట్నం

## వృద్ధులు,పసిపిల్లలు జాగ్రత్త

వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఇంట్లోని వృద్ధులు, చిన్నపిల్లలు అత్యవసరమైతే తప్ప ఆరుబయటికి వెళ్లొద్దు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం వలనవడదెబ్బలకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. కావున వీలైనంత వరకు ఆరోగ్యంగా ఉంటూ ఇంట్లోనే సమయాన్ని గడిపేలా చూడాలని వైద్యులు చెబుతున్నారు.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

## రాజకీయాల ప్రక్షాళన యువతకే సాధ్యం!

ముఖ్యంగా నేటి రాజకీయాలలో నీతి, నైతిక విలువలు అనేవి పూర్తిగా అడగంటిపోయాయి అనేది ఎవరు కాదనలేని వాస్తవం. ఎందుకంటే ఈసమాజంలో విద్యావంతులైన యువతకు భ్రష్టుపట్టిన నేటి రాజకీయాలలో ఉన్నత స్థానం అంటూ లేకుండా పోయింది. ఒక వేళ చదువుకున్న యువతకు నేటి రాజకీయాలలో అవకాశం వస్తున్న అది బహుస్వల్పమే అంటే నూటికి కేవలం 30 శాతం మాత్రమే. అదేమీ దురదృష్టమో గాని ఎక్కువగా నేటి రాష్ట్ర రాజకీయాలను అవినీతి మకిలి అంటిన వారు, దౌర్జన్యకారులు, ప్రజల ఆస్తులను కొల్లగొట్టే దుర్మార్గపు వ్యవహారశైలి వున్నవారే శాసిస్తుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత బాధాకరమైన, ఆందోళన కలిగించే విషయం. కాబట్టి ఈ అనారోగ్య, అనాగరిక పరిస్థితుల్లో మార్పురావాలంటే మరింతమంది ఉన్నత విద్యావంతులైన యువత రాజకీయాలలోకి రావాలి.

- బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా

## సంయమనం పాటించాలి

నేడుదేశంలో హత్యలు, అత్యాచార సంఘటనల్లో బాధితులపై ఎక్కడ, ఎలా జరిగాయని మీడియాలో సవివరంగా వస్తున్నాయి. దర్యాప్తు చేసే పోలీసులకు తెలుపవలసిన వివరాలన్నీ టీవీ, పేపర్ చూసే సామాన్యులకు అవసరంలేదు. సెల్ ఫోన్లలో వచ్చే ఇలాంటి దారుణ సంఘటనల ప్రసారాలన్నీ కూడా ప్రభుత్వం నియంత్రించాలి. లేకపోతే సమాజంలో బాధితుల పరిస్థితి రచ్చకెక్కి పెనంపైనుండి పొయ్యిలో పడ్డట్టవుతుంది. మరోవైపు నిందితులకు వాళ్ల పరువు పోకుండా ముసుగు వేస్తారు. టివీల్లో 24గంటల వార్తా ప్రసారాల వల్ల సమాజంలో సున్నితత్వం, సెంటిమెంట్స్ తగ్గి తాగుడు, డ్రగ్స్ వంటి వాటి మత్తులో సైకోల హింసోన్మాదం, ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. తాము కూడా అలా నేరాలు చేసి తప్పించుకోవచ్చనే భ్రమతోకొందరు అలాంటి నేరాలకి పాల్ప డుతున్నారు. కనుక గతంలోవలె టీవీలు, పత్రికలు సంయ మనం పాటించిపై శాచిక సంఘటనలని సమాజానికి క్లుప్తంగా తెలపాలి.

- టి. సాంబశివరావు, గుంటూరు

## అధిక నిధులు కేటాయించాలి

తెలంగాణా రాష్ట్రంలో ఉన్న వివిధ ఆశ్రమం విద్యా సంస్థలకు అధికనిధులు కేటాయించాలి. విద్యార్థులకు త్రాగు నీరు, మరుగు దొడ్లు, బట్టలు, భూట్లు, టీషర్ట్స్, బుక్స్, నోట్స్, స్టడీ మెటీరియల్, ట్రంక్ బాక్స్, బెడ్ షీట్, వివిధ మౌలిక వసతులు కలిపించాలి. విద్య బోధన చేసే గురువులకు నివాసయోగ్యమైన వసతి కలిపించాలి.

-రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# 'సంయమన శక్తి'కి నిదర్శనమే 'సిందూర్'

సయ్యద్ అతా హస్నైన్

ఆపరేషన్ సింధూర్' వార్షికోత్సవం గుర్తుంచుకోవాల్సిన తేదీ మాత్రమే కాదు, భారత వ్యూహాత్మక దృక్పథంలో వచ్చిన బలమైన, నిర్ణయాత్మకమైన మార్పుకు ప్రతిబింబం. అనేక విధాలుగా, సంక్లిష్టమైన, బహుముఖ సవాళ్ల మధ్య భవిష్యత్తులో యుద్ధాలను లేదా సంఘర్షణలను భారత్ ఎలా ఎదుర్కోవాలో చెప్పేందుకు నిర్వచనంగా ఆపరేషన్ సింధూర్ నిలిచిపోతుంది. ఈ విజయం వెనుక ఉన్నప్రధాన కారణం తడబాటు లేని రాజకీయ స్పష్టత. దశాబ్దాలుగా, శత్రువుల రెచ్చగొట్టే చర్యలకు భారత్ స్పందించే తీరు తరచుగా స్వయంగా విధించుకున్న పరిమితులకు లోబడే ఉండేది. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ తన సంయమనాన్ని వీడలేదు, కానీ దానిని మరింత మెరుగుపరిచింది. అవసరమైన మేరకే శక్తిని ఉపయోగిస్తూనే, ఒక ఖచ్చితమైన వ్యూహాత్మక సందేశాన్ని శత్రువుకు పంపగలమని భారత్ నిరూపించింది. అదే సమయంలో, అవసరమైతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసే సామర్థ్యం కూడా ఉందని స్పష్టంగా చాటిచెప్పింది. రాజకీయ నాయకత్వం కేవలం నిర్ణయాత్మక చర్య తీసుకోవాలనే ఉద్దేశాన్ని చూపడమే కాకుండా, క్షేత్రస్థాయిలో ఉన్న సైనిక కమాండర్లకు పూర్తి కార్యాచరణ స్వేచ్ఛను ఇచ్చే అంతటి ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. లక్ష్యం పట్ల ఉన్న ఈ స్పష్టత.. వేగం, ఖచ్చితత్వం, సమన్వయంగా మారింది. ఆధునిక సైనిక పోరాటాల విజయానికి ఈమూడు లక్షణాలే అత్యంత కీలకం. రాజకీయ సంకల్పానికి వ్యవస్థాగత సామర్థ్యం తోడైనప్పుడు అది దేశ బలాన్ని ఎన్నో రెట్లు పెంచుతుంది. ఆపరేషన్ సింధూర్ ఈ అద్భుతమైన సమన్వయానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. అంతే ప్రాముఖ్యత కలిగిన మరొక అంశం, భారత దేశం తన బహుముఖ సామర్థ్యాలను అత్యంత సమర్థవంతంగా అనుసంధానించడం. నేటి ఆధునిక యుద్ధ భూమి, నీరు, ఆకాశానికే పరిమితం కాలేదు. సైబర్, అంతరిక్షం, ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రమ్కు కూడా విస్తరించింది. ఈవిభిన్న రంగాల్లో తన పట్టును ప్రదర్శించడంలో దేశానికున్న ప్రావీణ్యాన్ని ఆపరేషన్ సింధూర్ నిరూపించింది. ఖచ్చితమైన దాడులతో పాటుశత్రువుల సమాచార వ్యవస్థ, సరఫరా గొలుసును దెబ్బతీసే సైబర్ ఆపరేషన్లు తోడయ్యాయి. ఎప్పటికప్పుడు నిఘా, లక్ష్యాలను గుర్తించడంలో అంతరిక్ష వనరులు కీలక పాత్ర పోషించాయి. లక్ష్యాల్ని గుర్తించడంతో పాటు దాడి తర్వాత జరిగిన నష్టాన్ని అంచనా వేయడంలోనూ క్రియాశీలకంగా పని చేశాయి. అదే సమయంలో, ఎలక్ట్రానిక్ వార్ఫేర్ సామర్థ్యాలు శత్రువుల స్పందనను బలహీనపరిచాయి. ఈ ఆపరేషన్ భారత దళాల మధ్య కేవలం సమన్వయాన్నే కాదు, సమష్టి పనితీరు, పరిణతిని ప్రతిబింబించింది. ఈ సమయంలో సివిల్‌సైనిక వ్యవస్థల ఏకీకరణ పోషించిన పాత్ర ప్రత్యేకంగా గమనించాలి. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక ప్రయత్నమే కాదు, దేశం మొత్తం కలిసి చేసిన కృషి. నిఘా సంస్థలు, సాంకేతిక సంస్థలు, పౌర నాయకత్వం, సాయుధ దళాలతో కలిసి పనిచేశాయి. నిఘా వ్యవస్థల నుంచి ఖచ్చితమైన ఆయుధాల వరకు స్వదేశీ సాంకేతికతలు కీలక పాత్ర పోషించాయి, ఇది స్వయంసమృద్ధిపై మనం నిరంతరం పెట్టిన పెట్టుబడి ఫలితాన్ని చూపించింది. ఈ ఆపరేషన్ భారత నిర్ణయాధికార నిర్మాణంలోని సామర్థ్యాన్ని కూడా ప్రదర్శించింది.



ఇక్కడ వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం, బ్యూరోక్రాటిక్ జాప్యాలకు తావు లేకుండా ఒకే లక్ష్యంతో సాగింది. ఆపరేషన్ ప్రారంభానికి ముందే భారతదేశం ఎంతో దూరదృష్టితో వ్యవహరించింది. మనం తీసుకునే చర్యలను ప్రపంచం ఏవిధంగా చూస్తుందనే విషయంలో భారత్ చాలా జాగ్రత్తగా వ్యవహరించింది. మన దౌత్యవేత్తలు ప్రపంచ దేశాలతో నిరంతరం సంప్రదింపులు జరిపి, భారత్ చేస్తున్న ఈ పోరాటం ఎవరినో ఆక్రమించుకోవడానికికాదని, శత్రువుల రెచ్చగొట్టే చర్యలకు సమాధానంగా చేస్తున్న 'అవసరమైన ఆత్మరక్షణ' అని స్పష్టంగా వివరించారు. దీనివల్ల అంతర్జాతీయ సమాజం కూడా భారత్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని గుర్తించింది. ఇలా సైనిక శక్తికి, రాజకీయనేర్పు, దౌత్యనీతి తోడవ్వడం వల్లే ఆపరేషన్ సింధూర్ ఒక చారిత్రక విజయంగా నిలిచింది. దీనికి భిన్నంగా, పాకిస్థాన్ స్పందన ముందే ఊహించినట్లుగా సాగింది. సైనిక పరంగా చూస్తే, భారత్ మెరుపుదాడికి ఆ దేశం కంగుతిన్నది. తమ దగ్గర ఉన్న అరకొర వనరులు, సరిపోని యుద్ధ సామర్థ్యం వల్ల భారత్ను సమర్థంగా ఎదుర్కోవడంలో పాకిస్థాన్ విఫలమైంది. ఇక దౌత్యపరంగా, ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్లి ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టాలని చూసినా అనుకున్న ఫలితం సాధించలేదు. అయితే, పాకిస్థాన్ ఎక్కువగా దృష్టి పెట్టింది మాత్రం'సమాచార యుద్ధం' మీదనే. క్షేత్రస్థాయిలో జరిగిన అసలు విషయాలను దాచిపెట్టడానికి, వారు తెలివిగా అల్లిన ఎన్నో అబద్ధాలను ప్రచారం చేశారు. కానీ, వారి మాటల్లో నిజాయితీ, పొంతన లేకపోవడంతో ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఆపరేషన్ సింధూర్ అనేది భారతదేశం కావాలనిచేసిన దురాక్రమణకాదు. శత్రువులను ప్రత్యక్షంగా రెచ్చ గొట్టే చర్యలకు భారత్ ఇచ్చిన సరైన సమాధానం. ఈ ఆపరేషన్ లక్ష్యాలు చాలా స్పష్టమైనవి, ఎంచుకున్న స్థావరాలు చట్టబద్ధమైనవి, దీనిని అత్యంత క్రమశిక్షణతో నిర్వహించారు. భారతదేశం ఎప్పుడూ హద్దులు దాటలేదు. అవసర మైన మేరకు మాత్రమే స్పందిస్తూ, అత్యంత సంయమనంతో వ్యవహరించింది. ఆపరేషన్ జరిగినంత కాలం భారత్ నిజమైన సమాచారాన్ని మాత్రమే వెల్లడించింది. ఎంతో పారదర్శకతను పాటిస్తూ, విశ్వసనీయమైన మార్గాల ద్వారా అసలు విషయాలను ప్రపంచానికి తెలియజేయడం వల్ల, వాస్తవాలను వక్రీకరించే శత్రువుల ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఆపరేషన్ సింధూర్ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే కొన్ని విలువైన పాఠాలను నేర్పింది. మొదటిది, రాజకీయ సంకల్పం అత్యంత కీలకం. మనం ఏ విషయంలోనైనా అస్పష్టంగా ఉంటే అది శత్రువులకు బలాన్నిస్తుంది. అదే స్పష్టమైన వైఖరితో ఉంటే వారు భయపడతారు. యుద్ధతంత్రంలో కేవలం సైన్యమే కాదు, సైబర్, అంతరిక్షం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక రంగాల్లో కూడా మనం పట్టు సాధించాలి. భవిష్యత్తులో మన ఆధిక్యాన్ని నిలబెట్టుకోవడానికి ఈ రంగాల్లో పెట్టుబడులు చాలా అవసరం. దేశంలోని పౌర, సైనిక వ్యవస్థలు మరింతగా కలిసి పని చేయాలి. జాతీయ శక్తిని ఒక పద్ధతి ప్రకారం సమన్వయం చేసుకున్నప్పుడే మనం ఏసవాలునైనా సమర్థంగా ఎదుర్కోగలం. తప్పుడు సమాచారాన్ని గుర్తించడానికి, దానిని తిప్పికొట్టడానికి, అది వ్యాప్తిచెందక ముందే అడ్డుకోవడానికి భారతదేశం తన సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలి. దీనికోసం కేవలం అత్యాధునిక సాంకేతిక పరికరాలు ఉంటే సరిపోదు, వేగవంతమైన, నమ్మదగ్గ సమాచారాన్ని ప్రజలకు చేరవేసే బలమైన వ్యవస్థలు కూడా ఉండాలి. ఆపరేషన్ సింధూర్ వారసత్వం కేవలం ఆసమయంలో దక్కిన విజయానికే పరిమితం కాలేదు. అది మనలో నింపిన ఆత్మవిశ్వాసంలో, దేశంలోని రాజకీయ, సైనిక, వ్యవస్థాగత యంత్రాంగాలు అన్నీఒకే తాటిపైఉండి, పూర్తిస్పష్టతతో, ఒకే లక్ష్యంతో తమ శక్తినంతా సమన్వయం చేసుకున్నంతకాలం, ఆ ప్రభావం సమతుల్యత భారత్‌కు అనుకూలంగానే ఉంటుంది. ●

(రచయిత : లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్))

8-5Pg6exHMNWJQE.qxd:8-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# కళల పరిరక్షణలో ప్రజానాట్యమండలిది కీలక పాత్ర

## సిపిఐ రాష్ట్ర నేత హరినాథ్ రెడ్డి



**తిరుపతి,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కళల పరిరక్షణలో ప్రజానాట్య మండలి కీలక పాత్ర పోషిస్తోందని, ఎన్నో ఉద్యమాల్లో కళాకారులే కీలక పాత్ర పోషించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి. హరినాథరెడ్డి అన్నారు. డప్పు పాట ఎంతో మందిని ఆకట్టుకుంటుందని, నేడు పాలకులు ప్రశ్నిస్తే దేశ ద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు.. తమిళనాడులో సామాజిక రుగ్మతల్ని వెలుగులోకి తీసుకొస్తే రచయితపై కేసులు బనాయించారని ఆందోళన చెందారు. తిరుపతి నగరం బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ లో గురువారం ప్రజా నాట్యమండలి రాయలసీమ స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, నాగరాజు అధ్యక్షతన జరిగింది. కవులు, కళాకారులు, రచయితలపై నిర్బంధం విధిస్తున్నారుని, బీజేపీ పాలనతో సంస్కృతిపై విపరీతమైన దాడి జరుగుతోందని మండిపడ్డారు. ఈ దాడులను ఎదుర్కోవడానికి కళకారులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అభ్యుదయ రచయితలు, కవులు, కళాకారులు బలమైన శక్తిగా ఏర్పడి సంస్కృతులను కాపాడుకోవలసిన బాధ్యత ఉందని హరినాథరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర బాధ్యుడు రామచంద్రయ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కళాకారులు వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు. నేటి పిల్లలు సినిమాల్లో వచ్చే అర్థం లేని పాటలకు అలవాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజానాట్యమండలి నాయకులు పి మురళి, ఆర్ రామకృష్ణ, ఎస్ గుర్రప్ప, శివయ్య, చంద్ర శేఖర్, జె నాగరాజు, కడప జిల్లా కార్యదర్శి శ్రీనివాస వర్మ, సత్యసాయి జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్‌లు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్ లక్ష్మీశా



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**విజయవాడ, మే 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 9వతేదీ తిరువూరు నియోజకవర్గం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం స్వర్ణగ్రామం కార్యాలయంలో అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.కొండూరు మండలం, మాధవవరం గ్రామంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. రీసర్వేపూర్తయిన భూములకు సంబందించిన రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్త కాలు ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారని చెప్పారు. ముఖ్యమంత్రిపర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కట్టుదిట్టమైన భందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సభావేదిక, అతిధులు కూర్చు నేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని, సభకు హాజరయ్యే ప్రజలకు సురక్షిత తాగునీరు, మజ్జిగ అందించాలని, మొబైల్ టాయ్‌లెట్‌లు ఏర్పాటు చేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు. అత్యవసర వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యశిబిరం ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు దళం అందుబాటులో ఉంచా లన్నారు. జిల్లా ప్రగతిని ప్రతిబింబించే అంశా లతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, జేసి ఇలక్కియా, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇబ్రహీం పట్నంలోని కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను గురువారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా సందర్శించారు.

కళాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. సంప్రాదయ కళను ఆధుని కతతో మేళవించి కొత్తడిజైన్లు రూపొందించటం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. హస్తకళాకారుల ప్రగతికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వినియోగించుకోవాలని సూచించారు.

# ఇసుక అక్రమాలను నిరోధించాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**విజయవాడ,మే 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానంలో పలు అక్రమాలు, దందాలు చోటుచేసుకుంటున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆరోపించారు. ఉచిత ఇసుక ఉత్తిమాటగ్గా మిగిలిపోతోందని, ఇసుక అక్రమాలను నిరోధించి సక్రమంగా వినియోగదారులకు అందించాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఉచిత ఇసుక్త విధానం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పెను చర్చకు దారితీస్తోంది. ఉచిత ఇసుక ఉత్తిమాటగా మిగిలిపోతోంది. భవన నిర్మాణ రంగానికి ఊతమివ్వాలని, పేదవాడి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో తెచ్చిన ఈ పాలసీ, ఆచరణలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం ఉచితం అని ప్రకటిస్తున్నా, వినియోగదారుడికి మాత్రం ఇసుక భారం తగ్గకపోగా, బ్లాక్ మార్కెట్ దందా, ఇసుక మాఫియా కారణంగా జేబులు ఖాళీకాక తప్పడంలేదు. ప్రస్తుతం ఇసుక రీచ్‌ల వద్ద "ఉచితం" అనే మాట కేవలం బోర్డులకే పరిమితమైంది. ఒక ట్రాక్టర్ లేదా ట్రక్కు ఇసుక కావాలంటే ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు ఛార్జీల కంటే 5 నుంచి 10 రెట్లు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఇసుక ట్రక్కు ధర ఏకంగా రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు పలుకుతుండటం విస్మయానికి గురిచేస్తోంది. సీనరేజ్ ఛార్జీలు, లోడింగ్ ఖర్చులు మరియు రవాణా ఛార్జీల పేరుతో మధ్యవర్తులు, లారీ యజమానులు ఇష్టానుసారంగా ధరలు వసూలు చేస్తున్నారు. మరోవైపు క్షేత్రస్థాయిలో బ్లాక్ మార్కెట్ దందా విచ్చలవిడిగా సాగుతోంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అనధికారిక మార్గాల్లో ఇసుక తరలిపోతోంది. చాలా ప్రాంతాల్లో "విచ్చలవిడిగా ఇసుక అమ్మబడును" అనే బోర్డులు బహిరంగంగానే కనిపిస్తున్నప్పటికీ సామాన్య ప్రజలు అధికారికంగా బుక్ చేసుకుందామని వెళ్తే మాత్రం "స్టాక్ లేదు" లేదా "సర్వర్ సమస్య" అనే సమాధానాలు ఎదురవుతున్నాయి. దీనివల్ల నిజమైన లబ్ధిదారులకు అందాల్సిన ప్రభుత్వ సాయం మధ్యలోనే ఆగిపోతోంది. ఇసుక కష్టాలు భవన నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుక కొరత మరియు అధిక ధరల వల్ల సామాన్యులు తమ ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేస్తున్నారు. మేస్త్రీలు, కూలీలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇసుకపై వచ్చే భారీ ఆదాయాన్ని వదులుకున్నప్పటికీ, ఆ ప్రయోజనం నేరుగా ప్రజలకు చేరకపోవడం విచారకరం. అధికారుల పర్యవేక్షణ లోపం, రాజకీయ జోక్యం వల్లనే ఇసుక అక్రమాలు జరుగుతున్నాయనేది బహిరంగ రహస్యం. ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు కావాలంటే కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినమైన పర్యవేక్షణ ఉండాలి.

ఇసుక మాఫియాను, అక్రమ దందాను నివారించాలి. రవాణా ఖర్చులను క్రమబద్ధీకరించడంతోపాటు, దళారుల ప్రమేయం లేకుండా టెక్నాలజీని ఉపయోగించి పారదర్శకమైన బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారంకాకుండా ఇసుక అందించగలిగినప్పుడే "ఉచిత ఇసుక్త పథకం ఆశయం నెరవేరుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం నిర్దిష్ట చర్యలు చేపట్టాని సిపిఐ డిమాండ్ చేస్తున్నది.

# ఎమ్మెల్యే నాగమాధవి ఆధ్వర్యంలో జనసేనకు భారీ ఆదరణ



**విజయనగరం, మే 7 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ఆకర్షితులై 250 మంది పార్టీలో చేరిజనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ పాలన, యువతకు ప్రాధాన్యత, అవినీతి రహిత రాజకీయాలపై నిబద్ధత మరియు సామాన్య ప్రజల కోసం చేస్తున్న నిరంతర పోరాటాలకు ఆకర్షితులై భోగాపురం మండలం చేపల కంచేరు గ్రామానికి చెందిన 250 మంది జనసేన పార్టీలో ఘనంగా చేరారు. నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మైలపల్లి అమ్మాజీరావు, కారి గురువులు, మైలపల్లి రాము, మేడ సతీష్, బోయి శేఖర్ తదితర ప్రముఖులు తమ అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చేరిన వారందరికీ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పార్టీ కండువాలు కప్పి జనసేన కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనసేన పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా అంకితభావంతో పని చేస్తోందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ప్రజల్లో రోజు రోజుకు విశ్వాసం పెరుగుతోందని, అదే రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీకి లభిస్తున్న అపార ప్రజాదరణకు నిదర్శనమని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్‌కు భరోసా కల్పించే రాజకీయాల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని, అందుకే పెద్ద ఎత్తున యువత మరియు కుటుంబాలు జనసేన వైపు ఆకర్షితులవుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా జనసేన నాయకులు లోకం ప్రసాద్, భోగాపురం మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నెల్లిమర్లలో గంజాయి ముఠా గుట్టు రట్టు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), మే 7 ప్రభాతవార్త:** నెల్లిమర్ల పట్టణంలో డైట్ కాలనీకి చెందిన మనోహర్ అనే వ్యక్తి గంజాయిని రాయగడ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలి యని వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి నెల్లిమర్ల పట్టణంలో యువకులకు అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు నెల్లిమర్ల ఎస్సై బి.గణేష్, సిబ్బంది చంపావతి నదీతీరంలో గ్యాస్ గోడౌన్ వెనక భాగంలో గల తుప్పల్లో దాడులు నిర్వహించారు. ఈ రైడ్‌లో భాగంగా నెల్లిమర్ల పట్టణం డైట్ కాలనీ కి చెందిన మనోహర్ అనే వ్యక్తి నుంచి నెల్లిమర్ల పట్టణానికి చెందిన ప్రవీణ్, సత్య దివాకర్, నవీను, లోకేష్ అనే నలుగురు వ్యక్తులు మనోహర్ నుంచి 100 గ్రాములు గంజాయి కొనుగోలు చేసి కాల్చడానికి వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు. అలాగే గంజాయిని అమ్మడానికి వచ్చిన మనోహర్ దగ్గర 1.2 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నెల్లిమర్ల పట్టణం, పరిసర ప్రాంతాల్లో గంజాయిపై గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైనా గంజాయి సేవించినా, అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్ ఐ గణేష్ హెచ్చరించారు.

### ప్రతి జిల్లాలో అరకు కాఫీ షాపులు.. మహిళల ఉపాధికి మెప్మా చర్యలు

**విజయవాడ మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సాధికారతకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, నేటివ్ అరకు కాఫీ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఎంవోయూ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో రెండేళ్లలో రెండు అరకు కాఫీ షాపులు స్థాపించనున్నారు. మహిళలకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు కల్పించడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. రూ.5.90 లక్షలతో ఓ దుకాణం, రూ.పది లక్షలతో మొబైల్ కాఫీ షాప్ వంటి రెండు మోడల్స్‌ను ఎంపిక చేశారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇఓ బికె వెంకటేశులు ఉత్సవాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

# ఓటర్ లిస్టులు డిజిటల్ ఫార్మాట్లో అందించాలి

## ఎన్నికల అధికారికి లేఖ రాసిన వైసిపి నేత అప్పిరెడ్డి

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కోసం ఉపయోగించబోయే జాబితాను డిజిటల్ ఫార్మాట్‌లో అందించాలని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు. ఈ మేరకు ఎన్నికల అధికారికి లేళ్ళ అప్పిరెడ్డి గురువారం లేఖ రాశారు. ఓటర్ల అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలు, ఓటర్ల మార్పిడి వంటి అంశాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, వలసల ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, భద్రతా చర్యలను వెల్లడించాలని కోరారు. సరైన ప్రక్రియ లేకుండా ఏ ఒక్క నిజమైన ఓటరునూ ఓటు హక్కు నుండి దూరం కారాదన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అనుసరించే విధానాలు, టైమ్‌లైన్లు, భద్రతా చర్యలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రాజకీయ పార్టీల బాధ్యతలపై పూర్తి వివరాలు తెలియజేయాలని కోరారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బూత్ లెవల్ ఆఫీసర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్ల నియామకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేలా అన్ని ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

### నియోజక వర్గాల పునర్విభజన అధ్యయనానికి జనసేన కమిటీ

#### - పార్టీ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు, నియోజక వర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్)జరిగే అవకాశాలు ఉన్నందున ఈ రెండు ముఖ్యాంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేపట్టి పార్టీకి నివేదిక ఇవ్వడానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక కమిటీని నియమించారు ఈ మేరకు పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి, శాసనమండలిలో విప్ పిడుగు హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కమిటీలో సీనియర్ నాయకులు, శాసనసభ్యులు కొణ తాల రామకృష్ణ (అనకాపల్లి), పంచకర్ల రమేష్ (పెందుర్తి), ఆరణి శ్రీనివాసులు ( తిరుపతి), పంతం నానాజీ (కాకినాడ రూరల్), బొలిశెట్టి శ్రీనివాస్ (తాడేపల్లిగూడెం), సీహెచ్ వంశీకృష్ణ (విశాఖ సౌత్), మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవింద రావు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కమిటీ సభ్యులకు త్వరలో దిశానిర్దేశం చేయనున్నారు.

# కోనసీమలో అంతర్‌జిల్లా దొంగల అరెస్ట్

## రూ 97.5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే7,ప్రభాతవార్త.** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసులు భారీ చోరీ కేసును ఛేదించి, ఇద్దరు అంతర జిల్లా దొంగలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు 97లక్షల 50 వేల రూపాయల విలువైన భారీ బంగారు ఆభరణాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. గత ఏడాది ఆగస్టు 30, 31 తేదీల్లో కొత్తపేటలోని ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్‌లో ఇంటి తాళాలు పగలగొట్టి భారీగా బంగారం, నగదు చోరీకి గురయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసిన కొత్తపేట పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారన్నారు. కొత్తపేట, అనపర్తి ప్రాంతాల్లో ఉండే పొన్నాడ రవిశంకర్ (అలియాస్ రవి/వీరబాబు) కాకినాడ జిల్లా జగన్నాథపురానికి చెందిన పైరా చిరంజీవి లను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా పలు దొంగతనాలు బయట పడ్డాయని ఎస్పీ తెలిపారు. పొన్నాడ రవి శంకర్ గతంలో సుమారు 120 ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. వైరా చిరంజీవి (అలియాస్ చిరు): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం మార్కండేయ పురానికి చెందినవాడు. ఇతనిపై గతంలో ఒక హత్య కేసు కూడా నమోదైందన్నారు. నిందితుల నుంచి 646.361 గ్రాముల బంగారం ఒక రియల్‌మీ మొబైల్ ఫోన్ ఒక సుజుకి యాక్సెస్ మోటార్ సైకిల్, ఒక డెల్ ల్యాప్‌టాప్ రూ 2,100 నగదు స్వాదీనం చేసుకున్నామని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. వీరిద్దరూ కలిసి మూడు జిల్లాల్లో (కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి) మొత్తం 14 ప్రధాన నేరాలకు పాల్పడ్డారని ప్రధానంగా కొత్తపేట, రావులపాలెం, పెరవలి, తాడేపల్లిగూడెం, ఇరగవరం, తణుకు ప్రాంతాల్లోని ఇళ్లను టార్గెట్ చేసేవారన్నారు . వీరు సాధారణంగా ఇంటి తలుపుల టవర్ బోల్ట్‌లను తొలగించడం లేదా ఐరన్ రాడ్‌తో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడేవారని ఎస్పీ వెల్లడించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, అమలాపురం క్రైమ్ సీఐ ఎం. గజేంద్ర కుమార్, ఎస్ఐ సురేంద్ర కుమార్, సిసి ఎస్ ఎస్ ఐ లు పరదేశీ, ఏ బాలకృష్ణ, ఏ ఎస్ ఐ సుబ్బరాజు, హెచ్ సి వెంకట రమణ, కాన్స్టేబుల్స్ లంకాడి శ్రీను, డి అర్జునరావు, బి డి వి ప్రసాద్, జి కృష్ణ సాయి, ఏ సుభాకర్, వి ప్రసాద్, ఎం హరిబాబులను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.



# తాతయ్యగుంట గంగమ్మ బండవేషంలో దర్శనం

**తిరుపతి,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో గురువారం ఉదయం బండవేషంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయం పరిసరాల్లో పటిష్ట ఏర్పాట్లుతో జాతరవేడుకలు సాగు తున్నాయి. గురువారం ఉదయం అమ్మవారిని చిన్నారులు, పెద్దలు మొక్కుబడుల్లో శరీరమంతా బొగ్గుపొడి పూసుకుని తెల్లని చుక్కలు ,కుంకుమ బొట్టులు పెట్టుకుని చేతిలో వేపాకుమండలు ధరించి గంగమ్మను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఆలయ ఇఒ ఎ.జయకుమార్, బోర్డు సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులకు ప్రశాంత దర్శనం చేయిస్తున్నారు. అలాగే మరోగ్రామదేవత వేశాలమ్మ ఆలయంలోనూ భక్తులు బండవేషంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ జగదీశ్‌రెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులకు దర్శనాలు చేయించారు. కాగా ఈనెల 12వతేదీ ప్రధాన జాతర వేడుకలు జరగనున్నాయి. నిత్యం తిరుపతిజనం రాకపోకలు సాగించే ప్రధాన మార్గం నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయం కొలువైన ప్రాంతం అష్టదిగ్బంధనంగా పోలీసులు మార్చేశారు. తిరుపతివాసులేగాక ఆలయంకు వెళ్ళాల్సిన భక్తులు చివరకు ఆలయ అర్చకులు కూడా ఎటు నుండి వెళ్ళాలో...ఎలా చేరుకోవాలో తెలియని ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా కొందరు తిరుపతి పోలీసు అధికారుల అత్యుత్సాహంతోనే ఇలా గంగమ్మ జాతరకు ఐదురోజుల ముందే కష్టాలు చవిచూడాల్సి వస్తోందని వాపోతున్నారు. గతంలో 2023,2024,2025లో గంగమ్మజాతర జరిగిన సందర్భాల్లోనూ ఏకంగా స్వయంగా అప్పటి రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకుని గంగమ్మకు సారె సమర్పించినపుడు కూడా ఇంతటి కష్టాలు కలగలేదని తిరుపతి జనం తిట్టుకుంటున్నారు.

# సంజీవని ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్ష

## కుప్పంలో అద్భుత ఫలితాలు ఇస్తున్న డిజిటల్ హెల్త్

**విజయవాడ మే 7 ప్రభాతవార్త ప్రతినిధి:** పిల్లలే సంపద, మరియు సంజీవని కార్యక్రమాలపై అత్యంత కీలకమైన ప్రెజెంటేషన్‌ను 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌ఇచ్చారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు బాగా పడిపోతుండటం , ప్రైవేటు ఆసుపత్రులలో సీ-సెక్షన్లు పెరిగిపోతుండటం, తక్కువ వయసులోనే గర్భం దాల్చడం లాంటివి భవిష్యత్తులో మన జనాభా సమతుల్యతను తీవ్రంగా దెబ్బతీస్తాయని ఆయన విశ్లేషించారు. భవిష్యత్తులో పనిచేసే యువత సంఖ్య తగ్గిపోయి వృద్ధుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉండటంతో దీనికి చెక్ పెట్టేలా పెద్ద కుటుంబం-సంపద పెంచే కుటుంబం అనే నినాదంతో పిల్లలే సందప అనే అద్భుతమైన పథకాన్ని ఆయన వివరించారు. మూడో, నాలుగో బిడ్డకు అంగన్‌వాడీలో చేరేదాకా అంటే రెండేళ్ల పాటు ప్రతి నెలా 3 నుంచి 6 కిలోల చిరుధాన్యాలు ఉచితంగా ఇస్తామని , పిల్లలు ఎంతమంది ఉన్నా సరే తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేస్తామని స్పష్టం చేశారు. ఈ పథకం గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన తీసుకురావడానికి దశలవారీగా గ్రామ స్థాయి మైక్రో ప్లాన్ సిద్ధం చేయబోతున్నట్లు ఆయన పంచుకున్నారు. ఆ తర్వాత ఆయన సంజీవని డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫామ్ గురించి వివరిస్తూ, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని చేరువ చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు.

# దుర్గమ్మ ఆలయాభివృద్ధిపై ఎంపితో చైర్మన్ చర్చలు



దాతలకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 7, ప్రభాతవార్త :** విజయవాడ పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో ఎంపీతో గురువారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన చైర్మన్ ప్రత్యేకంగా భేటీ అయ్యి దుర్గమ్మ ఆలయఅభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు మరియు రాబోయే ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. ఆలయ సమగ్ర అభి వృద్ధిలో భాగంగా ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ పనుల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. కొండపైకి వచ్చే సామాన్య భక్తులకు క్యూలైన్లు, మంచినీరు, మరియు వసతి సౌకర్యాలను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి దుర్గమ్మవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1,01,116ల విరాళాన్ని గొల్లపూడికి చెందిన బుర్లే శ్రీనివాసరావు భ్రమరాంబ దంపతులు గురువారం అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, అనంతరం వేదపండితులతో ఆశీర్వచనం చేయించారు. వారికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటాన్ని బహూకరించారు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రస్ట్‌బోర్డు మెంబర్ స్పెషల్ ఇన్‌వైటి మరియు దాత వెలగపూడి శంకర్ బాబు, శ్రీదేవి దంపతులు తమ మనవడు సుహాస్ కృష్ణ పేరు మీద సుమారు రూ. 1 లక్ష విలువైన 300 లీటర్ల సామర్థం గల వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఓం టర్నింగ్ వద్ద ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.

# పరిశ్రమలకు, ఇళ్లకు తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వఉద్దేశం

## - సిఎం ఎక్స్ అఫిషియోస్పెషల్ సిఎస్ కె.విజయానంద్

విజయవాడ మే 7 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులకు పరిశ్రమలకు ఇళ్లకు తక్కువ ధరకు నమ్మకంగా విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వఉద్దేశం అని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ,సీఎం ఎక్స్ అఫిషియోస్పెషల్ సిఎస్ కె.విజయానంద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో కాస్ట్ ఆప్టిమైజేషన్ ఫ్యూయల్ అండ్ ఎనర్జీపై ప్రజెంటేషన్ ఇస్తూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ నెట్ జీరో ఎమిషన్స్ వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. రైతులకు పరిశ్రమలకు ఇళ్లకు తక్కువ ధరకు నమ్మకంగా విద్యుత్ సరఫరా చేయడం మా ఉద్దేశం అని తెలిపారు. స్మార్ట్ గ్రిడ్లు, మైక్రో గ్రిడ్లు, సోలార్ రూఫ్‌టాప్ కార్యక్రమాల ద్వారా స్థానిక స్థాయిలోనే శక్తి స్వయం సమృద్ధి సాధించాలని ఎఐ మరియు స్మార్ట్ టెక్నాలజీలను ఉపయోగించి సమర్థవంతంగా శక్తి నిర్వహణ జరగాలని చెప్పారు. పిఎం సూర్య ఘర్ యోజన కింద రాష్ట్రంలో ఇప్పటివరకు 7.25 లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా వాటిలో 1.31 లక్షల ఇళ్లలో సోలార్ ప్యానెల్స అమర్చడం పూర్తయిందని వెల్లడించారు. ఇది 441 మెగావాట్ల సామర్థ్యానికి సమానం. యుఎల్‌ఎ మోడల్ కింద ఎస్సీ/ఎస్టీ వర్గాలకు 6 లక్షల మంది వినియోగదారులకు ఉచితంగా సోలార్ పవర్ అందించే లక్ష్యంతో 50 వేల మందికి ఇప్పటికే అమర్చడం పూర్తయిందని చెప్పారు. రోజూ దాదాపు 2600 మంది వరకు కొత్త ఆన్‌స్టాలేషన్లు జరుగుతున్నాయని గణాంకాలతో వివరించారు. పిఎం కుసుమ్ స్కీమ్ కింద రైతులకు ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 227 ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించామని వీటిలో 217 ప్లాంట్లకు భూమి సేకరణ పూర్తయిందని, 97 చోట్ల నిర్మాణ పనులు మొదలయ్యాయని విజయానంద్ తెలిపారు. ఇది మొత్తం 1168.8 మెగావాట్ల సామర్థ్యానికి సంబంధించనది. ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చడానికి చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ ఆర్ఇఎస్‌సిఒ మోడల్‌లో ప్రారంభించామని 78 ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో 826కెడబ్ల్యూ సామర్థ్యంతో సోలార్ సిస్టమ్స్ అమర్చనున్నామని వెల్లడించారు. దీని వల్ల ఏటా 34.5 లక్షల రూపాయలు ఆదా అవుతాయని రాష్ట్రవ్యాప్తంగా 1775 ప్రభుత్వ భవనాలు గుర్తించామని వీటిలో 201 మెగావాట్ల సామర్థ్యం ఉందని చెప్పారు. 2025-226 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ కొనుగోలు ఖర్చు యూనిట్‌కు సగటున రూ.4.90 గా ఉందని, ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ వాడకం పెరగడంతో కొన్ని నెలల్లో యూనిట్ ధర రూ.4.56 వరకు తగ్గిందని వివరించారు. జిల్లా కలెక్టర్లు తమ తమ ప్రాంతాల్లో అసెంబ్లీ నియోజకవర్గం వారీగా రూఫ్‌టాప్ సోలార్ సమీక్షించాలని ఎస్సీ / ఎస్టీ వర్గాలకు చెందిన వినియోగదారులకు సకాలంలో సోలార్ ప్యానెల్స్ అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ భవనాల సోలరైజేషన్ కోసం జిల్లా కలెక్టర్లు సర్వేలు చేపట్టి ఎన్ఆర్ఇడిసిఎపి కి వివరాలు అందించాలని సూచించారు. పిఎం కుసుమ్ పథకం అమలులో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే డిస్కమ్స్, ఎన్ఆర్ఇడిసిఎపి అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని, ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలన్నారు.

# వన్‌మంత్.. వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ ప్రారంభం



**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త:** గ్రామాలు, వార్డుల్లో ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామం లేదా వార్డును ఎంపిక చేసి నెలలో నాలుగు గురువారాలు తహసీల్దార్, వీఆర్వో, సర్వేయర్ తదితర అధికారులు పర్యటించి ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లాలో ఆనందపురంగంభీరం, భీమునిపట్నం టి.నగరంపాలెం, పద్మనాభంతిమ్మాపురం, పెందుర్తిరాజయ్యపేట, పెదగంట్యాడఅప్పికొండ, గోపాలపట్నంబుచ్చిరాజుపాలెం, గాజువాక తుంగ్లాం, మహారాణిపేట వార్డు, ములగాడ ప్రాంతాలను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో ఫిర్యాదుల స్వీకరణ, రెండో విడతలో క్షేత్రస్థాయి పరిశీలన, మూడో విడతలో పరిష్కార చర్యలు, నాలుగో విడతలో గ్రామ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్ఆర్, వెబ్‌ల్యాండ్, భూ వివాదాలు, సర్వే సమస్యలు, ఖాతా మార్పిడి వంటి రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామన్నారు. అన్ని ఫిర్యాదులను పీజీఆర్ఎస్‌లో నమోదు చేసి తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. మే 7 నుంచి ప్రతి గురువారం నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని జేసీ తెలిపారు.




## మహానాడు ప్రతినిధుల నమోదు కమిటీ కన్వీనర్‌గా చింతకాయల విజయ్

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



ఈ నెల 27, 28, 29 తేదీలలో నెల్లూరు వేదికగా జరగనున్న తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమం మహానాడుకు సంబంధించి ప్రతినిధుల నమోదు కమిటీ కన్వీనర్‌గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నలుమూలల నుంచి మహానాడుకు తరలివచ్చే పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల పేర్ల నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించనున్నారు. సభకు హాజరయ్యే ప్రతినిధులందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా, సమన్వయంతో నిర్వహించే బాధ్యతను ఆయనకు అప్పగించారు.

## 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త :**



రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులోని కాన్ఫరెన్స్ హాలులో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు(గురువారం) సమావేశంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనలో పారదర్శకత, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం, రెవెన్యూ, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొని వివిధ శాఖల పనితీరు, లక్ష్యాలు, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై చర్చించారు.

## దక్షిణ తీర రైల్వే తొలి ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్‌గా బి.ఎస్.కె. రాజ్‌కుమార్

**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త :**



దక్షిణ తీర రైల్వే (సౌత్ కోస్ట్ రైల్వే) తొలి ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్‌గా ఐఆర్ఎస్ఈ 1989 బ్యాచ్ అధికారి బి.ఎస్.కె. రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన భువనేశ్వర్‌లోని ఈస్ట్ కోస్ట్ రైల్వేలో అదనపు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన రాజ్‌కుమార్, ముంబై ఐఐఎం నుంచి మేనేజ్‌మెంట్‌లో పీజీ పూర్తి చేశారు. 35 ఏళ్ల రైల్వే సేవలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే, ఈశాన్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వేలో వివిధ హోదాల్లో పనిచేశారు. ట్రాక్‌లు, వంతెనలు, భవనాల నిర్వహణతో పాటు కొత్త రైల్వే మార్గాలు, డబ్లింగ్, ట్రిప్లింగ్ ప్రాజెక్టుల ప్రణాళిక, అమలు, ప్రారంభంలో విశేష అనుభవం సంపాదించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వేలో చీఫ్ బ్రిడ్జ్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్‌గా కూడా సేవలందించిన ఆయన నియామకంపై రైల్వే వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## తారు కొరతను అధిగమించి వీఎంఆర్డీఏ వేగంగా రహదారి పనులు

**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో తారు కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రాధాన్యత గల బృహత్ ప్రణాళిక రహదారుల పనులను వేగంగా పూర్తి చేసేందుకు విశాఖ మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. చెన్నై నుంచి 700 మెట్రిక్ టన్నుల తారును తెప్పించి బోయపాలెంకాపులుప్పాడ, నేరెళ్లవలసకొత్తవలస రహదారి పనులను వేగవంతం చేస్తున్నట్లు మహానగర కమిషనర్ ఎన్. తేజ్ భరత్ తెలిపారు. ఇరాన్‌ఇజ్రాయెల్‌అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా విశాఖ ప్రాంతంలో తారు సరఫరాలో తీవ్ర కొరత ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో పెట్రోలియం సంస్థల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి చెన్నై నుంచి తారును దిగుమతి చేసుకున్నట్లు చెప్పారు.



ఇప్పటికే 80 శాతం పూర్తయిన నేరెళ్లవలస కొత్తవలస, 72 శాతం పూర్తయిన బోయపాలెంకాపులుప్పాడ రహదారులలో మిగిలిన పనులను గురువారం ప్రారంభించినట్లు తెలిపారు. రెండు పేవర్లు, నాలుగు రోడ్ రోలర్లు, 20 టిప్పర్లతో నిరంతరాయంగా పనులు చేపట్టి బోయపాలెంకాపులుప్పాడ రహదారిని 24 గంటల్లో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే తాళ్లవలసకొత్తవలస రహదారి పనులను మే 11న పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి ముందే విశాఖ నుంచి విమానాశ్రయానికి సులభ రాకపోకల కోసం మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.



### గ్రేటర్ మెకానికల్ విభాగంలో..

# నామినేషన్ మాఫియా..?



- ఏళ్లుగా ముగ్గురు కాంట్రాక్టర్లకే కోట్ల పనులు..
- ఇంజనీరింగ్ అధికారులపై భారీ పర్సెంటేజీల ఆరోపణలు
- చిన్న కాంట్రాక్టర్లకు నో ఎంట్రీ..
- విభాగంలో పారదర్శకతపై తీవ్ర అనుమానాలు

**(ప్రభాతవార్త విశాఖపట్నం)**

మహావిశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మెకానికల్ విభాగంలో నామినేషన్ పనుల కేటాయింపులు తీవ్ర వివాదానికి దారి తీస్తున్నాయి. ఏళ్ల తరబడి ఒకే ముగ్గురు కాంట్రాక్టర్లకు చెందిన సంస్థలకే వరుసగా పనులు అప్పగిస్తున్నారన్న ఆరోపణలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. చిన్న చిన్న పనులు పేరిట రూ.కోట్ల విలువైన పనులు పోటీ విధానం లేకుండానే కొద్దిమంది చేతుల్లోకి వెళ్తున్నాయన్న విమర్శలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. విభాగంలో నామినేషన్ పద్ధతి ఇప్పుడు కొంతమంది కాంట్రాక్టర్లకు "స్థిర హక్కు"గా మారిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. నగరంలో చెత్త తరలింపు, యంత్రాల మరమ్మతులు, వాహనాల నిర్వహణ, పెయింటింగ్, ఇంధన సరఫరా, మెకానికల్ పరికరాల నిర్వహణ వంటి కీలక పనులు పదేపదే అదే సంస్థలకు కట్టబెడుతున్నారని పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.అత్యల్ప కోటేషన్ల పేరుతో అదే సంస్థలకు ప్రాధాన్యం..పనుల కేటాయింపులో అధికారులు "అత్యల్ప ధర"ను సాకుగా చూపుతూ ముందే నిర్ణయించిన సంస్థలకే పనులు అప్పగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కోటేషన్ల ప్రక్రియ కూడా పారదర్శకంగా జరగడం లేదని, కొందరు కాంట్రాక్టర్లకు మాత్రమే సమాచారం చేరుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇతర సంస్థలకు అవకాశమే లేకుండా వ్యవస్థను మలిచారనే అసంతృప్తి వ్యక్తమవుతోంది.వర్క్ ఇన్‌స్పెక్టర్ నుంచి ఉన్నతాధికారుల వరకు "పర్సెంటేజ్ లు?ఈ నామినేషన్ వ్యవహారాల వెనుక భారీ స్థాయిలో అవినీతి జరుగుతోందన్న ప్రచారం మెకానికల్ విభాగంలో హాట్‌టాపిక్‌గా మారింది. వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు పనుల విలువ ఆధారంగా పర్సెంటేజీలు పంచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనుల అంచనాలు పెంచడం, బిల్లులు వేగంగా క్లియర్ చేయడం, అదనపు చెల్లింపులకు అనుమతులు ఇవ్వడం వంటి అంశాల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.చిన్న కాంట్రాక్టర్ల ఆవేదన..జీవీఎంసీలో రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ తమకు ఒక్క పని కూడా ఇవ్వడం లేదని పలువురు చిన్న, మధ్య తరహా కాంట్రాక్టర్లు వాపోతున్నారు. నామినేషన్ పనుల వివరాలు బయటకు రాకుండా గోప్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు అధికారులను సంప్రదించినా స్పందన లేదని,పై నుంచి ఆదేశాలు ఉన్నాయి" అంటూ తిరస్కరిస్తున్నారని చెబుతున్నారు.నిబంధనల ఉల్లంఘనలపై చర్చ్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించాల్సి ఉండగా, జీవీఎంసీ మెకానికల్ విభాగంలో మాత్రం ఇది సాధారణ ప్రక్రియగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టెండర్ విధానాన్ని పక్కనబెట్టి వరుసగా నామినేషన్ పనులు ఇవ్వడం వెనుక ఉన్న అసలు కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.విజిలెన్స్ విచారణకు డిమాండ్‌మెకానికల్ విభాగంలో గత కొన్నేళ్లుగా ఇచ్చిన నామినేషన్ పనులపై సమగ్ర విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఏ సంస్థలకు ఎంత విలువైన పనులు ఇచ్చారు? ఎన్ని కోటేషన్లు తీసుకున్నారు? ఎవరి అనుమతులతో పనులు కేటాయించారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని కోరుతున్నారు. అవసరమైతే విజిలెన్స్ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపి నిజాలు వెలికి తీయాలని, లేకపోతే జీవీఎంసీ ప్రతిష్ట దెబ్బతింటుందని నగర వాసులు అభిప్రాయపడుతున్నారు.

## మత్స్యకారులపై దౌర్జన్యం చేస్తే ఊరుకోం

- మత్స్యకార సంఘం హెచ్చరిక
- మత్స్యకారుల జోలికొస్తే తస్మాత్ జాగ్రత్త..
- మత్స్యకార సంఘం ప్రెసిడెంట్ గురవయ్య

**విశాఖపట్నం, ప్రభాతవార్త**



సృష్టి క్షేత్రం వద్ద విధులు నిర్వహిస్తున్న మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వాచ్‌మెన్‌పై వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మరియు అతని అనుచరులు జరిపిన దాడిని మత్స్యకార సంఘం ప్రెసిడెంట్ గురవయ్య తీవ్రంగా ఖండించారు. మత్స్యకారులంటే మీకు అంత చులకనగా ఉందా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పొట్టకూటి కోసం కష్టపడే మత్స్యకారులపై ఇలాంటి దౌర్జన్యాలు చేయడం అన్యాయమని, మత్స్యకారుల జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త అని వారు హెచ్చరించారు. తాము రోడ్డు మీదకు వచ్చి పోరాటం చేస్తే ఎవరూ తట్టుకోలేరని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు న్యాయం చేసిన పోలీసులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఈ దాడిలో ప్రధాన పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే గణేష్‌తో పాటు మిగిలిన అనుచరులను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని వారుడిమాండ్ చేశారు.టీడీపీ ప్రభుత్వంతోనే మత్స్యకారులకు అసలైన న్యాయం జరుగుతుం దని, ప్రభుత్వం ఇలాంటి దౌర్జన్యాలపై కఠినచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

### మోదకొండమ్మ తల్లి ఉత్సవాలకు

# ముఖ్యమంత్రికి ఆహ్వానం

**పాడేరు, మే 7, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో అత్యంత వైభవంగా జరిగే శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలకు రావాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లను గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆహ్వానించారు. ఈ నెల 17, 18, 19 తేదీలలో మూడు రోజుల పాటు ఈ వేడుకలు రాష్ట్ర పండుగగా జరగనున్నాయి. ఈ సందర్భంగా అమరావతిలో ముఖ్యమంత్రిని, మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకముగా కలిసిన ప్రతినిధి బృందం వారికి ఆహ్వాన పత్రికలను అందజేసారు. మంత్రి సంధ్యారాణితో పాటు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, పాడేరు టిడిపి ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిశాంతి ఈ భేటీలో పాల్గొన్నారు.

సంస్కృతికి పెద్దపీట: గిరిజన ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం మోదకొండమ్మ తల్లి పండుగ విశిష్టతను, గిరిజన సంస్క ృతీ సంప్రదాయాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.



ప్రభుత్వ పర్యవేక్షణ: రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఈ ఉత్సవాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలకు విచ్చేసి, గిరిజన ప్రజలను ఆశీర్వదించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి కూడా ఈ ఆహ్వానంపై సానుకూలంగా స్పందిస్తూ పండుగ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడు..

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

మన్యం వీరుడు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహర్నిశలు పోరాడిన విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీయన్ మాధవ్ అన్నారు.అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేట (కేడీ పేట), మంప గ్రామంలో ఉన్న అల్లూరి సమాధి ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాధవ్ తొలుత అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారతీయ యువమోర్చ ఆధ్వర్యంలో నర్సీపట్నం కూడలి నుంచి

- ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీయన్ మాధవ్

మంప గ్రామంలో ఘనంగా అల్లూరి వర్ధంతి..

అల్లూరి స్మారక స్థూపం వరకు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీవీయన్ మాధవ్ మాట్లాడుతూ, కృష్ణదేవి పేట, కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం ,మంప ప్రాంతాలు జాతీయ స్ఫూర్తి కేంద్రాలుగా అల్లూరి నడయాడిన ప్రాంతాలు అల్లూరి సీతారామరాజు ఏ ప్రాంతాల్లో అయితే నడయాడారో, ఆ ప్రాంతాలన్నింటినీ జాతీయ స్ఫూర్తి కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత 20 ఏళ్లుగా ఈ స్ఫూర్తి యాత్రను నిర్వహిస్తున్నట్లు మాధవ్ తెలిపారు. విశాఖ, అనకాపల్లి, మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఆయన స్ఫూర్తిని ప్రజల్లోకి, ముఖ్యంగా యువతలోకి తీసుకెళ్లడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ కు వచ్చిన వారందరూ ఒక పుణ్యక్షేత్రం దర్శించుకున్నట్లు భావిస్తారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి కి, త్యాగానికి ప్రతీక అని అన్నారు. బ్రిటిష్ పాలనకు సవాల్ విసురుతూ కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు. 1897 జూలై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించిన అల్లూరి, తన బాల్యం విద్యాభ్యాసాన్ని పశ్చిమ గోదావరి జిల్లా మొగల్లులో పూర్తి చేశారని తెలిపారు. తల్లిదండ్రులు వెంకట రామరాజు, సూర్యనారాయణమ్మ. సంస్క ృతం, జ్యోతిష్యం, విలువిద్య, గుర్రపు స్వారీ వంటి విభిన్న రంగాల్లో ఆయన ప్రావీణ్యం సంపాదించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలిపారు. కేడీ పేట, చింతపల్లి, అడ్డతీగల, నర్సీపట్నం ప్రాంతాలు ఈ పోరాటానికి కేంద్రాలుగా నిలిచాయని అన్నారు. అల్లూరి స్మారక స్థల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.50 లక్షల వ్యయంతో కోనేరు, ప్రహరీ గోడతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టిందని వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి




పాడేరు జిల్లాకు అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేసి ఆయన ప్రత్యేకతను గుర్తించారన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నకు కూడా అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని నిర్ణయం అభినందనీయమన్నారు. 1917లో నర్సీపట్నం సమీపంలోని కృష్ణదేవిపేట ద్వారా మన్యం ప్రాంతంలోకి అడుగుపెట్టిన ఆయన, గిరిజనుల సమస్యలను అర్థం చేసుకుని వారి హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారని వివరించారు. రాంపా తిరుగుబాటు (1922-1924) ద్వారా బ్రిటిష్ అరణ్య చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపారని సందర్భంగా భీమవరం సమీపంలోని పెద్ద అమిరం గ్రామంలో ఏర్పాటు చేసిన 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి,అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి, రాష్ట్ర కార్యదర్శులు కేతినేని సురేంద్ర మోహన్, స్వప్నకుమారి, పరమేశ్వర రావు,పరశురాం రాజు,గాదే శ్రీనివాసరావు, వెన్నా శ్రీరామమూర్తి,పాంగిరాజారావు,ఆదిత్య ,బీజేపీ నాయకులు, కార్యకర్తలు ,అల్లూరి సీతారామరాజు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బాటలో అడుగులు..

## ఎలమంచిలిలో డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు ఆకస్మిక పర్యటన....





ఎలమంచిలి, మే 07, ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) గిడ్డి అప్పారావు నాయుడు గురువారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. రెమెడియల్ తరగతులు, ఎస్ఆర్‌కెవిఎం కిట్ల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన డీఈవో, అనంతరం అనూహ్యంగా సమీపంలోని రామరాయుడుపాలెం గ్రామానికి చేరుకుని స్వయంగా 'బడిబాట' (ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్) చేపట్టారు. నడి వేసవి భానుడి ప్రతాపాన్ని సైతం లెక్కచేయక, వీధి వీధి తిరిగి డీఈఓ గ్రామస్థులతో ముచ్చటించారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో ఉన్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పించారు. డీఈవో ప్రసంగానికి, చిత్తశుద్ధికి ముగ్ధులైన తల్లిదండ్రులు అక్కడికక్కడే 8 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయులు- పెరిగిన నమ్మకం ఈ కార్యక్రమంలో ఒక అద్భుతమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వేగి రాజుబాబు తన కుమార్తెను తాను పనిచేస్తున్న పాఠశాలలోనే చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్ కూడా డీఈఓ సమక్షం లోనే తన బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్పించారు. ఇది చూసిన గ్రామస్థుల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అమిత మైన విశ్వాసం కలిగింది. "మన బడి- మన నమ్మకం! ఉపాధ్యాయులే తమ పిల్లలను ఇక్కడ చేర్పిస్తున్నారంటే, ఇక్కడి బోధన ఎంత ఉన్నతంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు." అని గ్రామ పెద్దలు కొనియాడారు.

### డీఈఓ వరాల జల్లు!

కొత్తగా చేరిన చిన్నారులకు డీఈఓ స్వయంగా మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య 40 దాటితే, వెంటనే ఈ పాఠశాలను 'మోడల్ ప్రైమరీ స్కూల్'గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అదనపు ఉపాధ్యాయులను కేటాయించి, పాఠశాల రూపురేఖలు మారుస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన ప్రతి పేద విద్యార్థి చదువుకు ఆటంకం కలగకుండా తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం, తద్వారా కుటుంబాలకు ఆర్థిక ఊరట లభిస్తోంది. గతంలోలా కాకుండా, 'మన బడి- మన భవిషత్తు ద్వారా పాఠశాలలు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఆధునిక హంగులు, రంగులు మౌలిక సదుపాయాలతో (పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డులు, ఫ్యాన్లు, లైట్లు) కళకళలాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓలు సూర్య ప్రకాష్, అరుణ్ కుమార్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు రాజుబాబు, ప్రసాదరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కొరవడిన విద్యా బోధన

## ఒకప్పుడు మండలంలోని అత్యుత్తమ మార్కులు సాధించిన పాఠశాల

## నేడు పదవ తరగతి ఫలితా లు 26 మంది ఫెయిల్

ఎలమంచిలి, మే 07, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని మండలం పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పట్టణంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ కొత్తపేట పాఠశాలకు ఒక ప్రత్యేకత ఉంటూ ఉండేది. ఇక్కడ విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యను బోధించే అధ్యాపకులు ఉండేవారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల మిగిలిన పాఠశాలల కంటే ఉత్తీర్ణత కూడా ఎక్కువగా వస్తూ ఉండేది. కానీ ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో సుమారు 26 మంది విద్యార్థులు పరీక్షల్లో విఫలమయ్యారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలకు 130 మంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో ముగ్గురు పరీక్షలకు హాజరు కాలేదు. పరీక్షలు రాసిన వారు 127 మంది విద్యార్థులు గాను 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 26 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. కొత్తపేట పాఠశాలకు ఒక ప్రత్యేకత అంటూ ఉండేది, పాఠశాల ఆవరణ కూడా విద్యార్థులకు అణువుగా ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై విద్యాబోధన సాగిస్తూ ఉండేవారు. కానీ ఈ సంవత్సరం విద్యార్థులు పరీక్షల్లో విఫలం అవ్వడానికి కారణం ప్రధానంగా కొంతమంది ఉపాధ్యాయులు సబ్జెక్టులు పూర్తిస్థాయిలో విద్యాబోధన జరగలేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వీరులో కొంత మంది ఆఫీసు రూములకే పరిమితం అవుతున్నారంటూ బహిరంగంగానే విద్యార్థి తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రాబోయే సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని పాఠశాలలో చదివే విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భూసమస్యల పరిష్కారానికే గ్రామ సందర్శన

మాకవరపాలెం మే 7 ప్రభాతవార్త



ప్రతి రైతు భూమికి సంబంధించి రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కారానికే గ్రామ సందర్శన కార్యక్రమమని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని శెట్టిపాలెం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఒక గ్రామం-ఒక నెల గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. మాకవరపాలెం ఇంచార్జ్ తాసిల్దార్ లోకారపు రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నర్సీపట్నం ఆర్డీఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక గ్రామం-ఒక నెల గ్రామ సందర్శన కార్యక్రమం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందన్నారు. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి రైతులకు అవసరమైన విధంగా రికార్డు సరి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శెట్టిపాలెం తాజా మాజీ సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రైతుల సమస్యలు చేస్తున్న ప్రతి రైతుకు ఎటువంటి భూ సమస్య ఉండకూడదు అన్న ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. అధికారులు గ్రామానికి నేరుగా వచ్చి మన సమస్యలు పరిష్కరించడం రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సమస్యల పరిష్కారానికి నేరుగా అధికారులను గ్రామానికి పంపించి తక్షణ పరిష్కారానికి కృషి చేయడం పట్ల రామునాయుడు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని, రెవెన్యూ పరమైన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాసిల్దార్ రామారావు, డిప్యూటీ తాసిల్దార్, గ్రామ రెవెన్యూ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి

అనకాపల్లి, మే 7, ప్రభాతవార్త



మన్యం వీరుడు, భారత స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా, అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఆయన త్యాగాలను స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి సమర్పించారు.?ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన ధీశాలి అల్లూరి అని, సాయుధ పోరాటం ద్వారానే స్వేచ్ఛ సాధ్యమని నమ్మిన మహనీయుడని కొనియాడారు. గిరిజనుల హక్కుల కోసం, వారిపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా మన్యం ప్రజలను ఏకం చేసిన తీరు అద్వితీయమని పేర్కొన్నారు. 1924 మే 7న ఆయన భౌతికంగా మనకు దూరమైనా, ఆయన చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు డీ.లక్ష్మి, సేనం రమేష్, పిల్లా రమేష్, బి.రామకృష్ణారావు, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, సురేంద్ర కుమార్, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అల్లూరికి నివాళులు అర్పించారు.



# ఘనంగా పైడితల్లమ్మ జాతర

ఎస్.రాయవరం, మే 7, ప్రభాతవార్త

మండలంలో ఉప్పరపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పైడితల్లమ్మ జాతర గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుండి భక్తులు ఆలయమునకు చేరుకుని మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. పురవీధుల్లో అమ్మవారి గరగలను ఊరేగించారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికల సాధికారత-మనందరి బాధ్యత



మాకవరపాలెం, మే 7, ప్రభాతవార్త

కౌమార దశలో ఉన్న కిశోర్ బాలికల సాధికారత మనందర బాధ్యత అని ఐసిడిఎస్ నర్సీపట్నం సిడిపిఓ రమణ అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని వజ్రగడలో కిషోర్ వికాస వేసవి సెలవుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. గిడుతూరు సెక్టార్ పరిధిలోని వజ్రగడలో జరిగిన కార్యక్రమానికి సిడిపిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని కౌమారదశ పిల్లలకు పలు సూచనలు ఇచ్చారు. కిషోర్ బాలికలు ఒకరికొకరు పరిచయం చేసుకోవడం లక్ష్యాలను, నిర్దేశించుకోవడం వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. 11 నుంచి 18 సంవత్సరాలలోపు వయస్సు గల బాల బాలికలు కౌమార దశగా భావించి, వారికి సరియైన అవగాహన కల్పించడం ద్వారా మంచి భవిష్యత్తుకు మార్గం దొరుకుతుందన్నారు. కౌమారదశ పిల్లలతో గ్రామస్థాయి సంఘాలు ఏర్పాటు చేసి వారిలో ఆత్మవిశ్వాసం, నైపుణ్యత, భవిష్యత్తు కార్యాచరణ పై అవగాహన కల్పించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, గిడుతూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, బాల,బాలికలు, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాళ్లపాలెంలో 100 డేస్ యాంటీ డ్రగ్ 0.2పై ర్యాలీ

## కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

కసింకోట, మే 7, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతా రామరాజు 102వ వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు నిర్వహించిన ర్యాలీ నేపథ్యంలో తాళ్లపాలెం గ్రామంలో "100 డేస్ యాంటీ డ్రగ్ 0.2" కార్యక్రమం కింద మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత తప్పుదోవ పట్టే ప్రమాదం ఉండటమే కాకుండా మానసిక స్థితి దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఎంతోమంది యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా ఇతరుల జీవితాలను కూడా దెబ్బతీస్తున్నారని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తి తన జీవితాన్ని సర్వనాశనం చేసుకోవడమే కాకుండా తన భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెట్టుకుంటున్నాడని వివరించారు. అదేవిధంగా మహిళల భద్రత, మహిళలపై జరిగే నేరాలు వాటి నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని సూచించారు. అలాగే ప్రజలు పోలీసు అత్యవసర సేవలు అవసరమైనప్పుడు శక్తి యాప్ వంటి అప్లికేషన్లను సద్వినియోగం చేసుకుని తక్షణ సహాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, సురేంద్ర మోహన్, బీజేపీ శ్రేణులు, స్థానిక ప్రజలు, కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, అదనపు ఎస్ఐ మణి కుమారి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొణతాల కృషితో సాగునీటి కాలువలకు మహర్దశ

## హర్షం వ్యక్తం చేసిన సాగునీటి సంఘాల అధ్యక్షులు



అనకాపల్లి మే 7, ప్రభాతవార్త

గత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న సాగునీటి కాలువల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పిస్తూ అందుకు అనుబంధంగా ఉన్న సాగునీటి కాలవల అభివృద్ధికి శ్రీకారం చుట్టి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నందుకు సాగునీటి సంఘాల అధ్యక్షులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్‌కు అభినందనలు తెలియజేశారు. గురువారం స్థానిక రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి సంఘాలు, కాలువలు గ్రోయిన్ల దుస్థితి. ఒక్క రూపాయి నిధులు కేటాయింపు కూడా లేకుండా గాలికొదిలేసారు అని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ భూమి ప్రతి ఎకరా భూమికి సాగునీరు అందాలనే సంకల్పంతో సాగునీటి సంఘాల అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు, రైతులతో క్షేత్రస్థాయిలో కాలువలను పరిశీలించి చర్చించారని అన్నారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకొని అనతి కాలంలోనే అధికారుల సాయంతో నిధులు తీసుకువచ్చి సాగునీటి కాలువలను అభివృద్ధి చేసి అపర భగీరథుడిగా ఎమ్మెల్యే కొణతాల నిలిచారని కొనియాడారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తే చక్కటి ఫలితాలు ఏ విధంగా వస్తాయో ఎమ్మెల్యే కొణతాల నిరూపించారని పేర్కొన్నారు. నీటి సంఘాల అధ్యక్షులు ఎల్లయ్య కాలువ అధ్యక్షులు బుద్ధ మహాలక్ష్మి నాయుడు, ఉర చెరువు అధ్యక్షులు మంత్రి కాసుల నాయుడు, చెర్లోపల్లి కాలవ అధ్యక్షులు బుద్ధ తాతారావు, నర్సాపురం డ్యాం అధ్యక్షులు ఉప్పులూరి అప్పలనాయుడు, పులి కాలవ అధ్యక్షులు పీల కొండయ్య నాయుడు, తుమ్మపాల ఛానల్ సిస్టం అధ్యక్షులు పీలా వెంకట సీతా రామరావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, ఎర్రి నాయుడు చెరువు అధ్యక్షులు రావి వెంకటరావు, నీటి సంఘాల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకి ముస్తాబు అవుతున్న అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహాలు

అనకాపల్లి,మే 7,ప్రభాతవార్త



నెల్లూరు జిల్లాలో ఈనెల 28, 29, 30 తేదీలలో సుమారు 5 లక్షల మంది కార్యకర్తలతో జరగబోవు మహానాడు సందర్భంగా ముస్తాబు అవుతున్న ఎన్టీఆర్ విగ్రహాలను తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ గురువారం పరిశీలించారు. దీనిలో భాగంగా రింగ్ రోడ్డు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాన్ని, ఎన్టీఆర్ స్టేడియం వద్దగల ఎన్టీఆర్ విగ్రహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో కార్యకర్తలందరూ వారి వారి గ్రామాలలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను శుభ్రం చేసి, పూర్వ వైభవం వచ్చేలాగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విగ్రహాలు ఉండేటట్లుగా ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడం జరిగిందని దానికి అనుగుణంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే రింగ్ రోడ్డు వద్ద గల కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పెయింట్లు వేసి అందంగా తీర్చిదిద్ది ప్రజల సందర్శనార్థం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. మే 28వ తేదీన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు. కార్యకర్తలు, నాయకుల సమక్షంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సందర్శన



ఎలమంచిలి, మే 07, ప్రభాతవార్త

మండలంలోని కృష్ణాపురం, రుక్మిణి పురం గ్రామాలలో సచివాలయాలు వద్ద ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఒక గ్రామం-ఒక నెల-గ్రామ సందర్శన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మనోరమ, అసిస్టెంట్ డైరెక్టర్, తహశీల్దార్ వరహాల రావు,ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మనోరమ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఒక నెల-ఒక గ్రామం-సందర్శన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామాలలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజల వద్దకు తీసుకువచ్చిందని గ్రామాలలో ప్రజలు రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై 70 దరఖాస్తులు అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్యాసినాయుడు, రెవెన్యూ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...

# ఒక గ్రామం... ఒక మండలం గ్రామసభ

గొలుగొండ మే 7, ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన ఒక గ్రామం... ఒక మండలం కార్యక్రమంలో భాగంగా గ్రామ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లపు నాగన్న దొరపాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తహసిల్దార్ కాకర నూకరాజు మాట్లాడుతూ ప్రవేశపెట్టిన ఒక మండలం - ఒక గ్రామం - నాలుగు సార్లు సందర్శన భూ సంబంధిత, త్రాగునీరు, సాగునీరు పలు రకాల సమస్యల పరిస్కారం కొరకు గ్రామ సభ నిర్వహించినట్లు తెలిపారు. సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలతో పాటు భూ సమస్యలు తాగునీరు ఇతర ఏ సమస్య ఉన్నా తెలియజేసుకోవచ్చని వివరించారు. గ్రామ సభ డిటి చైనులు, రీసర్వే డిటీ కొండబాబు, పంచాయతీ రాజ్ ఏఈ, ఇరిగేషన్, ఏఇ, పోలీస్, వీఆర్వోలు, గ్రామం సర్వేయర్ సంయు ఏర్పాటు చేశారు. రైతులు, స్థానిక ప్రజలు హాజరై పలు సమస్యలపై దరఖాస్తులను అందజేశారు. అలాగే ఈ కార్యక్రమం ప్రతి నెల నాలుగవ గురువారం నిర్వహిస్తామని తహసిల్దార్ అన్నారు.




## అల్లూరి నడయాడిన ప్రాంతాలను...

# జాతీయ స్మృతి కేంద్రాలుగా తీర్చిదిద్దాలి



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎస్ మాధవ్

గొలుగొండ మే 7, ప్రభాతవార్త

అల్లూరి నడిగాడిన ప్రాంతాలను జాతీయ స్మృతి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివియస్ మాధవ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా మంప, రాజేంద్రపాలెం కృష్ణదేవి పేట అల్లూరు పార్కులను ఆయన సందర్శించారు. కృష్ణా దేవి పేటలో అల్లూరి సమాధులకు నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అల్లూరి నడిగాడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అల్లూరి పోరాటం దేశంలో నిలిచిందని అంతటి మహావీరుని స్మరిస్తూ ఆ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే మరింత స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. అల్లూరు పార్కు అభివృద్ధి చెందిన విధంగా మంప, రాజేంద్రపాలెం, నర్సీపట్నంలో ఉన్న బ్రిటిష్ సమాధులను కూడా అభివృద్ధి చేయాలన్నారు. అల్లూరి స్మృతి వనంగా తీర్చిదిద్దితే ఆయన స్ఫూర్తి హాజరమరంగా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుసంధానం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతాలను ఆధునికరించి గిరిజన ప్రాంతానికి తలమానికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆయన వెంట బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, పాడేరు ఏఎంసీ చైర్మన్ మంగ తల్లితోపాటు జిల్లా నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులు కార్యకర్తలు, స్థానిక మండలాల నాయకులు, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## రామారాయుడుపాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు

ఎలమంచిలి, మే 07, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను నమోదు కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని రామారాయుడుపాలెం గ్రామంలో గురువారం విద్యాశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్న వసతులను విద్యార్థి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వీటిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని ప్రత్యేక విద్యా బోధనతో పాటు విద్యార్థులకు అనుగుణంగా పాఠాలను బోధించే విధంగా ఉపాధ్యాయులు శిక్షణతో కలిగి ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ఈ సంవత్సరం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులే అత్యధిక మార్కులు సాధించారని దీనికి ఇదే ఉదాహరణని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సూర్యప్రకాష్, అరుణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేగుపాలెం జంక్షన్ వద్ద స్టాప్ అండ్ ఫేస్ వాష్ కార్యక్రమంలో నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సే రామకృష్ణ



ఎలమంచిలి, మే 07, ప్రభాతవార్త

పరవాడ సబ్ డివిజన్ పరిధిలోని రాత్రి సమయంలో గస్తీ నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారి రేగుపాలెం జంక్షన్ నందు స్టాప్ అండ్ ఫేస్ వాష్ ప్రోగ్రాం నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో సుమారు 60 వాహనాలు, లారీలు, బస్సులు, కార్లు ఆపి వాహనాల డ్రైవర్లను ముఖం కడిగించి వారితో జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు క్రమం తప్పకుండా ఫేస్ వాష్ చేసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి: భారీగా తరలివచ్చిన ప్రముఖులు

బుచ్చయ్యపేట మే 7 ప్రభాతవార్త




మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతా రామరాజు వర్ధంతి సందర్భంగా రాజాం కింద జంక్షన్‌లో ఆకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, యువత, స్థానికులు ఘనంగా నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానేత అల్లూరి అని పేర్కొంటూ, ఆయన పోరాట చరిత్ర భారతదేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోయిందన్నారు. అల్లూరి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, దేశభక్తి భావన ప్రతి ఒక్కరిలో పెంపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డాది మాజీ వైస్ సర్పంచ్ సయ్యపు రెడ్డి శ్రీను, ఆర్.భీమవరం టీడీపీ సీనియర్ నాయకుడు ఎలంకాయల అప్పలనాయుడు, మాజీ సర్పంచులు పల్లా చిన్న, ఎండపల్లి సత్యారావు, కార్మిక సంఘ నాయకులు మరిసా నాగ అప్పారావు, స్థానిక టీడీపీ యువ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై అల్లూరికి ఘన నివాళులు అర్పించారు.

# కొండకర్లలో 'ఫోర్ విజిట్స్' కార్యక్రమానికి ప్రజల స్పందన



అచ్చుతాపురం, మే 7, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి, వివాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తహశీల్దార్ బి.బి. శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి మొత్తం ఏడు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిలో నాలుగు రెవెన్యూ శాఖకు, మూడు పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన సమస్యలుగా గుర్తించామని చెప్పారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మే 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు, మైక్ ప్రకటనలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. అప్పుడే అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే అవకాశముంటుందని స్పష్టం చేశారు. భూమి కొలతలు, సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు తదితర రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించి గ్రామాలను గ్రీవెన్స్ రహితంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక నెలలో నాలుగు విడతలుగా గ్రామాలను సందర్శించి సమస్యలను నమోదు చేసి, పరిశీలించి, నెల రోజుల వ్యవధిలో పరిష్కారం అందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొని సమన్వయంతో పనిచేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మండల స్థాయి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు అధికారుల నివాళి

విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా అల్లూరి చేసిన త్యాగాలు, గిరిజనుల హక్కుల కోసం చేసిన పోరాటం, దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. టూరిజం అధికారి మాధవి, సెట్విస్ సీఈవో రమ్య, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి

### -పార్లమెంట్‌లో విగ్రహం ప్రతిష్టించాలని డిమాండ్



**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గంలో 39వ వార్డులో గురువారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీఎం జహీర్ అహ్మద్ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో మహోన్నత విప్లవ వీరుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే, ఇప్పటివరకు పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహం ప్రతిష్టించకపోవడం బాధాకరమని, వచ్చే ఏడాది అల్లూరి జయంతి నాటికి పార్లమెంట్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లక్ష్యంతో ఉద్యమం కొనసాగిస్తున్నామని తెలిపారు. సంస్థ అధ్యక్షులు అప్పారావు, సభ్యులు సోంబాబు, సత్తి బాబు, సత్యనారాయణ, మహిళా సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి, సుజాత, రత్న, భవాని పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా 'అల్లూరి' వర్ధంతి వేడుకలు

**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.ఎం. సత్యవేణి పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్.ఎస్. వర్మ, వి. నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ పి.వి. సత్యనారాయణ రాజు, వ్యయ పరిశీలకులు సి. వాసుదేవ రెడ్డి, జోనల్ కమిషనర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, త్యాగనిరతి భారత యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ బి. అరుణకుమారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. పద్మజ, పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం విద్యార్థుల భవిష్యత్తుకు టీడీపీ ప్రభుత్వం భరోసా

### 'తాలిం ఏ హునర్'తో కార్పొరేట్ విద్య ఉచితం : టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ నజీర్

**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ నజీర్ వివరించారు. గురువారం రామనగర్ లో వున్న విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలతో పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారని చెప్పారు. ఆ ప్రకటనల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఫొటోలు లేకుండా విద్యార్థులకే ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయకుల ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని, ప్రస్తుతం మాత్రం విద్యార్థుల ప్రతిభను ముందుకు తీసుకొస్తున్నారని వ్యాఖ్యానించారు. ముస్లిం విద్యార్థుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో "తాలిం ఏ హునర్" పేరుతో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 250 మంది ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత విద్య అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే పదో తరగతిలో 450కు పైగా మార్కులు సాధించిన ముస్లిం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారంతో వక్ఫ్ బోర్డు గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి కార్యక్రమం చేపడుతోందని, దీని ద్వారా ముస్లిం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ చిన్న రెహమాన్, అబ్దుల్ అనీఫ్, షేక్ కాలేషా, షేక్ రహితల్లా, మహమ్మద్ గౌస్, షేక్ యాసిన్ బాబా, సుభాన్, ఎస్.కె. రఫీ, అబ్దుల్ సలీమా తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తుంగలాంలో ఆధ్యాత్మిక వెల్లువ.. వైభవంగా పుష్కర పట్టాభిషేక మహోత్సవాలు

### 108 రోజుల్లోనే రామాలయ పునర్నిర్మాణం -స్వామివారిని దర్శించుకున్న శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి -ముగింపు వేడుకలకు విచ్చేయనున్న చిన్న జీయర్ స్వామి

**గాజువాక మే 07,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు తుంగలాం గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ విజయ రాఘవస్వామి వారి పుష్కర పట్టాభిషేక కుంభ మేళా మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి నేతృత్వంలో గ్రామస్తులు, యువజన సేవా సంఘం సభ్యులు ఐక్యంగా తలపెట్టిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

### 108 రోజుల్లోనే ఆలయ పునర్నిర్మాణం

శిథిలావస్థకు చేరిన పురాతన రామాలయాన్ని కేవలం 108 రోజుల్లోనే పునర్నిర్మించి, వేడుకలకు సిద్ధం చేయడం విశేషం. తొలిరోజు పూజల్లో భాగంగా శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ గ్రామస్తుల సంకల్పం, భక్తి వల్లనే ఇంత తక్కువ సమయంలో ఆలయ నిర్మాణం సాధ్యమైందని కొనియాడారు. ఈ నెల 13న జరిగే ముగింపు వేడుకలకు శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు విచ్చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేశారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో తుంగలాం ఆధ్యాత్మిక ధామంగా మారింది.

## గాజువాకలో అల్లూరి స్ఫూర్తి యాత్రకు ఘనస్వాగతం



**గాజువాక, మే 07,ప్రభాతవార్త**

మన్యం వీరుడు విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన 'అల్లూరి స్ఫూర్తి యాత్ర' గాజువాకలో వైభవంగా సాగింది. విశాఖ బీచ్ రోడ్డులో ప్రారంభమైన ఈ యాత్రకు గాజువాక, లంకెలపాలెం జంక్షన్లలో పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. నియోజకవర్గ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు, మండల అధ్యక్షులు పిల్లా సతీష్ నేతృత్వంలో మహిళలు హారతులు ఇచ్చి, పండితుల ఆశీర్వచనాలతో మాధవ్‌కు స్వాగతం పలికారు. దాదాపు 200 కార్లు, 1000 బైక్‌లతో సాగిన ఈ భారీ ర్యాలీ నర్సీపట్నం వరకు కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరశు రామరాజు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం : కాండ్రేగుల సత్య ఆంజనేయ

**గాజువాక,మే 07,ప్రభాతవార్త**



స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ వారిని గడగడలాడించిన విప్లవ వీర కిషోరం అల్లూరి సీతారామరాజు అని పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి కాండ్రే గుల సత్య ఆంజనేయ కొని యాడారు. అల్లూరి వర్ధంతిని పురస్కరించుకుని అల్లూరి సీతా రామరాజు కాలనీలోని ఆయన విగ్రహానికి పశ్చిమ నియోజక వర్గ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్య ఆంజనేయ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి సేవలు మరువలేనివని, ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అల్లూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలన్నారు. సిపిఐ నాయకులు ఎన్.వి.వి వినోద్, వై.కనకేశ్వరరావు, టి.కామేశ్వరరావు, బి.వెంకట్, రామకృష్ణ, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**గాజువాక, మే 07,ప్రభాతవార్త**

జీవీఎంసీ 66వ వార్డుకు చెందిన శివశంకర్ అనే వ్యక్తి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండటంతో, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మానవత్వంతో స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ 1,50,000 చెక్కును బాధితుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా 66వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గోమాడా వాసు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ తమ కుటుంబానికి ఆర్థిక ఊరటనిచ్చిన ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

## మంపలో అల్లూరికి భాజపా నివాళి

**గాజువాక,మే 07,ప్రభాతవార్త**



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన నడయాడిన నేల 'మంప'లోని స్మారక స్థూపాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ బృందం సందర్శించింది. అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. 1924 మే 7న మంప చెరువు వద్దే ఆయన అమరుడయ్యారని గుర్తుచేశారు. గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ.. మహనీయుడు నడయాడిన నేలను సందర్శించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా పుట్టినరోజున 'మెగా' రక్తదాన శిబిరం

### 200 యూనిట్ల సేకరణే లక్ష్యం: ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ -శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు -అదే రోజున అసోసియేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం



**గాజువాక, మే 07,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ బి–బ్లాక్‌లో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పాత గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం రక్తదాన శిబిరం వాల్‌పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకారావు మాట్లాడుతూ.. వేసవి కాలంలో తలెత్తే రక్త నిల్వల కొరతను దృష్టిలో ఉంచుకుని, సుమారు 200 యూనిట్ల రక్తాన్ని సేకరించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరూ స్వచ్ఛందంగా ఈ రక్తదానంలో పాల్గొంటారని వెల్లడించారు. అలాగే, ఇదే శుభసందర్భంగా అసోసియేషన్ నూతనంగా నిర్మించుకున్న కార్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. వెల్డింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ద్వారా వేలాది మంది యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, అటువంటి యువతకు అండగా ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటామని కనకారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి చట్టి వెంకటరమణతో పాటు సభ్యులు ఎస్. పరదేశి, బొండా అచ్చిబాబు, ఎల్‌జి శ్రీహరి, ఎన్. రమణ, పాపారావు, సిహెచ్ ప్రసాద్, అంజి, మురళి, బాలు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మోరు తల్లి ఆలయానికి మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి భారీ విరాళం

**గాజువాక, మే 07,ప్రభాతవార్త**



జీవీఎంసీ 64వ వార్డు గంగవరం గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ పెద్ద అమ్మోరు తల్లి ఆలయ పునర్నిర్మాణానికి మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి అండగా నిలిచారు. గురువారం అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఆలయ నిర్మాణ నిధి కోసం రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిస్వార్థ నాయకుడిగా పేరున్న గోవిందరెడ్డి తన వంతుగా ఈ భారీ విరాళాన్ని అందజేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, సీనియర్ నాయకులు గంధం వెంకట రావు, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో దల్లి గోవిందరెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చోడిపిల్లి ముసలయ్య, గోవింద్, కదిరి సత్య, యరబాల అప్పలరాజు, నూకరాజు కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి



**గాజువాక,మే 07, ప్రభాతవార్త**

విప్లవ స్వరం, స్వాతంత్ర సమరయోధుడు, మన్యం ముద్దుబిడ్డ విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి వేడుకలు కూర్మన్నపాలెంలో గురువారం ఘనంగా జరిగాయి. జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీపురం కాలనీలోని అల్లూరి పార్కులో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీరుడు అల్లూరి అని కొనియాడారు. గిరిజనుల ఆత్మగౌరవం కోసం, వారికి విద్యా వైద్యం అందేలా ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. అల్లూరి చూపిన ధైర్యసాహసాల బాటలో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్రడ వెంకటరమణ, ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, సబ్బవరపు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్యాగరాజ స్వామి 259 జయంతి



**మద్దిలపాలెం, మే 7 ప్రభాతవార్త**

కళాభారతిలో త్యాగరాజ స్వామి 259 జయంతి ఉత్సవం ఆలుగడ్డ శ్రోతలతో అత్యంత వైభవంగా గురువారం ప్రారంభమైంది. ముందుగా ట్రస్ట్ అధ్యక్షుడు మంతెన సత్యనారాయణ రాజు కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ రాంబాబు నాదస్వర విద్వాన్సులు అప్పన్న, వీణ విద్వాంసులు పద్మ రవిశంకర్, డాక్టర్ బి కే డి ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వేదికపై కొలువైయున్న శ్రీరామ పరివారానికి మంత్రపుష్పం హారతి ఇచ్చి రామ అనుజ్ఞతో నేటి కచేరీలు ఈ ప్రారంభించారు. ముందుగా ఏడు నాదస్వరాలు,నాలుగు డోళ్లు కలిపి బృందంగా మంగళకరంగా మంగళవాద్యాలతో త్యాగరాజ స్వామి వారి జయంతోత్సవం ప్రారంభమైంది. వారు వాయించిన అరగంటలో గణపతి, సంగీత జ్ఞానము శోభిల్లు సప్తస్వర, ఎంత ముద్దో ఎంత సొగసు కీర్తనలు వాయించి అలరించారు. అనంతరం 29 వీణలతో గంటసేపు చక్కటి కీర్తనలు వాయించి శ్రోతల హర్షధ్వానాలను పొందారు.ఆ తర్వాత 21 మంది వేణు గానం చేశారు. ఆ తర్వాత 30 వైలన్ తో కచేరీలో నభూతో న భవిష్యతి అని చాలా వైభవంగా జరిగింది కచేరి. చివరగా ఎనిమిది నుంచి తొమ్మిది వరకు స్టేజి నిండుగా రమా రమీ 125 మంది బృంద గానం చేసి నేటి ఉత్సవాలను అత్యంత అద్భుతమైన ముగింపు చేశారు. ఇందులో ఉత్తమ విద్వాంసులు వారి శిషలు, ప్రశిష్యులు, ప్రశిష్యులు 8 ఏళ్ల నుంచి 80 ఎల్లవాళ్లు పాల్గొనడం విశేషం. తర్వాత అర్చక స్వాములు శ్రీరాములవారికి మంత్రపుష్పం మంగళహారతి అలాగే ఆంజనేయస్వామికి 108 వడల మాల సమర్పించడం జరిగింది. 700 మందికి పైగా వచ్చిన శ్రోతలు అందరికీ భోజన రూపేనా నాలుగు ప్రసాదాలు వితరణ చేసి అందరూ భుజించి సంతృప్తిగా వెళ్లారు. కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్ "సంగీత కళాభారతి" బిరుదు జనవరిలో ఇవ్వడం జరుగుతున్నదని 2027 కు గాను మండ సుధారాణి గారికి ఈ సంగీత కళాభారతి బిరుదు ప్రధానోత్సవం జనవరి 27 న జరుగుతుందని తెలియజేశారు. ఈ మంచి శుభవార్త విన్న శ్రోతలందరూ హర్షధానాలతో త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ వారిని అభినందనలు తెలియజేసేరు అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారు.

## గెడ్డల ప్రక్షాళన చేపట్టాలి.. జోనల్ కమిషనర్‌కు వినతి

**గాజువాక, మే 07,ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని ప్రధాన గెడ్డలను తక్షణమే శుభ్రం చేయించి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని 76వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ కోరారు. గురువారం నాడు ఆయన ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు గాజువాక జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నారాయణ మాట్లాడుతూ.. గాజువాక నుండి పోర్టు వరకు ప్రవహించే ప్రధాన కాలువలో (గెడ్డ) నిబంధనలకు విరుద్ధంగా కోడి వ్యర్థాలను పారబోస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యర్థాలను గద్దలు, కాకులు ఇళ్లపైకి, రోడ్లపైకి తీసుకువస్తుండటంతో విపరీతమైన దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గెడ్డలను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయించడంతో పాటు, బహిరంగంగా వ్యర్థాలు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను డిమాండ్ చేశారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వి.వి.ఎన్. మూర్తి, ఎండా కృష్ణ, పల్లం గోపి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యలపై డిఇఓకి వినతి



**ఆనందపురం, మే 7, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ కుమార్ ను గురువారం కలిసి ఉపాధ్యాయ సమస్యల పై వినతి పత్రం అందచేశారు. 2008 డీఎస్సీ టీచర్ల సీనియారిటీ విషయంలో న్యాయం చేయాలని, అలాగే టి.ఐ.ఎస్‌లో డేట్ ఆఫ్ జాయినింగ్లు పూర్తిగా పరిశీలించి అవసరమైతే సవరించాలని, బదిలీ ఉపాధ్యాయులు ఇంకా ఎవరైనా రిలీవ్ కాకుండా ఉంటే వారిని రిలీవ్ చేసి బదిలీ అయినా ప్లేస్ కు పంపించాలని కోరారు. సర్వీస్ రిజిస్టర్లు సరి చూసి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం లో కూడా ఏమైనా లోపాలుంటే సవరిస్తామని డీఈఓ హామీ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్, ఉపాధ్యక్షుడు ఆల్తి శ్రీను 2008 డీఎస్సీ అభ్యర్థులు వి.గణేష్ ,ఏ.బంగారు రాజు పాల్గొన్నారు.

## బ్రిటీష్ పాలకుల గుండెల్లో నిదురపోయిన విప్లవ వీరుడు అల్లూరి

### విశ్వకవి రవీంద్రుని సేవలు చిరస్మరణీయం-ఘనంగా వర్ధంతి, జయంతి వేడుకలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక, మే 07,ప్రభాతవార్త**



బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాష్టీకాలను ఎదిరించి, మన్యం గడ్డపై విప్లవ జెండా ఎగురవేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు పేర్కొన్నారు. గురువారం పాత గాజువాకలోని పార్టీ కార్యాలయం లో అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 165వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పల్లా శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను చూసి చలించిన అల్లూరి, వారిని ఏకం చేసి విల్లు పట్టి స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనత అల్లూరిదేనన్నారు. ఆయన నిస్వార్థ దేశసేవను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. అలాగే, నోబెల్ బహుమతి గ్రహీత, జాతీయ గీత సృష్టికర్త రవీంద్రనాథ్ ఠాగూర్ గురించి ప్రస్తావిస్తూ.. 36 భాషల్లో సాహిత్యాన్ని సృష్టించిన ఆయన విశ్వకవిగా ఎనలేని కీర్తిని గడించారని చెప్పారు. దేశం పట్ల ఆయనకు ఉన్న మమకారం, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమ సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్,మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, పార్టీ సీనియర్ నాయకులు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగస్వామ్యమైన విశాఖ జిల్లా అధికారులు



**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త**

రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులోని కాన్ఫరెన్స్ హాలులో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గురువారం నిర్వహించిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు (గురువారం) సమా వేశంలో విశాఖపట్నం జిల్లా అధికారులు భాగస్వామ్యమయ్యారు. కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చ్యువల్ గా పాల్గొన్న అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను నమోదు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనలో పారదర్శకత, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం, రెవెన్యూ, సంక్షేమ కార్యక్రమాల పురోగతి అంశాలపై వివరాలను రాసుకున్నారు.

## అపోలోలో అరుదైన శస్త్ర చికిత్స

### తెగిపడిన అరచేయి అమరిక

**ఆరిలోవ, మే 7, ప్రభాతవార్త**



కొబ్బరికాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు చేయి తెగిపోవడంతో ఒక యువకుడి మణికట్టు పూర్తిగా తెగిపోయింది. దీంతో అతన్ని కీలక సమయంలో అపోలో ఆసుపత్రికి తీసుకు రావడంతో సకాలంలో జోక్యం చేసుకొని విజయవంతంగా కాపాడి గలిగారు అపోలో వైద్య నిపుణులు డాక్టర్ పి ఆర్ కె ప్రసాద్, డాక్టర్ అల్లు భవ్య శ్రీ లతో కూడిన మైక్రో సర్జికల్ బృందం ఈ శాస్త్ర చికిత్సలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సుదీర్ఘ శస్త్ర చికిత్సలో ఎముకలను కచ్చితంగా స్థిరీకరించడం, ధమనులు, సిరలు, నరాలలో జాగ్రత్తగా మరమ్మత్తు చేయడం ద్వారా తెగిపోయిన చేతికి రక్త ప్రసరణను పునరుద్ధరించారు. అనంతరం రోగిని ఐసీయూలో పర్యవేక్షించి అక్కడ రక్త ప్రసరణ పునరుద్ధరణ, అతి స్వల్ప కదలికతో సహా జీవశక్తికి సంబంధించిన తొలి సంకేతాలు గమనించబడ్డాయి. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉంది తిరిగి అమర్చిన చేయి ఆశాజనకంగా కోరుకుంటుంది అని అపోలో హాస్పిటల్స్ సీ ఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందిస్తే మనికట్టుకు, ఇతర విడిపడిన శరీర అవయవాలను విజయవంతంగా తిరిగి అతికించవచ్చని వైద్యులు నొక్కి చెప్పారు. అంతేకాకుండా ఈ విధమైన సందర్భాలలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ గాయపడిన భాగాన్ని శుభ్రమైన గుడ్డను చుట్టి నీరు చొరబడని కవర్లో ఉంచి నేరుగా మంచు తగలకుండా చల్లని వాతావరణంలో భద్రపరచడం చాలా కీలకమని తెలిపారు.

## మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త:**

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. అక్బర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీలతో పాటు మైనార్టీయేతర విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు 75 శాతం సీట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు మే 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. గురుకులాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఐఐటీ–జేఈఈ, నీట్, ఈఏంసెట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు సమీప మైనార్టీ సంక్షేమ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

vsp11:vsp11.qxd 07-05-2026 21:30 Page 1






## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి



పాడేరు, మే 7, ప్రభాతవార్త: మన్యం వీరుడు బ్రిటిష్ గుం డెల్లో సింహ స్వప్నం అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరిం చుకొని అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతలో పాడేరు పంచాయతీలో పి. గొందూరు, కొత్త పాడేరు గ్రామాల్లో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజుని స్మరిస్తూ ఈరోజు పేద గిరిజనులకి అన్యాయం జరగకుండా ఆనాడు ప్రతి ఒక్కరిలో చైతన్యం నింపుతూ గ్రామ అభివృద్ధి, విద్యా, ప్రతి ఒక్క గిరిజ నులకు సమాన హక్కులు ఉండాలని మన గిరిజన నాయకులను కొంతమందితో దండయాత్ర చేసి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్ర లేకుండా చేసినటువంటి ఏకైక విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద వర్తన లక్ష్మణ్, బీసీ సెల్ రామ కృష్ణ, గొల్లూరి చిన్నయ్య, రామచంద్రరావు, వర్తన జానకరావు, రఘునాథ్, గంగమ్మ, జి.చంద్రమ్మ,,గడ్డి కాంతమ్మ, వంతల పద్మ, వర్తన రాజేశ్వరి గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో..



పాడేరు,మే 7, ప్రభాతవార్త: మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని ఈరోజు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక ఐటీడీఏ కార్యా లయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ అల్లూరి చేసిన త్యాగాలను స్మరిం చుకున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, అలుపెరుగని పోరాటం చేసిన ధీశాలి అల్లూరి అని కొనియాడారు. "అల్లూరి సీతారా మరాజు ఆశయ సాధనలో భాగంగా మన్యం ప్రాంత అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమా నికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలిని తెలిపారు. ఐటీడీఏ ఏపీఓ (పివిటీజి) ఏం.వెంకటేశ్వరరావు, పరిపాలన అధికారి హేమలత, కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జోన్ 2 సమస్యపై గవర్నర్‌కు వినతి



పాడేరు, మే7, ప్రభాతవార్త: సీతారామరాజు జిల్లా ఆదివాసీ టీడీపీ సీనియర్ రాజకీయ నాయకులు బొర్రా నాగరాజు గురువారం విజయవాడలో నిర్వహించిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ రాష్ట్ర స్థాయి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఈ సందర్భంగా గవర్నర్ నజీర్‌ను బొర్రా నాగరాజు మర్యాదపూ ర్వకంగా కలసి అల్లూరి సీతారామ రాజు జిల్లాలో నెలకొన్న జోన్-2 సమస్యపై వినతిపత్రాన్ని సమర్పించారు. అల్లూరి జిల్లాను జోన్1లోనే కొనసా గించాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేసినట్టు నాగరాజు పేర్కొన్నారు. జిల్లా ప్రజల సమస్యలను ఉన్నత స్థాయిలో గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లిన బొర్రా నాగరాజుకి, ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ అల్లూరి సీతారామరాజు జిల్లా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## అల్లూరికి ఘన నివాళి అర్పించిన జేసీ



పాడేరు,మే7, ప్రభాతవార్త: స్వాతం త్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గల అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. దేశం కోసం, గిరిజనుల హక్కుల కోసం, పరాయి పాలనపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా యువత బాగా చదువుకొని, దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి(ఏ ఎఫ్ సి ఎంవీఎస్ లోకేశ్వరరావు మాట్లాడుతూ తెల్లదొరల బానిసత్వం తెరల నుండి వీడేందుకు విల్లును పట్టి దేశం కోసం, హక్కుల కోసం పోరాడిన మహా నాయకుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈరోజు ఆయనను స్మృతించుకోవడం బాధాకరమైనప్పటికీ అలాంటి పోరాటయోధుడిని మనమంతా ఒకసారి స్మరించుకోవాలన్నారు. కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంతరావు, పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దీనబంధు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి



డుంబ్రిగూడ, మే 7 ప్రభాతవార్త: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అరకు పార్లమెంట్ టిఎ న్టియుసి ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి శనివారం అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బానిస త్వపు సంకెళ్ల విముక్తికి అల్లూరి చేసిన పోరాటాన్ని ఆయన గుర్తుచేసి కొనియాడారు. కార్యక్రమంలో అల్లూరి యూత్ అధ్యక్ష కార్యదర్శులు కే. సూర్యప్రకాష్, ఎం. నవసూర్య, యూత్ సామ్ మూర్తి సురేంద్ర, అరుణ్ రాజ్ అభి వెంకట్ ఫ్రాన్సిస్ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నెలకో గ్రామం : తహసీల్దార్



డుంబ్రిగుడ, మే 7, ప్రభాతవార్త : గిరిజనులకు పరిపాలన చేరువ చేయడమే లక్ష్యంగా రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికే ఒక నెలఒక గ్రామం కార్యక్రమ ప్రధాన లక్ష్యమని స్థానిక తహసీల్దార్ త్రివేణి చెప్పారు. మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలో ఒక నెలఒక గ్రామం ఆరు సందర్శనల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన రైతులు భూ సమస్యలను రెవెన్యూ అధికారులకు గ్రామసభలో నేరుగా సమర్పించాలన్నారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నెల రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ రాము, నాయకులు చిరంజీవి, బొంజుబాబు, మాలిక్, గిరిజనులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల రక్షణకు యువత ఉద్యమంలోకి రావాలి



పాడేరు,మే7, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగా గిరిజనులను సమీకరించి, అమరవీరుడైన చరిత్రాత్మక ఉద్యమం ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి మార్గదర్శకంగా నిలుస్తోందని పి. అప్పల నరస అన్నారు.అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతి సందర్భంగా పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీ యువత ముందుకు రావాలి. గిరిజన భూములు, అడవులు, వన్యప్రాణులు, సహజ వనరులు కాపాడటం కోసం, గిరిజనుల హక్కులు, సంస్క ృతి, సంప్రదాయాలను రక్షించడం కోసం యువత ఉద్యమంలోకి రావాలి. అల్లూరి ఉద్యమం వలసవాద శక్తులకు వ్యతిరేకంగా జరిగినట్లే, నేటి కార్పొరేట్ దోపిడీ, ప్రభుత్వ అనాసక్తి, భూకబ్జాలకు వ్యతిరేకంగా మన ఉద్యమం కొనసాగుతోంది" అని పి. అప్పల నరస స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. ధర్మన్న పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు కె. నర్సయ్య, బుజ్జిబాబు,వీ. దాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అల్లూరి కలెక్టర్ నిశాంతి



పాడేరు,మే7, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎచంద్రబాబు నాయుడు అధ్యక్షతన విజయవాడలో నిర్వహిస్తున్న కలెక్టర్స్ కాన్ఫరెన్స్లో మొదటి రోజు సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## జిల్లాలో ఇంటింటికీ రక్షిత నీరు : జాయింట్ కలెక్టర్




(పాడేరు, మే 7 , ప్రభాతవార్త : జిల్లాలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా ఖిజల్ జీవన్ మిషన్ఖి పనులను వేగవంతం చేసి 2028 నాటికి ఖిహర్ ఘర్ జల్ఖి లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా నీరు మరియు పారిశుధ్య మిషన్ (దీజూళీలీ) కమిటీ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పనుల వేగవంతం చేయాలని,పెండింగ్‌లో ఉన్న మంచినీటి పథకాల పనులను తక్షణమే పూర్తి చేయాలని, పనుల పురోగతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించి జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యాన్ని వినియోగంలో తీసుకురావాలని, అంగన్వాడి సెంటర్‌లో ఉన్న మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. విద్యుత్ శాఖ మంచినీటి పథకాలకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు, అందుకు కావలసిన డిమాండ్ అప్రూవల్స్ ఎటువంటి ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన పైపులైన్ల నిర్మాణం కోసం రోడ్ కటింగ్ అనుమతులు త్వరగా ఇస్తూనే, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణ చేపట్టాలని వాటికోసం సకల సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతాల్లో చేపట్టే పనులకు ముందస్తుగానే క్లియరెన్స్ పొందాలని, ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే అందుకు సంబంధించిన అధికారులకు తెలియజేసి వాటిపై క్లియరెన్స్ తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఎం.పి.డి.ఓలు, పంచాయతీ అధికారులు స్వచ్ఛ భారత్ మిషన్ కింద సామాజిక మరుగుదొడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నిర్వహణ, పర్యవేక్షణ, గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వహణ కోసం హ్యాండ్ పంప్ మెకానిక్‌లు, ఆపరేటర్లను అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయి పురోగతిపై జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా మిగిలిపోయి ఉన్న వాటిపై క్రొత్త ప్రతిపాదనలను మండల అధికారుల ద్వారా సంబంధిత శాఖలకు నివేదికలను పంపించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, విద్యుత్, అటవీ, రహదారులు, భవనాల శాఖ అధికారులు, అన్ని మండలాల ఎం.పి.డి.ఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరి స్మారక మందిరాల అభివృద్ధికి భీజం వేసింది తామే..

### అల్లూరి వర్ధంతిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



కొయ్యూరు, మే 7 ప్రభాతవార్త : ఏజెన్సీలోని మంప, రాజేం ద్రపాలెం తోపాటు కృష్ణదేవిపేట లోని అల్లూరిస్ భారత మందిరా ల అభివృద్ధికి తొలి బీజం వేసింది తామేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని మంప రాజేంద్రపా లెం అల్లూరి స్మారక ప్రదేశాలను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సందర్శించి నివాళుల ర్పించారు. అల్లూరి పట్టుబడిన చెరువులో పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజేంద్రపాలెం స్మారక ప్రదేశంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ 2010లో పార్కు దయనియస్థితిని చూసి చలించి పార్కు అభివృద్ధికి పలువురి దాతల సహాయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తమ విజ్ఞప్తితో స్పందించిన ఎంపీ సురేష్ ప్రభు పార్కుల అభివృద్ధికి రూ.కోటి కేటాయించగా రాజేంద్రపాలెం మంప స్మారక ప్రదేశాలను చెరో 50 లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే కొత్తపల్లి గీత నిధులనుండి పార్కు అభివృద్ధికి రూ.పది లక్షల కేటాయించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాం తానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని దశాబ్దాల క్రితమే తాము డిమాండ్ చేయడంతో నూతనంగా ఏర్పడ్డ జిల్లాకు అల్లూరి పేరు పెట్టడం అభినందనీయమన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సురేంద్ర, స్వప్న కుమారి, గాదె శ్రీనివాసరావు పాడేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మంగతల్లి, బిజెపి విశాఖ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, పరమేశ్వరరావు ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, పాంగి రాజారావు, కురసా ఉమామహేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చందర్రావు, నేతలు పద్మరాజు సన్యాసిరావు అరిమెల రాజు, చక్రరావు ఉష, చిన్ని రాజు మల్లేష్, దేవుడు సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. తాటాకిల్లు దగ్ధం



కొయ్యూరు, మే 7, ప్రభాతవార్త: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకు ఇల్లు దగ్ధమై సుమారు రూ.నాలుగు లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మంప గ్రామంలో లోచెల సింహాచలంకు చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గురువారం కాలిపోయింది. ఇంట్లో నిల్వచేసిన ఐదు బస్తాల జీడిపిక్కలు, గృహ నిర్మాణానికి దాచుకున్న, డ్వాక్రా రుణం తీసుకున్న నగదు మొత్తం కలిపి సుమారు రూ.నాలుగు లక్షల వరకు కాలిపోయింది. దీంతో బాధిత కుటుంబీకులు కట్టుబట్టలతో నిలిచారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## స్మారక చిహ్నా అభివృద్ధికి సమష్టి కృషి : మాధవ్



కొయ్యూరు, మే 7, ప్రభాతవార్త: మన్యవీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని కొయ్యూరు మండలంలోని రాజేంద్రపాలెం, మంప ప్రాం తాలలో పర్యటించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్‌కి ఘనస్వాగతం లభించింది. గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జి.సి.సి మాజీ ఛైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ మాధవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ పర్యట నలో భాగంగా మన్యం ప్రాంతాబి.వృద్ధిపై ఎం.వి.వి. ప్రసాద్ పలు కీలక అంశాలను మాధవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్మారక చిహ్నాల అభివృద్ధికై గిరిజన ప్రాంతాల్లో ఉన్న అల్లూరి సీతా రామరాజు స్మారక విగ్రహాలను పునరుద్ధరించాలని కోరారు. పర్యాటక ప్రాధాన్యత అల్లూరి నడయాడిన ప్రాంతాల్లోని పార్కులను ఆధునీకరించి, రాబోయే తరాలకు ఆయన పోరాట పటిమ తెలిసేలా అభివృద్ధి చేయాలని విన్నవించారు. గిరిజన సంక్షేమం మన్యం ప్రాంత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చర్చించారు. టిడిపి నేత అనిశెట్టి చిరంజీవి, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, బిజెపి నేత మేడిబోయిన చక్కరావు (చిన్న)స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి



హుకుంపేట,మే7, ప్రభాత వార్త: ఉపాధి హామీ చట్టాన్ని నిరుగార్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పథకం ప్రకారం కుట్ర పన్నుతుంది.అందులో భాగంగానే ఉపాధి హామీ చట్టం పేరు మార్చి జీ రంజి గా నామకరణం చేశారు. ముఖ హాజరు విధానం తీసుకువచ్చి కూలీలకు తీవ్ర ఇబ్బంది లకు గురి చేస్తుందని ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి సోమన్న టి క్రిష్ణరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ హాజరు విధానం తీసుకువచ్చి కూలీలకు పని దొరక కుండా, సమయానికి కూలి డబ్బు ఎకౌంట్లలో జమ కాకుండా కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పనికి వెళ్ళి రెండు సార్లు హాజరు నమోదుచేసుకోవాల్సి ఉంటుందని,.మొదట ముఖ హాజరు నమోదు చేసుకోవాలి నమోదు కాకపోతే పని చెయ్యనట్టేనని, పని ముగింపులో రెండవ సారి నమోదు చేసుకోవాలి,అలా నమోదు కాకపోతే చేసిన పనికి కూలి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆవిధంగా కూలీల కడుపు కొడుతూ, చేసిన పనికి కూలి అందకుండా చేసి, ప్రభుత్వం తీవ్ర ద్రోహానికి ఒడి గట్టిందన్నారు.కార్యక్రమానికి గిరిజన సంఘం సంగనాయకులు కే రామారావు కె బుజ్జిబాబు,ఎం కామరాజు, ఆయా గ్రామాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠినచర్యలు



కొయ్యూరు, మే 7, ప్రభాతవార్త మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూరు సీఐ శ్రీనివాస్, ఎస్సై కిషోర్ వర్మ వాహన చోదకులను హెచ్చరించారు. గురువారం కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకరపాడు జంక్షన్ వద్ద కొయ్యూరు సీఐ శ్రీనివాస్ ఎస్ఐ కిషోర్ వర్మ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 5 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్సై కిషోర్ వర్మ మాట్లాడుతూ...ప్రతివాహనదారుడు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను భౌతిక రూపంలో గానీ లేదా డిజిటల్ విధానంలో గానీ వెంట తీసుకొని వెళ్లాలన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులు చెల్లుబాటు అయ్యే పత్రాలను సమర్పించిన పక్షంలో ఆయా వాహనాలను వారికి అప్పగించడం జరుగుతుందన్నారు.మైనర్లు వాహనాలు నడిపినట్లయితే వారితల్లిదండ్రులు, వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రోడ్లపై పశువులను వదిలివేస్తున్న యజమానులపై కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయి. రోడ్లపై తిరుగుతున్న పశువులను గోశాలకు తరలిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు స్వీయ నియంత్రణ, బాధ్యతతో వాహనాలు నడపాలని కోరారు.

## అయ్య.. బాబోయ్ ఎంత పెద్ద కాన్వాయో..



కొయ్యూరు, మే 7 ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కొయ్యూరు మండల కేంద్రానికి సంబంధించి అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నారు. గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భం గా అల్లూరికి నివాళులర్పించేందుకు వచ్చినా ఆయన వెంట సుమారు 150 వాహనాలకు పైగా కాన్వాయ్ రావడంతో అయ్యబాబోయ్.. ఎంత పెద్ద కాన్వాయ్.. అంటూ మండల కేంద్ర ప్రజానీకం ఆశ్చర్యం వ్యక్తం చేయడం కనిపించింది. గతంలో ఎంతో మంది మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ఏదో సందర్భంగా మండల కేంద్రానికి వచ్చినప్పటికీ ఇంత పెద్ద కాన్వాయ్ గతంలో ఎప్పుడూ కనిపించలేదు. ఈ కాన్వాయ్ విషయం ప్రస్తుతం మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి : ఐటీడీఏ పీవో



పాడేరు,మే7, ప్రభాతవార్త: జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో, ఎన్ఆర్ఈజీఎస్ మల్టీపర్పస్ సెంటర్లు పనుల పురోగతి, జిల్లాలో ఇతర నిర్మాణ పనుల ప్రగతి పై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ జిల్లా పూర్తయిన భవనా నిర్మాణ పనులు వెంటనే సంబంధిత శాఖలకు అప్పజెప్పాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనుల పూర్తయిన భవనాలకు సంబంధించి అలసత్వం లేకుండా అప్పగించాలని, జిల్లాలో పూర్తయిన 35 మల్టీపర్పస్ సెంటర్లు, 46 హాట్ బజార్లను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి. వీటికి సంబంధించిన రికార్డులను, భవనాలను తక్షణమే ఏపీఎంఎస కు హ్యాండ్ఓవర్ చేయాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణకు సంబంధించి జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలల లో క్లాస్ రూమ్‌లు, బాత్రూమ్‌లు, లైటింగ్ మరియు ఇతర రిపేర్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ పనుల వేగవంతం చేయాలని, కలెక్టరేట్ ఎస్.సి.ఏ (ళీదితి) వర్క్స్, ఆర్టికల్ 275 నిధుల కింద చేపట్టిన పనులు, డీఏజుగా (దీతిరిబి) పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కన్వర్జెన్స్ పనులకు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ కన్వర్జెన్స్ ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం జరగకూడదని, నిధులను సద్వినియోగం చేస్తూ లక్ష్యాలను చేరుకోవాలని స్పష్టం చేశారు. పూర్తయిన వన్ స్టాప్ సెంటర్లలో అంగన్వాడి,వీడి వీకే, మినీ స్కూల్స్, ఏర్పాటు దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని, పూర్తయిన వాటిని 15 రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సహాయ ప్రాజెక్టు అధికారి(పి వి టీ జి ) వెంకటేశ్వరరావు, డిడి ట్రైలర్ పేరు పి.బి.కె పరిమిల, ఐటీడీఏ పరిపాలన అధికారి హేమలత, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ టీ. ఎన్.ప్రతాప్, ఏటిడబ్ల్యుఒలు, గిరిజన సంక్షేమ, పి ఆర్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యుఎస్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, వెలుగు ఏపీ ఎం ఎస్ లు, ఐటీడీఏ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



ముంచంగిపుట్టు, మే 7 (ప్రభాతవార్త) : అల్లూరి సీతారామరాజు జిల్లా ముం చంగిపుట్టు మండల రెవెన్యూ కార్యాలయాన్ని జిల్లా జాయిం ట్ కలెక్టర్ గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాల యంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రెవెన్యూ సేవల పనితీరుపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అదేవిధంగారెవెన్యూ సేవల పై సమీక్ష ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్), మ్యుటేషన్లు, ఎల్ ఆర్ బి డి, జీరో ఖాతాలు, రీసర్వే మరియు 22ఎ వంటి కీలక అంశాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను జాయింట్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులు పెట్టుకున్న అర్జీలను గడువులోగా పరిష్కా రించి,పెండింగ్‌లో ఉన్న అన్ని రెవెన్యూ సేవలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయంలో రికార్డు రూమును, రికార్డుల పరిశీలించి,కార్యాలయంలోని పెండిగున్న ఫైల్ కు సంబంధించిన వాటిపై ఆరా తీశారు. రికార్డు రూమ్ లోని భూమికి సంబంధించిన రికార్డులు, రీ సర్వేకు సంబంధించిన అర్జీలను పరిశీలించి, అందులో పెండింగ్ ఉన్న ఇతర కీలక దస్త్రాల, నిర్వహణను లో ఉన్న రికార్డులను తనిఖీ చేసి సంబంధిత తాసిల్దార్ను, రికార్డి రూం ఇంచార్జ్ ని అడిగి తెలుసుకున్నారు. రికార్డులన్నీ సక్రమంగా ఉన్నది,లేనిది వాటిని ఏ విధంగా భద్రంగా ఉంచాలన్న విషయాన్ని ఆమె అధికారులను సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో తహశీల్దార్, రికార్డు రూమ్ ఇంచార్జ్ తో పాటు కార్యాలయ రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

8-5Pg7exHMNWJQE.qxd:8-5Pg7exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1



# ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల నమ్మకాన్ని పొందడం ముఖ్యం

## - సింగపూర్ పర్యటన అనుభవాలు పంచుకున్న హోంమంత్రి అనిత

**విజయవాడ మే7 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యంతో పాటు వారి నమ్మకాన్ని పొందడం ముఖ్యమని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 7వ కలెక్టర్ల సదస్సులో గురువారం నాడు హోం మంత్రి వంగలపూడి అనిత ఎస్ఎజిఇ కార్యక్రమం కింద చేసిన సింగపూర్ పర్యటన అనుభవాలను సభతో పంచుకున్నారు. ఆ పర్యటనను కొందరు ఎంజాయిమెంట్ ట్రిప్ అని పిలిచారని, కానీ అది వాస్తవానికి దూరమైన మాటని ఆమె స్పష్టం చేశారు. విమానం 4 గంటలకు ఉంటే తాము 2 గంగలకే క్లాస్‌రూమ్‌లో కూర్చున్నామని, ఒక్క రోజు కూడా విశ్రాంతిగా గడపలేదని ఆమె చెప్పారు. ప్రతి క్షణం నేర్చుకోవడానికే వినియోగించామని ఆమె స్పష్టం చేశారు. సింగపూర్ అంతటా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత కనిపించిందని మంత్రి అన్నారు. ఎక్కడికి వెళ్ళినా సీఎం గారి నీడ కనపడుతూనే ఉందని, సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను ఆయన ఎప్పటి నుంచో మాట్లాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. 1996లోనే ముఖ్యమంత్రి జన్మభూమి కమిటీల ద్వారా పబ్లిక్ పార్టిసిపేషన్ గురించి మాట్లాడారని, ప్రజలు ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆలోచన అప్పటి నుంచే ఆయనకు ఉందని ఆమె గుర్తు చేశారు. అయితే సింగపూర్ పబ్లిక్ పార్టిసిపేషన్‌కు మించి పబ్లిక్ ట్రస్ట్ మీద దృష్టి పెట్టిందని మంత్రి వివరించారు. అక్కడ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ చాటా బలంగా ఉందని, ఏదైనా పథకం తీసుకొచ్చే ముందే ప్రజలకు చెప్పి సిద్ధం చేస్తారని ఆమె తెలిపారు. జరగబోయే మార్పులను ముందే అర్థమయ్యేలా చేయడం వల్ల ప్రజలు వ్యతిరేకించకుండా సహకరిస్తారని ఆమె అన్నారు. ప్రభుత్వం ఏదైనా చేయాలంటే ముందు ప్రజల నమ్మకం సంపాదించాలని, అది రాత్రికి రాత్రి సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు. సహజ వనరులు లేకుండా కూడా అన్నీ సొంతంగా సృష్టించుకుని సింగపూర్ ఎదిగిన తీరు అత్యంత స్ఫూర్తిదాయకంగా ఉందని మంత్రి అన్నారు. నీళ్ళు కూడా శుద్ధి చేసుకుని తాగే దేశం ఇంత ఎత్తుకు ఎదిగిందంటే వనరులు ఉన్న మన రాష్ట్రం ఎందుకు వెనకబడాలని ఆమె ప్రశ్నించారు. యువత క్రమశిక్షణ విషయంలో సింగపూర్ అనుసరిస్తున్న పద్ధతి గురించి మాట్లాడుతూ అక్కడ +2 తర్వాత యువతకు డిఫెన్స్ కోచింగ్ ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కేవలం దేశ రక్షణకు కాదని, క్రమశిక్షణ, బాధ్యత, దేశంపై ప్రేమ అలవడేలా చేయడానికని ఆమె చెప్పారు. ఈ దశ దాటిన యువత జీవితంలో ఏ పని చేసినా బాధ్యతగా చేస్తారని అన్నారు. మన రాష్ట్రంలో ఇలాంటి మెకానిజమ్ ఎలా తీసుకురావాలో కలెక్టర్లు ఆలోచించాలని ఆమె పిలుపు ఇచ్చారు. హోం మంత్రిగా తనను అత్యంత ఆకర్షించింది అక్కడి శాంతిభద్రతల వ్యవస్థ అని ఆమె చెప్పారు. సింగపూర్‌లో క్రైమ్ రేట్ చాలా తక్కువని, దానికి కారణం పోలీసుల సంఖ్య కాదని వివరించారు. అక్కడి అధికారులు చెప్పిన మాట తనను ఎంతగానో ప్రభావితం చేసిందని 20 వేల మంది పోలీసులు ఉన్నా 20 లక్షల మంది పోలీసింగ్ చేస్తారని వారు అన్నారని మంత్రి తెలిపారు. అంటే ప్రజలనే పోలీసులుగా తీర్చిదిద్దారని, శాంతిభద్రతలు తమ బాధ్యత అని ప్రజలకు అనిపించేలా చేయగలిగారని ఆమె అన్నారు. ఆ వ్యవస్థను మరింత వివరిస్తూ అక్కడ ఏదైనా తప్పు జరిగితే 100కు డయల్ చేయాల్సిన అవసరం లేదని గూగుల్ లింక్ ద్వారా కంప్లయింట్ పెట్టవచ్చని మంత్రి తెలిపారు. అందులో ప్రత్యేకత ఏమిటంటే బాధితులు మాత్రమే కాదు. సంఘటన చూసిన ఏ పౌరుడైనా కంప్లయింట్ నమోదు చేయవచ్చని, వారి సమాచారం గోప్యంగా ఉంచడం వల్ల ప్రజలు భయపడకుండా ముందుకు వస్తున్నారని ఆమె వివరించారు. న్యాయ వ్యవస్థలో సింగపూర్ అనుసరిస్తున్న అప్పీళ్ళ విధానం కూడా చాలా ఆదర్శంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. మన దగ్గర అప్పీల్ చేయడం చాలా సులభంగా ఉండటం వల్ల అదే కేసులు పదేళ్లు పదిహేనేళ్ళు నడుస్తున్నాయని ఆమె అన్నారు. సింగపూర్‌లో అప్పీల్ చేయాలంటే తప్పనిసరి.



# నిరంతర అధ్యయనం ప్రజా ప్రతినిధులకు అత్యవసరం : సిఎం చంద్రబాబు

## - నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్దాం

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** నిరంతర అధ్యయనం ప్రజా ప్రతినిధులు అత్యవసరమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పరిపాలన సమర్ధత పెంచుకోవడానికి నూతన విధానాల గురించి తెలుసుకోవాలన్నారు. మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సింగపూర్‌లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయని చెప్పారు. సింగపూర్‌లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దామని అన్నారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్దాం.. ఈ విధానం నేటి నుంచి నాతో మొదలవుతుంద్ది అని సీఎం పేర్కొన్నారు. జీఎస్డీపీ విషయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ప్రజలపై ప్రభావం చూపిస్తాయి జీఎస్డీపీ విషయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ప్రజలపై ప్రభావం చూపిస్తాయని జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతంలో ఉంటూనే పార్వతీపురం, అల్లూరి జిల్లాల్లో అభివృద్ధి వేర్వేరుగా ఉంది. అల్లూరి జిల్లాలో కాఫీ పంటకు విలువ జోడింపుతో జీఎస్డీపీ ఎక్కువగా ఉంది. అభివృద్ధిపై దృష్టి సారించి ప్రగతి సాధనకు కీలకం కావాలి. సర్వీస్ సెక్టార్ పెరగాలి. దేశ జీడీపీలో ఏపీ 10 శాతం మేర వ్యవసాయ ఉత్పత్తుల వాటాను కలిగి ఉంది. కొన్ని జిల్లాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్లాంట్లు వస్తే మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంది. జీఎస్డీపీ గ్రోత్ విషయంలో కలెక్టర్లు ఎలా పని చేస్తున్నారనే అంశంపై ఫైళ్ళు కాదు.. ఫలితాలు కదలాలి పాలనలో వేగం, జవాబుదారీతనం అత్యంత కీలకమని సీఎం ఉద్ఘాటించారు. "స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది కేవలం నినాదానికే పరిమితం కారాదు. ఖైపైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్‌ఖి (ఫైళ్లు కాదు, ఫలితాలు కదలాలి) అనేదే మన విధానం కావాలి. ప్రజల నుంచి వచ్చిన ఆర్థికేతర ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాల్సిందే" అని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. "ఆఫీస్ చెప్పేది డేటా మాత్రమే, క్షేత్రస్థాయికి వెళ్తేనే అసలు నిజం తెలుస్తుంది (ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్). అందుకే కార్యదర్శులు 3 రోజులు, విభాగాధిపతులు 6 రోజులు, కలెక్టర్లు 8 రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాల మధ్య అభివృద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, ఒక జిల్లాలో అమలు చేసిన ఉత్తమ పద్ధతులను మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాలని, ఆయా కలెక్టర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ప్రకటించారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో, పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి ఎలా సాధించాలన్నదానిపై కలెక్టర్లు ఆలోచన చేయాలి నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి ఎలా సాధించాలన్నదానిపై జిల్లా కలెక్టర్లు ఆలోచనలు చేయండి.. రాష్ట్ర స్థాయిలో కలెక్టర్లకు పోటీ పెట్టినట్టే... జిల్లా స్థాయిలో నియోజకవర్గాల మధ్య పోటీ పెట్టండి. ఫీల్డ్ లెవల్ ఆఫీసర్లకు చాలా అనుభవం ఉంటుంది.. వాళ్ల దగ్గర చాలా సమాచారం ఉంటుంది. క్షేత్ర స్థాయి అధికారులను సమర్థంగా వినియోగించుకుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. సంక్షేమం చక్కగా అందుతుంది. వినూత్నమైన ఆలోచనలను అమలు చేసేందుకు అవకాశం దక్కుతుంది. సూర్యలంక, మంగిన పూడి, విశాఖ, శ్రీకాకుళం, మైపాడు తదితర ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్లను అభివృద్ధి చేస్తే స్థానికులకు అవకాశాలు పెరుగుతాయి. కొత్త జాతీయ రహదారులు కొత్త అవకాశాల్ని సృష్టిస్తాయి. లాజిస్టిక్స్ హబ్ లను ఏర్పాటు చేసుకోవచ్చుటౌన్ షిప్ లను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. విజన్ యూనిట్లను జిల్లా కలెక్టర్లు సమర్థంగా వినియోగించుకోవాలి. గతంలో పెద్ద జిల్లాల్లో 21 నియోజకవర్గాలను పర్యవేక్షించాల్సి వచ్చేది అన్నారు. కలెక్టర్లు జిల్లా పర్యటనకు వెళ్తే ప్రయాణానికే ఓ పూట పట్టేది. ఇప్పుడు ప్రతీ జిల్లా కలెక్టర్ పరిధిలో కేవలం 7 అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. అన్నారు గతంతో పోల్చుకుంటే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. జ. గతానికంటే మెరుగైన పనితీరు కనబర్చడానికి... అభివృద్ధి చేయడానికి, సంక్షేమం అందించడానికి ఇప్పుడు కలెక్టర్లకు అవకాశాలు ఎక్కువ అని సీఎం అన్నారు.



## పుదుచ్చేరి సిఎం రంగస్వామి రాజీనామా

### లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ అందజేత.. అసెంబ్లీ రద్దుకు సిఫారసు

**చెన్నై, మే 7:** కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రి పదవికి ఎన్. రంగస్వామి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాసనాథన్‌ను కలిసి స్వయంగా కలిసి సమర్పించారు. రాజీనామాతో పాటు ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేయాలని ఆయన లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరారు. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రంగస్వామి నేతృత్వంలోని ఎన్‌డియే కూటమి 18 స్థానాల్లో ఘనవిజయం సాధించింది. ఇండియా కూటమి 6 స్థానాలు, ఇతరులు 6 స్థానాలు కైవసం చేసుకున్నారు. ఎన్‌డియే కూటమికి స్పష్టమైన మెజారిటీ రావడంతో మరో రెండు మూడు రోజుల్లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ నుంచి కూటమికి అధికారిక ఆహ్వానం అందనుంది. ప్రస్తుతానికి ఎన్.రంగస్వామి ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశముంది. త్వరలోనే ఎన్‌డియే కూటమి తమ కొత్త ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించనుంది.

# ఆపరేషన్ సిందూర్ భారత్ శౌర్యానికి నిదర్శనం

### ఉగ్రవాదానికి ఆశ్రయం ఇచ్చే శక్తులకు గట్టి హెచ్చరిక

### బిజెపి రాష్ట్ర ఛీఫ్ ఎన్. రాంచందర్‌రావు

**హైదరాబాద్, మే 7. ప్రభాతవార్త:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. బిజెపి రిటైర్డ్ ఆర్మీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, తొలుత ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ, పహల్గామ్ దాడికి ప్రతీకారంగా లష్కర్, జైష్ వంటి ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం విరుచుకుపడి ఉగ్రవాదులను మట్టుబెట్టడం భారత శౌర్యానికి నిదర్శనమని కొనియాడారు. ఈ విజయం దేశ భద్రత పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ కఠిన వైఖరిని చాటిచెబుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో రాంచందర్ రావు మాట్లాడుతూ పహల్గాంలో సెలవుల కోసం వెళ్లిన అమాయక భారతీయ పర్యాటకులను మతం అడిగి కాల్చిచంపిన ఉగ్రవాదుల దారుణాన్ని దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. 26 మంది భారతీయులను అత్యంత క్రూరంగా చంపిన పాక్ ప్రేరిత ఉగ్రవాదులకు, ఇది పాత భారతదేశం కాదని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని నూతన భారతదేశమని గుర్తు చేశారు. పహల్గామ్ ఘటన జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే మహిళా అధికారుల పర్యవేక్షణలో భారత సైన్యం అత్యంత ఖచ్చితత్వంతో కేవలం 22 నిమిషాల్లో ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసిందని, ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడమే కాకుండా భారత వైపు నుంచి ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా ఆపరేషన్ విజయవంతంగా పూర్తయ్యిందని ఆయన వివరించారు. అయితే, దేశం గర్వించదగ్గ ఇటువంటి చారిత్రాత్మక విజయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవర్తించిన తీరు అత్యంత దురదృష్టకరమని రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీతో సహా కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్, చైనా ప్రతినిధుల్లా వ్యవహరిస్తు న్నారని, గతంలో బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్స్ సమయంలో ఆధారాలు అడిగిన వారు, ఇప్పుడు కూడా సైన్యంపై అనుచిత ప్రశ్నలు లేవనెత్తడం దేశభక్తికి విరుద్ధమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భారత సైన్యం వెంటే నిలబడలేదని, పార్లమెంట్‌లోనూ, వెలుపల కూడా మన సైనికులను అవమానించేలా మాట్లాడటం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్గిల్ విజయ్ దివస్‌ను ఎలాగైతే జరుపుకుంటామో, అదే విధంగా ఆపరేషన్ సిందూర్‌ను కూడా దేశ ప్రజలు గర్వంగా గుర్తుంచుకుంటారని ఆయన అన్నారు. చివరగా, తెలంగాణ రాజకీయ పరిణామాలపై స్పందిస్తూ, కేంద్ర



హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యక్తిగత దూషణలను బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని రాంచందర్ రావు తెలిపారు. వ్యక్తిగత పరువు నష్టం కలిగించేలా ప్రవర్తిస్తే బిజెపి కార్యకర్తలు స్వతహాగా తగిన విధంగా స్పందించాల్సిన పరిస్థితులు వస్తుంటాయని, హింసను పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించదన్నారు.



పెరేడ్‌గ్రౌండ్ పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

## పెరేడ్‌గ్రౌండ్ సభావేదికను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 7, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పెరేడ్‌గ్రౌండ్ లో ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగసభను విజయ వంతం చేసేం దుకు బిజెపి కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో తరలి రావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పెరేడ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. సభా ప్రాం గణంలో జరుగుతున్న ఏర్పాట్లు, సభకు తరలివచ్చే ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు భద్రతా ఏర్పాట్లపై నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్‌సభ్యుడు ఈటల రాజేందర్, బిజెపి జాతీయ బిసి మోర్చా అధ్యక్షుడు, ఎంపి డాక్టర్ లక్ష్మణ్, సిఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, మండలి పక్ష నేత ఎవిఎన్.రెడ్డి, అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జె.రామకృష్ణ, బానుక నర్మద మల్లికార్జున్, మోండా డివిజన్ మాజీకార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణే మాది.. మరమ్మతుల బాధ్యత మీదే

### నాగార్జునసాగర్ గేట్ల మరమ్మతులపై ఎపి కొత్త పేచీ

### 14 నుంచి 26 గేట్ల మరమ్మతులను తెలంగాణే చేపట్టాలని లేఖ.. మండిపడుతున్న నీటిపారుదలనశాఖ

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య మరో వివాదం రాజుకుంది. ఏటా వేసవిలో ప్రాజెక్టు నిర్వహణలో భాగంగా గేట్ల మరమ్మతు, ఆయిలింగ్ చేస్తారు. అయితే రెండేళ్లుగా తమ భూభాగం పరిధిలో ఉన్న 13 గేట్లను స్వాధీనం చేసుకుని వాటి నిర్వహణను ఏపి అధికారులే నిర్వహిస్తున్నారని, తీరా ఆ గేట్ల మరమ్మతుకు వచ్చే సరికి తెలంగాణ మీదనే భారం మోపుతున్నారని రాష్ట్ర నీటిపారుదలశాఖవర్గాలు మండిపడుతున్నాయి. ఆ 13 గేట్ల మరమ్మతును తెలంగాణనే చేపట్టాలంటూ ఏకంగా కెఆర్ఎంబితోపాటు తెలంగాణ నీటిపారుదలశాఖకు తాజాగా ఏపి లేఖ రాయడం వివాదాన్ని రాజేసింది. ప్రతి వేసవిలో సాగర్ గేట్లకు మరమ్మతులు, ఆయిలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. వర్షాకాలంలో వరద పోటెత్తితే గేట్లను ఎత్తే సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్య రాకుండా ఉండేందుకు, ప్రాజెక్టుకు ప్రమాదం రాకుండా ఉండేందుకు ప్రతి వేసవిలో తప్పనిసరిగా మరమ్మతులు నిర్వహిస్తుంటారు. అయితే 1 నుండి 13 గేట్ల వరకు తెలంగాణ నిర్వహిస్తుండగా 14 నుంచి26 వరకు ఏపి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ గేట్లను ఎత్తేందుకు, ఆ గేట్ల ప్రాంతంలోకి ఎపి అధికారులు తెలంగాణ అధికారులను అనుమతించడం లేదు. దీంతో సాగర్ ప్రాజెక్టు విషయంలో ఎప్పటి నుంచో ఇరు రాష్ట్రాల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం నెలకొంటోంది. అయితే తాజాగా 14 నుంచి 26 గేట్ల వద్దకు తెలంగాణ అధికారులను అనుమతించనపుడు వాటి నిర్వహణ, మరమ్మతుల వ్యయాన్ని కూడా ఎపినే భరించాలని తెలంగాణ నీటిపారుదలశాఖ స్పష్టం చేస్తోంది. ఈ వివాదాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత కెఆర్ఎంబిపైన ఉందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టుకు నష్టం జరిగితే అది రైతులపాలిట శాపంగా మారుతుందన్నారు.

# సాధారణ ట్రాఫిక్‌లోనే సిఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తన కాన్వాయ్‌తో సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణించడం ప్రత్యేకంగా నిలిచింది. తన ప్రయాణం వల్ల ప్రజలకు రహదారులపై ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి శంషాబాద్ విమానాశ్రయం నుంచి తన నివాసం వరకు సాధారణ ట్రాఫిక్ లోనే పయనించారు. తన కాన్వాయ్ కోసం సిటీలో వాహనాలను నిలిపివేయడంపై పోలీస్ ఉన్నతాధికారులకు బుధవారం ఉదయం ఢిల్లీకి వెళ్లే ముందు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రజలకు రోడ్లపై ఇబ్బందులు కలిగించే చర్యలను పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపి వేయకుండా సింగిల్ లైన్‌లో వాహనాలను ట్రాఫిక్ పోలీసులు అనుమతించారు.

# విజయ్‌కు జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉపసంహారణ



**చెన్నై, మే 7:** తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు సి.జోసెఫ్ విజయ్‌కు తమిళ నాడు ప్రభుత్వం కల్పించిన ముఖ్యమంత్రి స్థాయి భద్రతను ఉపసంహారించారు. బుధవారం రాత్రి ముఖ్యమంత్రికి కల్పించే జెడ్‌ప్లస్ స్థాయికి సమానంగా ఈ భద్రత కొనసాగింది. ఒక డీఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో, పదుల సంఖ్యలో ఈ మేరకు రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఆయన కాన్వాయ్‌తో పాటు ఇతర భద్రతా ఏర్పాట్లను వెనక్కి తీసుకుంది. టీవీకే పార్టీ నేతల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఓ సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో టీవీకే భారీ విజయం దిశగా దూసుకెళ్లిన వెంటనే, మే 4వ తేదీన విజయ్ నివాసం, పార్టీ కార్యాలయం వద్ద పోలీ సులు భద్రతను భారీగా పెంచారు. కమాండోలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇద్దరు ఎస్పీ స్థాయి అధికారులను కూడా ప్రత్యేక డ్యూటీలో నియమించారు. అయితే, కాన్వాయ్ లేదా ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ తమకు వద్దని టీవీకే సీనియర్ నేతలు కోరినట్టు ఓ అధికారి తెలిపారు. వారి అభ్యర్థన మేరకు భద్రతను తగ్గించి, ప్రత్యేక డ్యూటీలో ఉన్న అధికారులను తిరిగి వారి పాత పోస్టింగులకు పంపినట్టు వివరించారు. అదే సమయంలో, విజయ్‌కు కేంద్ర ప్రభుత్వం కల్పించిన వైఖి కేటగిరీ భద్రత యథాతథంగా కొనసాగుతుందని పోలీసు వర్గాలు స్పష్టం చేశాయి. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది ఆయన ప్రయాణాల్లో, నివాసం వద్ద భద్రత కల్పిస్తారు. దీనికితోడు పార్టీ నియమించుకున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు కూడా ఉంటారు.

# దూసుకొస్తున్న ద్రోణి

### రాష్టానికి మూడు రోజులపాటు భారీ వర్ష సూచన

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు తెలంగాణతోపాటు ఏపిలోనూ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తాజా వాతావరణ మార్పులతో గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని తెలిపింది. ద్రోణి ప్రభావంతో తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉందని వెల్లడించింది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. అకాలవర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగొద్దని అధికారులు సూచించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ ద్రోణి ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షి ణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలను కాపాడు కోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

## ఎసిబి వలలో ఎఫ్‌డిఒ, డిఆర్‌ఒ

### రూ. 3.5 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారులు

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం అటవీశాఖ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో రూ.3.50 లక్షలు లంచం తీసుకుంటూ భద్రాచలం డివిజనల్ ఫారెస్టు అధికారిణి సుజాత, చర్ల ఇన్‌చార్జి డీఆర్‌వో కృష్ణయ్యలు పట్టుబడ్డారు. చర్ల మండలం పూసగుప్ప ప్రాంతంలో నూతన రోడ్డు వేస్తున్న సమయంలో అటవీ శాఖకు చెందిన కొన్ని చెట్లను తొలగించాల్సి వచ్చింది. ఈ నిబంధనల ఉల్లంఘనను సాకుగా చూపి, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు భద్రాచలం ఫారెస్ట్!! డివిజనల్ ఆఫీసర్ సుజాత, చర్ల ఇన్‌చార్జి డీఆర్‌వో కృష్ణయ్య రూ. 10 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో గురువారం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో అధికారులు అటవీశాఖ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సమయంలో రూ.3.5 లక్షల లంచం తీసుకుంటుండగా ఇరువురు అధికారులను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ విలేకర్లతో మాట్లాడుతూ ఇద్దరు అటవీశాఖ అధికారులకు మాకు వచ్చిన సమాచారం ఆధారంగా గురువారం పట్టుకున్నామని తెలిపారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడికి కెటిఆర్, హరీశ్‌రావు ఖండన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బండి సంజయ్ అనుచరుల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టడం పెద్ద దుమారం రేపింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు, కార్యకర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు దాడి చేయడం అత్యంత దురదృ ష్టకరమని కేటీఆర్ అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 25, 26 తేదీల్లో ఎస్‌బిఐ సమ్మె

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** దేశంలోనే పభుత్వ రంగ సంస్థలోని అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఖాతాదారులకు ముఖ్యమైన అలర్ట్ ఇచ్చింది. ఈ నెలలో వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంక్ సేవలు నిలిచిపోయే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రాను న్నాయి. ఎస్‌బిఐ అధికారుల వివరాల ప్రకారం ఈ నెల 25, 26 తేదీల్లో ఎస్‌బీఐ ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మెకు వెళ్లనున్నారు. ఈ సమ్మెకు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ (ఏఐఎస్‌బీఐఎస్ఎఫ్) పిలుపునిచ్చింది. సిబ్బంది కొరత, పెన్షన్ సమస్యలు, పాత ఒప్పందాల అమలు వంటి మొత్తం 16 ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె నిర్వ హిస్తున్నారు. సమ్మెకు ముందు వచ్చే నాలుగో శనివారం, తర్వాత రోజు ఆది వారం ఇప్పటికే బ్యాంకులకు సెలవులు ఉంటాయి. అంటే మే 24 (నాలుగో శనివారం), మే 25 (ఆదివారం), మే 26, 27 (సమ్మెరోజులు) ఇలా వరు సగా 4 రోజులు స్టేట్ బ్యాంక్ సేవలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది.

8skl13:8skl13.qxd 07-05-2026 22:28 Page 1



## ఘనంగా నిమ్మసిని అమ్మవారి ఆలయ ప్రతిష్ట



కంచిలి, మే 7 ప్రభాతవార్త : సామంత రామచంద్రపురం గ్రామంలో నిమ్మసిని అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్‌చే అమ్మవారికి మాజీ సర్పంచ్ డొక్కరి తులసి బలరాం, గ్రామస్తులు పూజ కార్యక్రమాలను ఘనంగా చేయించారు. బంగారు కురయ్య, ఇప్పిలి కృష్ణారావు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## అల్లూరి గొప్ప దేశ భక్తుడు : ఐటీడీఏ పీవో



సీతంపేట, మే 7 ప్రభాతవార్త : అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజు గొప్ప దేశ భక్తుడు అని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. గురువారం ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన ధైర్యం, సాహసాలను స్మరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, ఏవో వి.సునీల్, అకౌంట్స్ అధికారి విజయరాణి, జీసీడీవో రాములమ్మ, ఐటిడిఏ క్రీడల అధికారి జాకబ్ దయానంద్ పాల్గొన్నారు.

**మే 8న మందసలో పీజీఆర్ఎస్**

మే 8న శ్రీకాకుళం జిల్లా మందస ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని పిఓ ప్రకటనలో తెలిపారు. పలాస డివిజన్ స్థాయి అధికారులు, మందస మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మందస మండల పరిధిలో గల అన్ని గ్రామాల గిరిజనలు ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించుకోవచ్చున్నారు.

## ఘనంగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 165 వ జయంతి వేడుకలు



పాతపట్నం, మే 7 ప్రభాతవార్త : స్థానిక మండల వనరుల కేంద్రంలో ం ా వ ం ం ా జు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో భారతరత్న రవీంద్రనాథ్ ఠాగూర్ 165వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 2025-2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహేశ్వరి పాత్రో 582 మార్కులు సాధించిన సందర్భంగా రామరాజు అభినందన పురస్కారం మరియు నగదు పురస్కారంను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండాల చక్రపతి చేతుల మీదుగా ప్రధానం చేశారు. విద్యార్థి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భీమ్ సేన్ పండాకు, విద్యార్థిని తల్లిదండ్రులు సంతోష్ కుమార్ పాత్రో, విజయలక్ష్మి పాత్రోలకు సన్మానం చేశారు. అలాగే 10వ తరగతి పరీక్షలలో పాతపట్నం మండలంలో శతశాతం ఫలితాలు సాధించిన తెంబూరు, గంగువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విశ్వనాథం, పిఆర్ వల్లభరావుకి, ఆశ్రమ పాఠశాల బొమ్మిక ఉపాధ్యాయులు ఎ.పాపారావుకి, ఆశ్రమ పాఠశాల ఎస్ఎస్ మణుగు సహోపాధ్యాయులు పి.నరసింహులుకు సన్మానం చేశారు. ఎన్.శ్రీనివాసరావు, దుర్గా మహాపాత్రో, హరప్రసాద్ పండా, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో పారిశుధ్య పనులు



కోటబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త : మండలం దంత గ్రామంలోని దళిత వాడలో మురికి కాలువల్లో పూడికతీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అలాగే గ్రామంలోని అవసరం ఉన్న చోట మురికి కాలువ పనులు చేయనున్నట్లు పంచాయతీ ప్రత్యేకాధికారి అంజిత్‌కుమార్ తెలిపారు. అలాగే గ్రామంలోని అన్ని వీధుల్లో మురికి కాలువలోని పూడికలు తీయించే కార్యక్రమం చేపట్టనున్నారు.

## విద్యుత్ స్తంభాన్ని తొలగించరూ ..?



సరుబుజ్జిలి, మే 7 ప్రభాతవార్త: మండలంలో సరుబుజ్జిలి గ్రామంలో చింతాడపేటలో గ్రామ దేవత వీధిలో రహదారి మధ్యన ఉన్న విద్యుత్ స్తంభంతో వాహనాలకు అంతరాయం కలగడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వీధిలో వెడల్పాటి రహదారి ఉన్న రహదారి మొదటనే ఈ విద్యుత్ స్తంభం ఉండటంతో వీధిలోకి వాహనాలు ప్రవేశించడానికి వీలుకాక ఎన్నో ఇబ్బందులు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వీధిలో కొత్తగా ఇళ్ల నిర్మాణంకై ఇసుక మరియు ఇటుక సిమెంటు మొదలైన పనిముట్లను వాహనంపై తీసుకుపోవటానికి వీలుకాక స్థానికులు లేబర్ చార్జీలు ఎక్కువవుతున్నాయని దానితో ఎంతో ఇబ్బందులు గురవుతున్నామని తెలియజేస్తున్నారు. అటు మండల అభివృద్ధి అధికారులు ఇటు సచివాలయ సిబ్బంది చూసి వెళ్ళిపోతున్నారే గాని ఆ విద్యుత్ స్తంభం గూర్చి గాని ఇటు మురికి కాలువల గూర్చి గాని ఎలాంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యార్థకంగా మిగిలింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వీరఘట్టం, మే 7 ప్రభాతవార్త : ఈ నెల 8వ తేదీ (శుక్రవారం) ఆర్‌డీఎస్ఎస్ పనుల నిమిత్తం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణుమూర్తి గురువారం విలేకరులకు తెలిపారు. 11కేవీ బిటివాడ ఫీడర్ నందు చెట్లు తొలగించుటతో పాటు ఇతర పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. బిటివాడ ఫీడర్ పరిధిలో పనులు చేయుట వలన ఈ ఫీడర్ పరిధిలో ఉన్న చిదిమి, యు.వెంకంపేట, రేగులపాడు, కత్తులకవిటి, కె.ఇచ్ఛాపురం, ఎం.రాజపురం, తూడి, పాలమెట్ట, గంగంపేట, హుస్సేనుపురం, కొంచ తదితర గ్రామమాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. కావున బిటివాడ ఫీడర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. దయచేసి విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి



సంతబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త : భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గ్రంథాలయ అధికారి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గీతాంజలి కావ్యానికి సాహిత్యములో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియవాసి అని ఆయన కేవలం రచయితగానే ఉండిపోక బాలల హృదయాలను వికసింప చేయుటానికై శాంతినికేతంగా ప్రసిద్ధిగాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయం మరియు 1919లో కళాభవన్‌ను ఆయన స్థాపించారు. ఇక్కడ విద్యార్థులు విభిన్న కళలు నేర్చుకుంటున్నారు. చివరగా రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమన గీతాన్ని పిల్లలు ఆలపించారు. కార్యక్రమంలో రీడర్స్ పి.నారాయణ ఎస్.రాజారావు, తిరుపతిరావు సహాయకులు బాబురావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో డాక్టర్ సురేష్



కవిటి, మే 7 ప్రభాతవార్త : మండలంలోని పెద్ద కపాసుకుద్ది గ్రామంలో మూడు రోజులు పాటు జరగబోయే శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విశ్వశాంతి మహా యజ్ఞం తారకనామ మహా యజ్ఞం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. వేద పండితులు కృష్ణచంద్ర పండ తెల్లవారుజామున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పండితులు యజ్ఞం హోమం, తారక నామ మంత్రం ప్రారంభించారు. కార్యక్రమానికి డి ఎస్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ యజ్ఞంలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు సేకరించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి అర్చకులు నిరంజన్ రౌళో, గ్రామ పెద్దలు శ్రీ వెంకటేశ్వర యువజన సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## భావనపాడులో రాజరాజేశ్వరిదేవి సంబరాలు



సంతబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త : భావనపాడులో శ్రీ రాజరాజేశ్వరి దేవి (రాజమ్మ) సంబరాలు జరగనున్నాయి. శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు అత్యంత వైభవంగా దేవి సంబరాలు నిర్వహిస్తున్నట్లు దేవి దాసులు భావనపాడు సర్పంచ్ బుద్దా మోహన్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి మందిరంలో 5 తరాలు 2వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నారు. సంబరాలలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమో ప్రవేశాలకు నోటిఫికేషన్



ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించే వ్యవసాయ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ఆమదాలవలస మండలం తొగరాం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సీపాన నీలవేణి గురువారం ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వెబ్సైటు ద్వారా ఈనెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులో చేరేందుకు విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణతై ఉండాలని చెప్పారు. వివరాలకు 7702394824 నెంబర్‌ను కళాశాల పనివేళల్లో సంప్రదించాలని అభ్యర్థులకు సూచించారు.

## బాల్యవివాహాలను సమష్టిగా నిర్మూలిద్దాం : సబ్ కలెక్టర్



వీరఘట్టం, మే 7 ప్రభాతవార్త : బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అధికారులకు సూచించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల బాల్య వివాహ నిరోధక అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిరోధక చట్టం అమలుకు సంబంధించి జి.ఓ.ఎం.ఎస్. నెం.31 ప్రకారం రూపొందించిన నిబంధనలను అధికారులకు వివరించారు. గ్రామ స్థాయి, మండల స్థాయి బాల్య వివాహ నిరోధక అధికారుల ప్రధాన బాధ్యత బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమేనని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత గ్రామ సచివాలయ కార్యదర్శి పూర్తి వివరాలు సేకరించి రికార్డు చేసి పోలీసు శాఖకు తెలియజేయాలని సూచించారు. బాలల సహాయ చరవాణి టోల్ ఫ్రీ నెంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎం.రాంబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలపై ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏడు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, పాలకొండ ప్రాజెక్టు సీడీపీఓ రంగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, జిల్లా లీగల్ ఆఫీసర్ పి.శ్రీధర్, పి.ఓ. ఎన్ఐసీ ఎం.ఏ.నాయుడు, మండల, గ్రామస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



కోటబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త : మండలంలోని పెద్దబమ్మిడి పంచాయతీ పరిధి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న శ్రీ దుర్గా మహాలక్ష్మి అమ్మవారి తొమ్మిదవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సుందరీకారంగా పుష్పాలను అలంకరించారు. ఆలయ ధర్మకర్త శిమ్మ పాపారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కింజరాపు హరివర ప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి కామేశ్వరరావు, సొడం ఎంపీటీసీ ప్రతినిధి పట్ట సింహాచలం, ధర్మా నాగరాజు, తదితరులు అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత



పాతపట్నం, మే 7 ప్రభాతవార్త : స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు 'సుఖాసనం శ్వాస మీద ధ్యాస' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి డి.సాయమ్మ ధ్యానం చేసే విధానాన్ని, దానివల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ధ్యాన పద్ధతులపై వివరణ ఇస్తూ, స్థితి, ఏకాగ్రత, ఆలోచనల నియంత్రణ, అనుభూతి ప్రక్రియల గూర్చి క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ తమ వయస్సు ఎంత ఉంటే, అన్ని నిమిషాల పాటు రోజుకు రెండు సార్లు తప్పనిసరిగా ధ్యానం చేయాలని సాయమ్మ విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన



సీతంపేట, మే 7 ప్రభాతవార్త : ఇటీవల మండలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుండడంతో వాటిని నివారించడానికి డ్రైవర్లతో సమావేశం నిర్వహించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో పాలకొండ డిఎస్పీ రాంబాబు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరావు. ఎస్సై వై.అమ్మన్నారావు ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాంబాబు మాట్లాడుతూ సీతంపేట మండలంలో బోలోరో పికప్, ఐచర్ వ్యాన్, లగేజ్ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా మద్యం సేవించి వాహనాలు అతి వేగంగా వాహనాలు నడిపిన రోడ్డు భద్రతా నియమాలను పాటించని వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండడానికి డ్రైవర్ల అందరితోనూ ప్రతిజ్ఞ చేయించారు.

**సారాతో పట్టుబడిన ఇద్దరి అరెస్టు**

మంద గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సారా తయారుచేసి అమ్మడానికి సిద్ధంగా ఉంచిన 40 లీటర్లను పట్టుకోవడం, అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మన్యం వీరుడికి ఘన నివాళి



కంచిలి, మే 7 ప్రభాతవార్త: బూరగాం గ్రామంలో మన్యం వీరుడు, పోరాట యోధుడు, తెలుగు వారి పౌరుషంను ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ నాయకుడు అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి కార్యక్రమం బొట్ట శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంనకు సీనియర్ న్యాయవాది మద్దు సర్వేశ్వరరావు, కామ్రేడ్ శ్రీరాములు నిలువెత్తు అల్లూరి సీతారామరాజు విగ్రహంనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బద్రి నాగేశ్వరరావు, బొడ్డు అప్పారావు, గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఎంతో ధైర్యంగా బ్రిటిష్ వారు మన మీద చేసిన అకృత్యాలు పైన వ్యతిరేకంగా పోరాడిన యుద్ధ పటిమను వివరించారు. కార్యక్రమంలో కప్ప మీనారావు, బొట్ట తేజేశ్వర్, బద్రి ఢిల్లీరావు, బద్రి లోకనాథం, పిల్లల లింగరాజు, మద్దిల హేమసుందరరావు దుంగ బాలరాజు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగుతోనే రైతుకు సౌభాగ్యం





కొత్తూరు, మే7 ప్రభాతవార్త: కారిగూడలో ముందస్తు వర్షాకాలపు పొడి విత్తన సాగుపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త వరాలయ్య, గ్రామ వ్యవసాయ సహాయకురాలు శృతి మరియు ప్రధాన శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు నూట ఇరవై విత్తన పొట్లాలను సిద్ధం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయన సాగును వీడి ప్రకృతి సిద్ధమైన నవధాన్యాల సాగు వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఒక ఎకరానికి పది జాతులకు చెందిన ముప్పై రకాల విత్తనాలను కలిపి, పదిహేను కిలోల మోతాదులో విత్తుకోవాలని రైతులకు సాగు మెళకువలను వివరించారు. నవధాన్యాల సాగు వల్ల భూమి సారం పెరగడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని, కలుపు నివారణతో పాటు రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు. సామాజిక వనరుల వ్యక్తులు బాల, సంతోష్, మహాలక్ష్మి, మాధవి, శ్యామల, రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## బీసీలకు సబ్సిడీపై మేకలు, గొర్రెలు పంపిణీ చేయాలి



ఇచ్ఛాపురం, మే 7 ప్రభాతవార్త : శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్‌లో బి.సి సంక్షేమ ఈ డి లక్ష్మికి రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. బి సి లకు ఆవులు, మేకలు, గొర్రెలు సబ్సిడీ లోన్లు ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని కోరారు. 200 యూనిట్లు కరెంటు ఫ్రీగా ఇవ్వాలని ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రెసిడెన్సీ స్కూల్, ఐ టి ఐ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం సన్మానం చేశారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాద యాత్రకుడికి జేసీఐ సత్కారం



ఇచ్ఛాపురం, మే 7 ప్రభాతవార్త: ప్రయాగ్‌రాజ్‌కు చెందిన 24 ఏళ్ల యువకుడు ఇయాన్‌ని ఇచ్ఛాపురం జేసిఐ సభ్యులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. దేశ వ్యాప్తంగా సుమారు 7000 కి.మీ నడక యాత్ర ద్వారా చెట్ల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఆయన ముఖ్య లక్ష్యం. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలపై ప్రజలకు చైతన్యం కల్పించేందుకు ఆయన ఈ మహత్తర యాత్రను చేపట్టారు. ఇప్పటి వరకు 1560 కి.మీ విజయవంతంగా పూర్తి చేసి తన అవగాహన యాత్రలో భాగంగా ఇచ్ఛాపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోయిన శ్రవణ్, సభ్యులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. అలాగే జోన్ ప్రెసిడెంట్ చైతన్య వసంతవాడ ప్రోత్సాహం మద్దతుతో ఈ మహత్తర కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు.

## ఎరువుల షాపుల తనిఖీ



మెళియాపుట్టి, మే 7, ప్రభాతవార్త : మండలంలో పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఎస్. దానకర్ణుడు తనిఖీ చేశారు. ముందుగా ఎరువుల దుకాణా లలో స్టాక్ రికార్డులు, స్టాక్ బోర్డ్, ఈ పాస్ అమ్మకాలు, గోడౌన్‌లో నిల్వ ఉన్న ఎరువులను సమగ్రంగా పరిశీలన చేశారు. మండలంలో సాయి బాలాజీ ట్రేడర్,నారాయణ ట్రేడర్,శ్రీ వెంకటేశ్వర ట్రేడర్, ఎరువుల షాపులను తనిఖీ చేశారు. యూరియా, డిఏప్ ఎరువులను అనవసరమైన అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీకాకుళం వార్త



## పది ఫలితాల్లో పదిలమైన ప్రతిభ



కొత్తూరు, మే 7 ప్రభాతవార్త : పదవ తరగతి ఫలితాల్లో మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని మెట్టూరు పునరావాస కాలనీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వ హించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దమరసింగి బాలసుందరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దూసి లక్ష్మీనరసింహం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. ఈ విద్యాసంవత్సరం ఫలితాల్లో మెట్టూరు పాఠశాల విద్యార్థులు 581, 576, 575 వంటి అత్యుత్తమ మార్కులను సాధించడమే కాకుండా, ముప్పై నాలుగు మంది విద్యార్థులు ఐదువందలకు పైగా మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. అనంతరం నిర్వహించిన 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు పి.రామరాజు, దండు ప్రకాశరావు, కె.మాధవరావు, కె.రామకృష్ణారావు, వి.హరినాథ్ రాజు, ప్రసాద్ శర్మ, ఎ.సింహాచలం, ఎస్.శ్రీవాణి, కె.సుభాషిని, వై.అనురాధ, ఎన్.అనితారెడ్డి, పి.నాగరాజు, బి.కృష్ణ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం : డీసీసీబీ చైర్మన్



ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి క్రికెట్ టీ-20 పోటీలను నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో రెండవ రోజు గురువారం డీసీసీబి చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ పలు సూచనలు అందజేశారు. క్రికెట్ పోటీల్లో గెలుపు, ఓటమిలు సమానంగా భావించాలని క్రీడాకారులను తెలిపారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాదిగా మారు తుందని భావిం చి పట్టుదలతో పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. క్రీడారంగం అభివృద్ధికి ఆమదాలవలస కేరాఫ్‌గా నిలుస్తుందని, వేసవిలో ప్రతీ ఏడాది క్రికెట్ పోటీలను నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. గత 25 సంవత్సరాల నుంచి సీఎంసీసీ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ, ఎంతో మంది క్రికెట్ ప్లేయర్లను తయారు చేయడం హర్షనీయమన్నారు. ఆమదా లవలస నుంచి ప్రపంచస్థాయికి క్రికెట్ క్రీడాకారులు నిలవాలని ఆకాంక్షించారు. రెండో రోజు జరిగిన ఈ క్రికెట్ పోటీల్లో ఎఫ్‌సీసీ శ్రీకాకుళం, నరసన్నపేట జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన నరసన్నపేట జట్టు బ్యాటింగ్ చేసి 20 ఓవర్లకు 193 పరుగులు చేయగా రెండో బ్యాటింగ్ చేసిన ఎఫ్‌సీసీ శ్రీకాకుళం జట్టు 20 ఓవర్లకు 124 పరుగులు చేసి ఆల్ ఔట్ అయ్యారు. దీంతో ఎఫ్‌సీసీ శ్రీకాకుళం జట్టుపై నరసన్నపేట జట్టు విజయం సాధించింది.

## వెంకటాపురంలో మండల స్థాయి కబడ్డీ టోర్నీమెంట్

సంతబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త : మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఈ నెల 10నుంచి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కొత్తమ్మతల్లి, రాధా గోపాలస్వామి అలయప్రతిష్ఠ మహోత్సవం, హనుమాన్ జయంతి సందర్భంగా మండల స్థాయిలో ఈ నెల 8 వ తేదీన క్రికెట్ టోర్నమెంట్, 10,11,12 తేదీల్లో కబడ్డీ టోర్లమెంట్ ఉంటుందని, ఆసక్తి ఉన్న ప్లేయర్స్ మీ టీం వివరాలను మా కమిటీ మెంబెర్స్‌కి తెలియజేయాలని గ్రామ సేవా సమితి యూత్ సభ్యులు కోరారు.

## ఆలయ అభివృద్ధికి రూ.21 వేలు విరాళం



కంచిలి, మే 7 ప్రభాతవార్త : కంచిలికి చెందిన కుర్రాయి భీమారావు మోహిని దంపతుల రెండో కుమార్తె కుర్రాయి శ్రీజ నూతన ఉద్యోగం (కెనరా బ్యాంక్ పీవో) వచ్చినందుకు దేవస్థాన అభివృద్ధి కొరకు 21 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు కంచమ్మ తల్లి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు అందించాలని దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలే లక్ష్యం



పాతపట్నం, మే 7 ప్రభాతవార్త : స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాతపట్నం మండల పరిధిలోని 34 గ్రామ పంచాయతీలకు పారిశుధ్య వాహనాలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు కీలక అడుగు పడిందని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి తడి చెత్త మరియు పొడి చెత్తను వేరువేరుగా సేకరించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు చక్రాల రిక్షాలను సరఫరా చేసిందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం మెరుగుపడటం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెత్తను వేరు చేసి ఈ వాహనాల ద్వారా పంపాలని, తద్వారా గ్రామాలూ, రాష్ట్రం 'స్వర్ణ ఆంధ్ర'గా మారుతుందని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్న ప్రధాని మోదీ : సీపీఐ



పలాస, మే 7 ప్రభాతవార్త : బ్రిటిష్ సామ్రాజ్యవా దాన్ని గడగడలాడించిన అల్లూరి అల్లూరి స్ఫూర్తితో సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం అని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా పలాస మండలం మామిడిపల్లి గ్రామంలో అల్లూరి విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా కన్వీనర్ సారా జగన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాధవరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం అల్లూరి సీతారామరాజు విరోచితంగా పోరాడి 1924 మే 7వ తేదీన బ్రిటిష్ వారి చేతిలో హత్యకు గురయ్యారు. పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ కార్యవర్గ సభ్యురాలు వంకల డిల్లేశ్వరి, ఏఐకేఎంఎస్ నాయకులు వంకల పాపయ్య, జెడే అప్పయ్య, సార నూకయ్య పిడిఎం నాయకులు ఎం.గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టాపర్లకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహక అభినందనలు



కవిటి, మే 7 ప్రభాతవార్త : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి మార్కులు సాధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కవిటిలో టాపర్లుగా నిలిచిన బాలక కాత్యాయని (591 కవిటి మండల టాపర్), పులకల సోనియా (567), మొర్రి సహస్ర (565) ముగ్గురు విద్యార్థులను 1979-80 సంవత్సరాలలో ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమూహం ప్రోత్సాహక బహుమతులు అందించి సత్కరించింది. ఉన్నత స్థానాలకు వెళ్లి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలని అధ్యక్షులు రిటైర్డ్ పోలీస్ అధికారి పులకల మాధవరావు కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.విశ్వనాథం, కవిటి మండలం ఎంఈఓ 1 ధనుంజయ మజ్జి, ఎంఈఓ2 సనపల రామకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ మోహన్ రావు, కో ఆప్షన్ నెంబర్లు ఆరంగి రాజు, బెందాళం రాంబాబు, మాజీ సర్పంచ్ పాండవ చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు రామారావు, చంద్రశేఖర్, హిమగిరి, రమణ, వీరాస్వామి, సత్య నారాయణ, జోగులయ్య, ఉషోదయ సంఘ ప్రతినిధులు ఆరంగి కృష్ణారావు, తమరాల జయరామ్, మొర్రి ఆదినారాయణ, రుద్రయ్య, ఉపాధ్యాయులు జానకిరావు, వాసుదేవరావు, పీబికే శర్మ, కూర్మయ్య, మధు, పద్మజ, శ్రీనివాసరావు, గోపి, గంగయ్య పాల్గొన్నారు.

## పోర్టు నిర్వాసితులకు తప్పని అవస్థలు



సంతబొమ్మాళి, మే 7 ప్రభాతవార్త : మూలపేట పోర్టు నిర్వాసితులకు నౌపడలో కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో వసతులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్వాసిత కాలనీలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో బురదమయంగా తయారయ్యాయి. గురువారం ఇల్లు నిర్మాణాల కోసం మెటీరియల్స్‌తో వస్తున్న ట్రాక్టర్ బురదలో కూరుకుపోయింది. కూరుకుపోయిన ట్రాక్టర్ బయటకు రాని పరిస్థితి తలెత్తడంతో మెటీరియల్స్‌ను అక్కడే కిందకి దించారు. ఇక్కడి నుండి పనిచేసే ప్రదేశానికి మెటీరియల్స్ తీసుకుని వెళ్లడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, దానికి తోడు అదనపు భారం కూడా మాపై పడుతున్నదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు కూడా లేకపోతే మేము ఎలా ఇల్లు నిర్మించుకోగలమని ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ట్రాక్టర్లు, టిప్పర్లు కూరుకుపోయిన సంఘటనలు జరిగిన పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్నారు. తర్వాత జెసిబి సహాయంతో ట్రాక్టర్ బయటకు రాగలిగింది. దీనిపై ప్రభుత్వం స్పందించి ఆర్ అండ్ ఆర్ కాలనీలో వసతులు కల్పించాలని కోరుతున్నారు.

# ముందు మీరు అనుసరిస్తున్నారా ?



అమ్మలకుండే పెద్ద చింత.. పిల్లల ఆరోగ్యమే. నిజానికి పనులు హడావుడిలో పడి మనం చేసేదేంటి? ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడమేగా అందుకే ముందు మీరు కొన్ని అలవాట్లు చేసుకుంటే ఇంట్లో వాళ్లూ అనుసరిస్తారు. బ్రష్ చెయ్, స్నానం అయ్యిందా.. ఉదయాన్నే ప్రతి ఇంట్లో వినిపించే మాటలే ఇవి. మనం పనులతో హడావుడి పడతాం.. ఆ తొందరనే వాళ్లపైనా రుద్దుతాం. అలాకాకుండా ఉదయాన్నే కాస్త మొక్కల మధ్య, నీరెండలో నడవండి. పిల్లల్నీ మీతో పాటు తీసుకెళ్లండి. స్వచ్ఛమైన గాలి, ఉదయపు ఎండ ద్వారా వచ్చే విటమిన్ డి శరీరానికి కాదు, మనసుకీ ప్రశాంతత నిస్తాయి. రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. స్వచ్ఛమైన నవ్వు ఎంతమందిలో కనిపిస్తుంది. రోజంతా ఏదో ఒక ఆందోళనతో నిండి ఉంటే అందమైన నవ్వు జాడ ఎలా కనిపిస్తుంది. కొద్ది నిమిషాలు ధ్యానం చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఏకాగ్రత, నెమ్మదితనం అలవాటవుతాయి. సమయానికి తినాలి, అవి వద్దు, ఇవొద్దు అనకూడదు అని చెబుతాం. మరి మీరు అనుసరిసుతన్నారా? మీరు వేళలు పాటిస్తూ వాళ్లనీ తినమనండి. పనులు పూర్తవలన్న కంగారు సహజమే కానీ మీరు చేసుకోక తప్పదు. ఇది మంచిది అని కాకుండా శరీరానికి ఎలా సాయపడుతుందో వివరంగాచెప్పండి. అప్పుడే రుచి చూడటానికి ఆసక్తి కనబరుస్తారు. బయటికి వెళ్లడం, నలుగురితో మాట్లాడటం వంటివి లేకుండా ఎప్పుడూ ఇంట్లోనే ఉంటాం. టివి లేదా ఫోనే వ్యాపకం. వాళ్లు నేర్చుకునేదీ మనల్ని చేసేగా? అదే పుస్తకాలతో దోస్తీ చేయండి. వాళ్లూ అనుసరిస్తారు. పిల్లల్లో మార్పు రావాలంటే ముందు మారాల్సింది మనమే!

# తలలో దురద ఉందా!



ఎక్కువ రోజులు నూనె రాసుకోకపోవడం వల్ల మాడు పొడిబారి పోవడం, చుండ్రు, పేలు, ఇలా పలు కారణాల వల్ల తలలో విపరీతమైన దురద పుడుతుంది. దీనివల్ల ఎప్పుడు చూసినా చేతులు తలలోకే వెళ్తుంటాయి. ఈ సమస్య తీవ్రమైతే జుట్టు పటుత్వం కోల్పోయి రాలిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మొదట్లోనే సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. దీనికీ కొన్ని సహజసిద్ధమైన మార్గాలున్నాయి.

**నూనె రాస్తున్నారా? ....** కొంతమంది సమయం లేకనో లేదంటే జిడ్డుగా కనిపించకూడదనే ఉద్దేశంతోనో.. తలకు నూనె రాయరు. దీంతో కుదుళ్ల పొడిబారి పోయి దురదకు దారి తీస్తుంది. అలాగే జుట్టు కూడా నిర్జీవమైపోతుంది. ఫలితంగా కుదుళ్లు, జుట్టు.. రెండూ ఆరోగ్యాన్ని కోల్పోతాయి. అందుకే కొబ్బరి, బాదం, ఆలివ్.. వంటి సహజ సిద్ధంగా లభించే నూనెలను తగిన మొత్తంలో కనీసం వారానికోసారైన రాసుకోవాలి. దీనివల్ల దురద తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాదు జుట్టు కూడా పట్టులా మెరుస్తుంది.

**మసాజ్ చేయాలి ...** కుదుళ్లకు సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల కూడా మాడు ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి నూనె రాసుకునే ముందు దాన్ని కాస్త గోరు వెచ్చగా చేసుకుని దాంతో మాడుపై కాసేపు మసాజ్ చేయాలి. దీంతో కుదుళ్లకు రక్తప్రసరణ బాగా జరిగి దురద క్రమంగా తగ్గుముఖం పడుతుంది. నూనె రాసిన తర్వాత జిడ్డుగా ఉంది అనిపిస్తే.. గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేస్తే తేడా మీకే తెలుస్తుంది. చాలామంది తలస్నానం చేసిన తర్వాత జుట్టు పూర్తిగా ఆరకముందే గట్టిగా జడ వేసుకోవడం లేదంటే రబ్బర్ బ్యాండ్ పెట్టుకోవడం లాంటివి చేస్తుంటారు. దీనివల్ల జుట్టు మొదట్లో పూర్తిగా ఆరదు. దీంతో ఆ ప్రదేశంలో ఫంగస్ చేరే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి సందర్భాల్లో కూడా దురద వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి జుట్టు పూర్తిగా ఆరిపోకముందే గట్టిగా కట్టుకవోడం కాకుండా వదులుకోవడం లేదా చిన్న క్లిప్ పెట్టుకోవడం మంచిది.

**ఆహారం కూడా ముఖ్యమే !....** తల్లో దురద తగ్గించడంలో ఆహారానిది కూడా కీలక పాత్రే. ఈ క్రమంలో మైక్రోన్యూట్రియంట్లు అధికంగా లభించే పండ్లు, కూరగాయలు, నట్స్.. వంటివి రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీనివల్ల కుదుళ్లు ఆరోగ్యంగా తయారై జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. దురద కూడా తగ్గుతుంది.

# ఎండల్లో ఫ్రెష్‌గా ఉండాలంటే !



చర్మంపై ఎండ ప్రభావం పడటం వల్ల ముఖం, కళ్ల జీవం కోలోనపతాయి. కంటి చుట్టూ నల్లటి వలయాలు, ముఖంలో తాజాదనం లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి వాటనిననంటికీ చెక్ పెట్టాలంటే ఈ టిప్స్ పాటించాలినసందే అంటున్నారు సౌందర్య నిపుణులు.

**గ్రీన్ టీ బ్యాగులతో...** గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లే కాదు. కెఫీన్ కూడా ఉంటుంది. సాధారణంగా కళ్లు అలసినప్పుడు ఆ టీ బ్యాగుల్ని కళ్లపై పెట్టుకవోడం తెలిసిందే. అయితే వాటి కన్నా, గ్రీన్ టీని ఐసు ముక్కల్లా చేసుకొని వాడితే త్వరగా ఫలితం ఉంటుంది. ఇందుకోసం ముందుగా గ్రీన్ టీని తయారు చేసుకోవాలి. దీన్ని ఐస్ ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచాలి. ఐసు ముక్కల్లా తయారయ్యాక కళ్లపై పెట్టుకుంటే చాలు. లేదంటే ముఖానికి రాసుకొని కాసేపయ్యాక కడిగేసినా కళ తగ్గిన ముఖంలో ఎంతో మార్పు కనిపిస్తుంది.

**ముఖంపై రుద్దుకోవాలి..** మేకప్ వేసుకోవడానికి చాలా సందర్భాల్లో సమయం ఉండక పోవచ్చు. అలాగని మేకప్ లేకుండా కొన్నిసార్లు బయటికి వెళ్లలేకపోవచ్చు. ఇలాంటప్పుడు ఒకటి లేదా రెండు ఐసు ముక్కల్ని తీసుకొని ముఖంపై రుద్దుకోవాలి. ముఖంలో రక్త ప్రసరణ పెరిగి చాలా తక్కువ సమయంలోనే తాజాగా మారిపోతుంది. ఇలా తరచూ చేయడం వల్ల ముడతల ప్రభావం కూడా తగ్గుతుంది. ఎండ వల్ల కమిలిన చర్మానికి సాంత్వన చేకూరుతుంది.



**కలబంద గుజ్జుతో...** కలబంద గుజ్జును ఐస్‌ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచేయాలి. కాసేపటి తర్వాత ముఖానికి రాసుకొని నెమ్మదిగా మద్దన చేయాలి. ఇలా చేయడం వల్ల ఎండ కారణంగా కమిలిన చర్మం తాజాగా మారుతుంది. చర్మంపై వేడి ప్రభావం కూడా తగ్గుతుంది.

**కీరదోసతో..** చర్మాన్ని మెరిపించాలనుకుంటున్నారా? కీరదోస ఐస్ వాడి చూడండి. కీరదోస గుజ్జులో కొద్దిగా నిమ్మరసం, తేనె కలపాలి. తర్వాత ఐస్‌ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచేయాలి. ఈ మిశ్రమం ఐస్‌ముక్కల్లా అయ్యాక ముఖం, మెడకు రాసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే చాలు. ఇది మురికిని తొలగించి, ముఖాన్ని శుభ్రపరుస్తుంది. తద్వారా చర్మం కాంతివంతమవు తుంది.

**గులాబీ నీటితో...** కళ్ల అడుగున నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే ఓ పని చేయండి. గులాబీ నీటిని గోరువెచ్చగా చేసి అందులో కీరదోస రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ఐస్‌ట్రేలో వేసుకొని ఫ్రీజర్‌లో ఉంచాలి. తర్వాత ఆ ఐసు ముక్కలను కళ్లపై పెట్టుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల కళ్ల కింద ఏర్పడిన నల్లటి వయాలు దూరమవడంతో పాటు ఉబ్బిన కళ్లకు సాంత్వన చేకూరుతుంది.

# భక్తి - భక్తుడు



కోవెలలో దైవాన్ని చూడగానే భక్తి పుట్టుకొస్తుంది. భక్తి ప్రపత్తులతో గుడి గంటలు ముకుళిత హస్తలతో దండం పెట్టుకుంటాం. తదేక దృష్టితో ఆ దైవాన్ని చూస్తూ మనసులో స్మరించుకుని కోరికలు కోరుతూవుంటాం. అన్ని కోరికలు ఫలించాలని లేదు. నీకు ఏది కావాలో దైవానికి తెలుసు. నిన్ను బట్టే నీకు కోరికలు నెరవేరుతాయి. కోరిక నెరవేరకపోతే భక్తి సన్నగిల్ల కూడదు. నీ భక్తి ఎలా ఉందో దేవుడు పరీక్ష పెడతాడు. ఇక్కడే నిజమైన భక్తుడు బయటపడతాడు. అహర్నిశలు దేవుని కోవెలలో ఉండే పూజారులు ప్రతి నిత్యము ఆ దివ్య మంగళ స్వరూపం చూస్తూ తరిస్తూవుంటారు. ఇది అందరికీ అబ్బదు. ఈ రోజుల్లో పౌరోహిత్యం చేయడానికి చాలా మంది మక్కువ చూపడం లేదు. కాని పౌరోహిత్యంను మించిన సేవ ఎక్కడ లభిస్తుంది. భక్తి అనేది మన నర నరాలలో ఉండాలి. అలాగే భక్తుడు కూడ దైవంపై నమ్మకం, విశ్వాసంతో ఉండాలి. భక్తి, భక్తుడులను వేరు చేసి చూడ రాదు. ఒక దేవాలయంకు వెళ్లిన ప్పుడు రోజు కొంతమంది భక్తులు ఆగుపిస్తూ ఉంటారు. వారు వారి శక్తిను సారం పేదలకు తృనమో, పనమో ఇస్తూవుంటారు. ఇంకా కొంత మంది అన్నదానం చేస్తూ ఉంటారు. ఇలా దేవునిపై భక్తితో భక్తులు దానాలు చేస్తూ ఉంటారు. వ్యక్తి అధ్యాత్మిక చింతనలో భక్తి ముఖ్యం. భక్తి అలవడితేనే భక్తుడిగా రూపాంతరం చెందుతాడు.

# ఫైనాపిల్ రైస్



**కావలసినవి :** బియ్యం-4 కప్పులు, సోయా సాస్-3 టేబుల్ స్పూన్లు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి-చెంచా చొప్పున, శొంఠి పొడి-అరచెంచా, లవంగాలు-6, యాలకులు-2, దాల్చిన చెక్క-2 అంగుళాల ముక్క, బిర్యానీ ఆకులు-2, పచ్చిమిర్చి-4, పచ్చి బఠాణీలు - కప్పు, బీన్స్, టొమాటో, క్యారెట్ బంగాళదుంప ముక్కలు-అర కప్పు చొప్పున, అనాస ముక్కలు- ఒకటిన్నర కప్పు, జీడిపప్పు- అర కప్పు, నిమ్మరసం- చెంచా, పుదీనా, కొత్తిమీర తరుగు- చారెడు చొప్పున, అల్లం- అంగుళం సైజు ముక్క, నెయ్యి-3 చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ :** కూరగాయలు కడిగి ముక్కలుగా కోసుకోవాలి. కుక్కర్‌లో నెయ్యి వేసి.. యాలకులు, లవంగాలు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి, శొంఠి పొడి, అల్లం-మిర్చ ముద్ద, బిర్యానీ ఆకులు, జీడిపప్పు, పుదీనా, బఠాణీలు, కూరగాయల ముక్కలు, అనాస ముక్కలు.. ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. 8 కప్పులనీళ్లు, కడిగిన బియ్యం, ఉప్పు వేసి మూత పెట్టాలి. మూడు విజిల్స్ వచ్చిన తర్వాత దించేసి.. నిమ్మరసం కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది.

# మేకప్ తొలగిద్దాం..



పెళ్లిళ్లు, పార్టీలు అంటూ మేకప్‌ను వేసుకుంటాం. మరి దాన్ని తొలగించడానికి టిష్యూని వాడి పైపైన తొలగిస్తాం. లేదంటే అలానే నిద్రపోతుంటాం. ఇలా చేయడంవల్ల మొటిమలు చర్మాన్ని పాడుచేస్తాయి. వీటిని దూరం చేయాలంటే..

తేనె సహజమైన మేకప్ రిమూవర్‌గా పని చేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా చేస్తుంది. రెండు స్పూన్ల తేనె తీసుకుని దానిలో కాటన్ బాల్‌ను ముంచి ముఖంపై ఐదు నిమిషాలు మృదువుగా మసాజ్ చేసి ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే మరి. పచ్చిపాలల్లో విటమిన్లు, ప్రొటీన్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాదు, మేకప్‌నూ తొలగిస్తాయి. పాలల్లో కాటన్ బాల్ ముంచి పది నిమిషాలు పాటు మర్దన చేసి ఆపై నీటితో శుభ్రం చేయాలి. పాలు సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి మెరుపును అందిస్తాయి. ముఖానికి ఆవిరి పట్టి కూడా మేకప్‌ను సులభంగా తొలగించ వచ్చు. పదినిమిషాలు ఆవిరిపట్టి.. తరవాత కాటన్ క్లాత్‌తో ముఖం తుడుచుకుంటే చాలు. చెమటతో పాటు మురికి పోతుంది. మొటిమలు రాకుండా ఉంటాయి. దోసకాయ రసం.. ఉబ్బిన కళ్లకు ఉపశమనాన్ని అందించడమే కాదు, సహజ మేకప్ రిమూవర్‌గానూ ఉపయోగపడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమల నుంచి కాపాడటంతో పాటు సహజ క్లెన్సర్‌గా పని చేస్తాయి. దోసకాయ రసంలో కాటన్ బాల్ ముంచి చర్మంపై రాసు కోవాలి. తరవాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి.

# మే 22 న 'అగ్లీ స్టోరీ' విడుదల



ప్రేమలోని చీకటి కోణాన్ని ధైర్యంగా చూపించే 'అగ్లీ స్టోరీ' ట్రైలర్ ఆకట్టుకునే విధంగా, తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'భీమ్లా నాయక్' డైరెక్టర్ సాగర్ కె చంద్ర చేతులు మీదుగా ట్రైలర్ విడుదల అయ్యింది. నందు, అవికా గోర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంటెన్స్ నెరేషన్, బలమైన ఎమోషన్స్, ఊహించని ట్విస్టులతో నిండిన ఈ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సంగీత దర్శకుడు శ్రావణ్ భరద్వాజ్ స్కోర్ ట్రైలర్‌ను మరింత ఆకర్షణీయం చేసింది. డైరెక్టర్ ప్రణవ స్వరూప్ మాట్లాడుతూ, ప్రతి ప్రేమకు ఓ చీకటి వైపు ఉంటుంది. ఆ సత్యాన్ని బలంగా చెప్పడమే మా లక్ష్యం. నందు, అవికానటన ఈ చిత్రానికి బలం చేకూర్చింది. మా ప్రొడ్యూసర్లు సుభాషిణి, లక్ష్మణ్ ఈ సినిమా క్వాలిటీ విషయంలో నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. హీరోనందు మాట్లాడుతూ, ఈ పాత్ర నాకు కొత్త ఛాలెంజ్. ఆసక్తికరమైన థ్రిల్లింగ్ సీన్స్‌తో నిండిన స్టోరీ ఇది. అవికా మంచి ఎమోషనల్ డెప్త్ ఇచ్చింది. అవికాగోర్ మాట్లాడుతూ, ఈ చిత్రం ద్వారా ప్రేమ యొక్క వాస్తవాలను చూపించాలనుకున్నాం. ట్రైలర్ చూశాక చాలా ఆనందంగా ఉంది. ఇంత అద్భుతమైన సినిమాలో అవకాశం రావడం నా అదృష్టం. అలాగే నిర్మాతలు సుభాషిణి, లక్ష్మణ్ మాట్లాడుతూ.. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. డైరెక్టర్ ప్రణవ పనితనాన్ని.. నందు, అవిక ప్రదర్శనలను ఎంతగానో మెచ్చుకున్నారు. నిర్మాత బెక్కం వేణు గోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా కోసం టీం చాలా కష్ట పడిందని, ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని, ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని అన్నారు. సాగర్ కె.చంద్ర మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందని టీంని కొనియాడారు. ఈ సినిమాని తప్పకుండా ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. మూవీ టీంకి తన బెస్ట్ విషెస్ తెలిపారు.

## తెర

# 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' పాటలకు మంచి రెస్పాన్స్



"'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' పాటలకు మంచి రెస్పాన్స్ ఈషా ఫేం త్రిగుణ్, పాపం ప్రతాప్ ఫేం పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో చేస్తున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. సిహెచ్‌విఎస్ బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అరవింద్‌మండెం నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శ్రీ వెంకటసాయి ఫిలిమ్స్ ద్వారా ముత్యాల రామ్‌దాస్ ఈ చిత్రాన్ని వరల్డ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. మే 15న సినిమా గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో నిర్మాత అరవింద్ మాట్లాడుతూ.. 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' సినిమా చాలా క్రియేటివ్‌గా, ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది. పాయల్, త్రిగుణ్ అందరూ మంచి టీమ్‌వర్క్‌తో చేశారు. రామ్‌దాస్ గారు మాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. ఈ సినిమాను గ్రాండ్‌గా మీ ముందుకు తీసుకొస్తున్నారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ మధుదీప్ మాట్లాడుతూ.. దాసరి ప్రేక్షక దేవుళ్లు" అనేవారు. ఆయన ఎందుకు అలా అనేవారో ఈ రోజు అర్థమైంది. ప్రేక్షకులు కనికరిస్తేనే సినిమా ప్రాణంపోసుకుంటుంది. ఈ సినిమా మనం రోజువారీగా చూసే పాత్రలు, సంఘటనలతో సరదాగా ఉంటుంది. హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. నాకు గుర్తింపు ఇచ్చింది తెలుగు చిత్ర పరిశ్రమ. నేను ఇక్కడే సెటిల్ అవ్వాలని భావిస్తున్నాను. వరుసగా ఇక్కడ సినిమాలు రావడం, తాజాగా 'పాపం ప్రతాప్'తో విజయం రావడం ఆనందంగా ఉంది.

# 'ఆపరేషన్ అరుణారెడ్డి' రూపొందించా : పోసాని



'ఆపరేషన్ అరుణారెడ్డి' సినిమాకు రాజకీయాలతో సంబంధం లేదు అన్ని పార్టీల వారు ఈ సినిమాను చూడొచ్చు, బూతు మాటలు, అసభ్య కర సన్నివేశాలు ఉండవు నా కెరీర్‌లో బెస్ట్ స్క్రీన్ ప్లే, దేశంలోనే ఒక మంచి స్క్రీన్ ప్లే మూవీ అవుతుంది అప్పటికున్న బెటర్ పొలిటీషయన్ కు సపోర్ట్ చేస్తూ వచ్చా, ఎవరి దగ్గరా ఏమీ ఆశించలేదు అందరి సహకారంతో మంచి చిత్రాలు చేయాలని అనుకుంటున్నా ప్రెస్ మీట్‌లో పోసాని కృష్ణమురళి ప్రముఖ రచయిత, నటుడు పోసాని కృష్ణమురళి నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'ఆపరేషన్ అరుణారెడ్డి' . ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, ఎడిటింగ్ బాధ్యతలు కూడా పోసాని కృష్ణమురళి వహిస్తుండటం విశేషం. హిందోళ చక్రవర్తి, కాజల్ శర్మ, ఆయేషా ఖాన్, బీజేపీ నేత రఘునందన్ రావు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్ లో 'ఆపరేషన్ అరుణారెడ్డి' చిత్ర విశేషాలు తెలిపారు నటుడు, దర్శక, నిర్మాత పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ ఇది నిజాయితీపరులైన జర్నలిస్టుల కథ. జర్నలిస్టులు నిజాయితీగా ఉంటే సొసైటీ బాగుపడుతుంది అనేది ఈ చిత్ర కథాంశం. హిందోళ చక్రవర్తి అరుణారెడ్డి అనే జర్నలిస్ట్ క్యారెక్టర్‌లో నటిస్తోంది. ఆమెది లీడ్ రోల్. రాజకీయాల్లోకి ప్రజాసేవ కోసం ఎవరు వచ్చారో, వ్యాపారం కోసం ఎవరు వచ్చారో ఆమె పాత్ర ప్రజల్ని హెచ్చరిస్తుంది. ఆ జర్నలిస్టు చేసిన హెచ్చరికలతో ప్రజలు ఎలా అప్రమత్తమయ్యారు, రాజకీయ నాయకుల ఎంపికలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అనేది ఈ చిత్రంలో ఆసక్తికరంగా తెరకెక్కించాం.

# 'అగధ' టీజర్ లాంచ్ ఈవెంట్

ఎం. ఎస్. రాజు రచన, దర్శకత్వంలో శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు 'అగధ' చిత్రాన్ని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఏకకాలంలో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయరాణి రెడ్డి తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. ఎం.ఎస్.రాజుమాట్లాడుతూ.. .. ఫిల్మ్ మేకర్స్‌గా మాకెన్నో కలలుంటాయి. నా కలలకు తగ్గట్టుగా నేను ఎన్నో చిత్రాల్ని తీశాను. ఇప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'అగధ'ని ఈ స్థాయికి తీసుకు వచ్చిన నా సోదరి సమానురాలైన విశాలాక్షికి, డా. రాజు, సుబ్బరాజు, ఇంకో మిత్రుడికి థాంక్స్. మహాదేవిగా కామాక్షి డెడికేషన్, సిన్సియారిటీకి హ్యాట్సాఫ్. ఈ ప్రాజెక్టులో పొలిమేర్ల ఫేమ్ అనిల్ ఎంతో సపోర్ట్ చేశారు. శ్రవణ్ లేకపోతే ఈ సినిమా లేదు. ఈ మూవీతో శ్రవణ్ వేరే రేంజ్‌కి వెళ్తాడు. ఉల్కా అద్భుతమైన నటి. మంజుల మనవరాలు, వనిత గారి కూతురు జోవిక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతోన్నారు. నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు మాట్లాడుతూ.. 'అగధ' టీజర్ లాంచ్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా అన్న ఎం.ఎస్. రాజు వల్లే సినిమా నిర్మాణంలోకి వచ్చాను. ప్రయాణంలో సపోర్ట్ చేసిన రాజుకి, సుబ్బరాజుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ.. 'అగధ' లాంటి ఓ అద్భుతమైన చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన ఎం.ఎస్. రాజుకి థాంక్స్. ..శ్రవణ్‌రెడ్డి మాట్లాడుతూ.. డర్టీ హరితో నన్ను ఎం.ఎస్.రాజు తెరకు పరిచయం చేశారు. మళ్లీ ఆయనతోనే అగధ చేయడం ఆనందంగా ఉంది..ఉల్కా గుప్తా మాట్లాడుతూ.. 'అగధ'లో నాకు అవకాశం ఇచ్చిన రాజుకి, విశాలాక్షికి థాంక్స్. ..జోవికా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. 'అగధ'తో నేను తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎం.ఎస్. రాజుకి ఎప్పుడూ రుణపడి ఉంటాను. ప్రముఖ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ.. .. ఎం.ఎస్. రాజు అంటే ఓ బ్రాండ్. మేకర్ అనే పదం ఎం.ఎస్. రాజు నుంచే ప్రారంభమైంది. ఒక్క పోస్టర్‌తో అందరినీ ఆకర్షించారు.



# 'లెనిన్' నుంచి డిఫరెంట్ పోస్టర్ విడుదల



మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం 'లెనిన్'. ఈ సినిమాలో అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్స్ జంటగా నటిస్తున్నారు. ఈ సినిమాకి మురళికిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని జూన్ 26న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, సాంగ్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. ఇక తాజాగా ఈ సినిమా నుంచి హీరోయిన్ బర్త్ డే సందర్భంగా ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.హ్యాపీ బర్త్ డే భాగ్యశ్రీ భోర్సే అని చెబుతూ.. రాజసం ఉట్టి పడేలా కిరీటం, మీసం, డిఫరెంట్ వేషధారణతో భాగ్య శ్రీ ఉన్న లుక్‌ను రివీల్ చేశారు. ఇందులో భాగ్య శ్రీ ఆహార్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మరి ఈ లుక్ వెనకాల ఉన్న నేపథ్యం ఏంటి? సినిమాలో ఈ పోస్టర్‌కి ఉన్న ఇంపార్టెన్స్ ఏంటి? అన్నది త్వరలోనే తేలనుంది. ఈ చిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు. ఆయన్ మ్యూజిక్, ఆర్ఆర్ సినిమా స్థాయిని పెంచేలా ఉండబోతోంది. లియోన్ బ్రిట్టో ఈ మూవీకి కెమెరామెన్‌గా పని చేస్తుండగా.. నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. జూన్ 26న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# 'అమరం' చిత్రం టీజర్ విడుదల



తేజేష్‌రాజన్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం అమరం, తిరుఅరుల్ కృష్ణన్ దర్శకత్వం దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. ఇంటెన్స్ యాక్షన్‌తో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.ఓ ట్రైబల్ స్మగ్లర్, కిల్లర్, ఓ యువతి ప్రయాణం చుట్టూ తిరిగే కథ ఇది. ఎర్రచందనం స్మగ్లర్ల జీవనశైలి, వారు ఎదుర్కొనే కష్టాలు, ప్రమాదాలు, వారి ప్రపంచంలో దాగి ఉన్న వాస్తవాలను కూడా బలంగా ప్రతిబింబిస్తుంది. వెస్ట్రన్ ఘాట్స్‌లో కూడా కీలక సన్నివేశాలను చిత్రీకరించగా, కడప పరిసర ప్రాంతాల్లో భారీ సెట్స్ నిర్మించారు. దాదాపు 200 మందికి పైగా పాల్గొన్న ప్రత్యేక యాక్షన్ బ్లాక్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. బాంబేకు చెందిన మార్షల్ ఆర్ట్స్ టీమ్ సహకారంతో మాస్టర్ మిరాకిల్ మైఖేల్ ఆధ్వర్యంలో మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ తెరకెక్కించారు. లోతైన ప్రేమకథను సిట్యువేషనల్ యాక్షన్‌తో మేళవించి చిత్రాన్ని రూపొందించారు. తేజేష్ తొలి సినిమాకే అద్భుతమైన యాక్షన్ బ్లాక్స్‌లో నటించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కొడైకెనాల్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం డాల్ఫిన్ నోస్ వద్ద తెరకెక్కించిన ఒక కీలక సన్నివేశాన్ని ఆయన సింగిల్ టేక్‌లో పూర్తి చేయడం విశేషం. హీరోయిన్‌గా ఐరా అగర్వాల్ నటించగా, నాగినీడు, సాయిధీనా, జార్జ్ మరియన్, సురేష్ చంద్ర మీనన్, హరీష్ పరాడి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన తిరువరుల్ కృష్ణన్ గతంలో నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ వద్ద అసోసియేట్‌గా పనిచేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా, వడచెన్నై, అసురన్ చిత్రాలకు ఎడిటింగ్ చేసిన రామర్ ఎడిటర్‌గా వ్యవహరించారు.

8vzm15:8vzm15.qxd 08-05-2026 00:56 Page 1



## కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ కృషి అభినందనీయం : ఎమ్మెల్యే



రామభద్రపురం, మే 7 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ బాబు అభినందనీయుడని బొబ్బిలి శాసనసభ్యుడు ఆర్ వి యస్ యస్ కే రంగారావు బేబీనాయన కొనియాడారు.గురువారం ఉదయం స్థానిక మండల కేంద్రంలో శ్రీరాం నగర్ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దివంగత మైనాపు తాతయ్యలు కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్ మృతిని భార్య పార్వతికి ప్రస్తుత మాజీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో 5 లక్షల చెక్ అందజేసారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో రాజకీయాలు,పార్టీల కతీతంగా రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆయన చింతల రామకృష్ణ గురించి మాట్లాడుతూ రామభద్రపురం మండలం గ్రామంలో ప్రతి పేదవానిని పార్టీ లోకి తన సొంత నిధులతో సభ్యత్వం రుసుము చెల్లించి వలన నేడు ఈ కుటుంబం ప్రతి ఫలముగా 5 లక్షలు లబ్ది పొందారు అని కొనియాడారు రామకృష్ణ త్యాగ నిరతియే ఈప్రతి ఫలం ,పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తల సంక్షేమానికి కూడా పని చేయాలసిన అవసరాన్ని గుర్తించి పని చేస్తున్నారన్నారు. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్ములక్ష్మి,మాజీ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, పెద్దగెడ్డ నీటి సంఘం ఛైర్మన్ పూడి రామినాయుడు,కొట్టక్కి పిఏసిఎస్ ఛైర్మన్ ముల్లు రాంబాబు,మజ్జి రమేష్,నల్ల భాస్కరరావు,మిర్తిపాటి శ్రీనాథ్,కటికి ఆదినారాయణ,దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2 పథకంతో తాగునీటి కల సాకారం : మంత్రి



సాలూరు, మే 7 ప్రభాతవార్త : సాలూరు నియోజకవర్గ ప్రజల ఎన్నోరోజుల తాగునీటి కలలను సాకారం చేస్తు 100 కోట్లు మంజూరు చేస్తూ భారీ త్రాగునీటి ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి సంధ్యారాణి తెలిపారు.గురువారం ఆమె చరవాణి వాట్సాప్ ద్వారా స్థానిక విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఆ వివరాలు ప్రకారం ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్యను కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు పరిష్క రించడం జరిగిందని స్పష్టం చేశారు.అలాగే పట్టణ గాంధీ పార్క్ వద్ద ఇంకా పీ.ఎన్ బోర్డువలస దగ్గర నూతన వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రజ లకు శాశ్వత త్రాగునీటి సౌకర్యం కల్పించి కూటమి ప్రభుత్వ లక్ష్యమని క్లారిటీ ఇచ్చారు.అంతేకాకుండా వద్దాది కోనేరు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టిన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి 1 కోటి మంజూరు చేసామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

## స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోండి



గరివిడి, మే7, ప్రభాతవార్త : స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం ద్వారా పొడి చెత్తను నిర్మూలించు కోవాలని మాజీ వైస్ ఎంపీపీ బలగం వెంకట రావు కోరారు.ఇంటి ఇంటికి వెళ్లి చెత్త సేకరించే క్రమంలో మండలం లోని తొండ్రంగి గ్రామంలో స్వచ్ఛ రథం ఇంటి ఇంటికి ఆగమనం చెందింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు చెత్తను రథానికి అందించి అందుకు తగిన పైకాన్ని పొందాలని , లేని పక్షంలో తగిన ప్లాస్టిక్ సామాగ్రి పొందాలని వెంకటరావు సూచించారు. గ్రామాల్లో పేరుకు పోయిన పొడిచెత్తను నిర్మూలిం చేందుకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని ఈ సందర్భంగా బలగం గ్రామ ప్రజానీకానికి విన్నవించారు. కార్యక్రమంలో బలగం శ్రీనివాసరావు,సచివాలయ,పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వినోదాన్ని అందించిన జేవీవీ ప్రతినిధులు



గరివిడి, మే7, ప్రభాతవార్త : మండల జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు విద్యార్థులకు వేసవి వినోదాన్ని అందించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. శలవు ల్లో కూడా విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా తాత్కాలిక ఉపశమనం పొందడంలో బాగంగా గరివిడి జనవిజ్ఞాన వేదిక బాధ్యులు ఏ సత్యశ్రీనివాస్, మోహన రావు,గొర్లె రమణ, బెవర అప్పల స్వామి, గోదావరి దేవి సరాఫ్ సెకండరీ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సతీష్,సమతా ప్రతినిధి కుసుమ కుమారి, తదితరులు విజ్ఞాన వినోద కార్యక్రమం నిర్వహించారు.ఆటలు,పాటలు, మాటలతోపాటు ఇంద్రజాల ప్రదర్శనలు చేపట్టి చిన్నారుల్లో ఆనందాన్ని నింపారు. గోదావరి దేవి సరాఫ్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు పెక్కు సంఖ్యలో పాల్గొని ఆనంద పరవశులయ్యారు.

## అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసహనం



డెంకాడ, మే 7, ప్రభాతవార్త : అధికారులు సమన్వయ లోపంతో పనిచేయడంతో ప్రజలను ఆకట్టుకోలేపుతున్నారని మండలంలో బెల్లం గ్రామంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం మాధవి హాజరై నా కార్యక్రమం ప్రజలు హాజరు కాకపోవడంతో వీఆర్వో వీడియో లపై ఆమె తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామసభలు తదితర కార్యక్రమాలకి ప్రజలు పాల్గొనే విధంగా అధికారులు విస్తృత ప్రచారం చేయాలని ఆమె అన్నారు. రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ చేయమని గ్రామాలను వివాదరహితంగా తీర్చి తీర్చిదిద్దామెందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం మే నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతలు సరిహద్దు వివాదాలు ముటేషన్లు మరి ఇతర రెవెన్యూ సంస్థలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించి గ్రామాలను గ్రీవెన్స్ రహితంగా మార్చడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఒక నెలలో నాలుగు పర్యటన ద్వారా సమస్యలను నమోదు చేసుకొని పరిశీలించి ఒక నెలలోపే పరిష్కారం అందించేలా ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో సర్వేయర్‌తో పాటు నీటిపారుదల శాఖ పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయముతో పనిచేయాలన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులు మాత్రమే వాడండి



రామభద్రపురం, మే 7, ప్రభాతవార్త : రామభద్రపురం మండలం బుశాయవలస గ్రామమలో గురువారం పచ్చిరొట్ట ఎరువులు గా నవధాన్యాలు కిట్స్ తయారు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. 1215 రకాల తృణ దా న్యాలు, అపరాలు, కూరగాయలు, నూనె గింజలు మరియు సుగంధ ద్రవ్య పంటల మిశ్రమ విత్తనాల కిట్స్‌ని పచ్చిరొట్ట ఎరువులుగా వాడడం వలన రసాయన ఎరువుల వాడకం తగ్గడమే కాకుండా భూమికి కావాల్సిన సేంద్రియ పదార్థం, సూక్ష్మ పోషకాలు అందుతాయని మండల వ్యవసాయ అధికారి అమరా శివ తెలిపారు, అన్ని రైతు సేవా కేంద్రాల్లో నవదాన్యాలు కిట్స్ అందుబాటులో కలవని ఆసక్తి వున్నా రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి అన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పి సూర్యలక్ష్మి,ఎన్ లక్ష్మి మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది బి రాజశేఖర్,వ్యవసాయ విస్తరణ అధికారి జి శరత్,రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మూడు ఆలయాలకు అభివృద్ధి నిధులు.



చీపురుపల్లి. మే 7 ప్రభాత వార్త : చీపురుపల్లి నియోజకవర్గానికి సంబంధించి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మూడు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు గురువారం నాడు విలేకరులకు తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గంలో గరివిడి మేరకు ముదుదాం దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చీపురుపల్లి ప్రాంత ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుంది అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, నియోజకవర్గాల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, యువనేత నారా లోకేశ్ కి చీపురుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధి కొరకు దృష్టి సారించిన రాష్ట్ర పాలకవర్గానికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతల తెలియజేశారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ 165 వ జయంతి



పార్వతీపురం, మే7, ప్రభాతవార్త: నోబెల్ బహుమతి గ్రహీత, జనగణమన గీత రచయిత విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ 165 వ జయంతిని టౌన్ హెడ్ కానిస్టేబుల్ కొమిరి కృష్ణమూర్తి ఘనంగా నిర్వహించారు. ఈయన జయంతి సందర్భంగా తన సొంత ఖర్చుతో మన్యం జిల్లా కొమరాడ మండలం పాలెం పంచాయితీ మర్రిగూడ గిరిజన గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు, మహిళలకు మొత్తం గా 50 మంది కి చీరలు, పంచెలు, తువ్వాళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ను ఈ విధంగా స్మరించుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఈ విధంగానైనా కొంతమంది పేదలకు తాను సహాయపడుతున్నందుకు ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ కృష్ణమూర్తి చేస్తున్న ఈ సేవా కార్యక్రమం ఎంతో హర్షనియమని ఈయన పని చాలామందికి ఆదర్శం కావాలని అన్నారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'ఉపాధి హామీ సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి'



గరుగుబిల్లి, మే 7, ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగముగా ఉపాధి హామీ పథకం సిబ్బంది వేత నదారులకు పని దినాలు కల్పించేం దుకు లక్ష్యాలను నిర్దేశించుకోవ డంతో పాటు అధిక సంఖ్యలో వేతనదారులు పనుల్లో పాల్గొనేలా చర్యలు చేపట్టాల్సి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ శివప్రసాద్ ఉపాధి హామీ పథకం సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర, నాగూరు గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న పనులను గురు గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ వరప్రసాద్ జిల్లా డుమా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె రామచంద్రరావుతో కలిసి పరిశీలించారు.అనంతరం డిప్యూటీ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేతనదారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. అదే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా సాంకేతిక సహాయకులు ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజురోజుకు ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో వేతనదారులు వడ దెబ్బకు గురికాకుండా ఉండేలా ఉపాధి హామీ పథకం సిబ్బంది అవసర మైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో నీడ నిమిత్తం టెంట్ లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యము కల్పించాల్సి ఉందని సూచించారు. ఈపరిశీలనలో పార్వతిపురం మన్యం జిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్రరావు, డుమా ఏపీడి టి. త్రివిక్రమరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మామిడి ఈశ్వరమ్మ, జెఈ దాసరి తేజేశ్వరరావు, సాంకేతిక సహాయకులు కోట్నాన నిర్మల, ఎం ఉమామహేశ్వరి, మరిశర్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



శృంగవరపుకోట,మే7, ప్రభాతవార్త : రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కారించడమే లక్ష్యమని తహశీల్దార్ డి.శ్రీనువాసరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఒకనెల, ఒక గ్రామం,నాలుగు పర్యటనలు అనే కార్యక్రమాన్ని గురువారం సంతగైరమ్మపేటలో నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు పాల్గొని మాట్లాడుతూ ఆర్వోఆర్, వెబ్ ల్యాండ్,సరిహద్దు వివాదాలు,దారి వివాదాలు,కుటుంభ సభ్యుల భూతగాదాలు, భూఆక్రమణలు తదితర రెవెన్యూ శాఖ పరిధిలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించడంకోసం కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు. ఇలా రెవెన్యూపరమైన పిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కారిస్తామని కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు. ఇరిగేషన్ ఏఈ శివరామకృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : తహసీల్దార్



చీపురుపల్లి మే 7 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు అన్నారు . కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు చీపురుపల్లి మండలంలోని పి.ఎస్. లక్ష్మీపురం గ్రామాన్ని అధికారుల బృందం సందర్శించారు. ప్రధానంగా గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి, వాటికి దశలవారీగా పరిష్కారం చూపించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమం ప్రకారం ప్రతి నెల నాలుగు గురువారాలలో గ్రామసభలు నిర్వహించబడతాయి అని వివరించారు. మొదటి గురువారం గ్రామ ప్రజల నుండి సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి,రెండవ గురువారం సంబంధిత శాఖల ద్వారా సమస్యలపై విచారణ చేసి పరిష్కార మార్గాలు చూపుతామన్నారు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ విధంగా ప్రతి గురువారం గ్రామసభలు నిర్వహిస్తూ గ్రామంలోని అన్ని సమస్యలకు పరిష్కారం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అని తాసిల్దార్ వివరించారు. పి.ఎస్. లక్ష్మీపురం గ్రామంలో తొలి గ్రామసభ నిర్వహించగా కార్యక్రమంలో తహసిల్దార్, డి.పి.డి.ఎం., ఎం.డి.ఓ., మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, గ్రామ ప్రజలు, ఇ టకర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పనుకువలసలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట



బలిజిపేట మే 7 ప్రభాతవార్త : పనుకువలస గ్రామంలో ఈనెల 7, 8,9 తేదీలలో శివాలయం ఆవరణం లో శ్రీ ఆదిత్య నవగ్రహ విగ్రహము లు ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో యార్ల రాంబాబు శాస్త్రి ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా కలశ ఊరేగింపు కార్యక్రమం గురువారం 11 మంది వేద పండితు లతో గ్రామ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం బారు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు సహాయ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తొమ్మిది రిత్విజులు పాల్గొన్నారు తిమిటి ప్రదీప్ శర్మ వేదుల మురళీధర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువలు దుకాణాల డీలర్లు సూచనలు పాటించాలి



సాలూరు మే7 ప్రభాతవార్త : సాలూరు నయోజకవర్గంలో ఉన్న ఎరువులు ఇంకా పురుగు మందు డీలర్లు, దుకాణదారులు రూల్స్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు జి.సత్యవతి హెచ్చరించారు.బుధువారం వ్యవసాయశాఖ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతు యూరియా యాప్ అలాగే హెచ్.టి కాటన్ గురించి వివరించారు. అలాగే ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డును ఏర్పాటు చేసి రోజువారీగా స్టాక్ వివరాలను అప్‌డేట్ చేయాలని ఇంకా నిల్వలు,అమ్మకాలు స్పష్టంగా తెలిసే విధంగా ప్రదర్శించా లన్నారు.అంతేకాకుండా ప్రతి బ్యాచ్‌కు సంబంధించిన ప్రిన్సిపల్,సోర్స్ సర్టిఫికెట్ ను తప్పని సరిగా నిర్వహించాలని ఆఫీసర్స్ వచ్చినప్పుడు వాటిని చూపెట్టాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు.మూడు మండలాల ఏవోలు అనురాధ, శిరీషా,భారతి,సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## మళ్లీ .. బైండోవర్ కేసులా... మేమేం చేశాం



శృంగవరపుకోట,మే7, ప్రభాతవార్త : మళ్లి బైండోవర్ కేసులా మేమేంచేశామని జిందాల్ రైతుల శాంతియుత పోరాటానికి మద్దతు తెలిపిన పలువురు నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు.గురువారం మండలంలోని బొడ్డవరలో బైండోవర్ కేసులు నమోదైన పలువురు నాయకులు మాట్లాడుతూ గత 18ఏళ్ల క్రితం బొడ్డవర ప్రాంతంలో అల్యూమినియం పరిశ్రమ పెడతామని లేనిపోని హామీలు ఇచ్చి రైతుల నుంచి 1166ఎకరాల భూములను జిందాల్ సంస్థ తీసుకుందని అయితే ఇప్పటి వరకు పరిశ్రమ పెట్టలేదన్నారు.పరిశ్రమ పెట్టలేనపుడు మాభూములను మాకు తిరిగి ఇచ్చేయాలని రైతులు జిందాల్ యాజమాన్యాన్ని కోరారని అయితే ఇందుకు జిందాల్ యాజమాన్యం పట్టించుకోపోవడంతో రైతులు శాంతి యుతంగా నిరసనలు తెలిపారని వారికి మద్దతు ఇచ్చేందుకు మాపై బైండోవర్ కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. బైండోవర్ కేసులు ముగిసి ఆరు నెలలు దాటి పోయిందని ఇప్పుడు బైండోవర్ కేసులపై మల్లి నోటీసులు పంపించడం ఎంత వరకు సమంజసమన్నారు.మేము టీడీపీ పార్టీకి చెందిన వారైనప్పటికీ మాపై బైండోవర్ కేసులు పెట్టడం సరికాదన్నారు. ఇలా బైండోవర్ అస్త్రాన్ని ఉపయోగించి వేధింపులకు గురి చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు.

## హెల్మెట్ ధరించండి .. ప్రాణాన్ని రక్షించుకోండి



బొండపల్లి మే 7 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించి అనుకోని పరిస్థితులలో ప్రాణాన్ని రక్షించుకోవాలని డీఎస్పీ ఆర్. గోవిందరావు సూచించారు. మండలం లోని బోడసింగిపేట గ్రామ సమీపంలో గల సాయి సిద్ధార్థ కాలేజ్ నుంచి హెల్మెట్ ధారణ అవగాహన కొరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి గజపతినగరం వరకు నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. హెల్మెట్ ధరించినట్లయితే అనుకోని పరిస్థితులలో ప్రాణాన్ని కాపాడుకోవ డానికి అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ ధారణ లేకపోవడం వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్పైలు మహేష్, కిరణ్ కుమార్, రాజేష్ లతోపాటు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు భూ సమస్య లేకుండా పరిష్కరిస్తాం : ఆర్డీవో



దత్తరాజేరు, మే 7 ప్రభాతవార్త : రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ అన్నారు. గురువారం గదభవలసలో తాసిల్దార్ అధ్యక్షతన ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఆర్ ఓ ఆర్ వెబ్ల్యాండ్ గతంలో లక్ష్మీపురంలో. రైతులు యొక్క భూములు రీసర్వే చేపట్టటం జరిగింది రెవెన్యూ పరంగా ఎటువంటి సమస్యలు లేకుండా సర్వే చేసాం ఇంకా ఎవరికైనా భూసమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తామన్నారు. సరిహద్దు వివాదాలు భూ తగాదాలు భూ ఆక్రమణలు దారి వివాదాలు రైతుకి ఎటువంటి భూ సమస్య ఉన్న పరిష్కారం చేస్తామని రైతులుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ నారాయణరావు ఏవో శివాజీ వీఆర్ఓ కార్తికేయ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి

చీపురుపల్లి మే 7 ప్రభాతవార్త : పట్టణంలోని క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 47వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి క్షత్రియ సంఘ ప్రతినిధులు నివాళుల ర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతా రామరాజు, జగన్నాథ రాజు, బాసిరాజు, తదితర క్షత్రియ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు

పాచిపెంట మే7 ప్రభాతవార్త : కోటికిపెంట పంచాయతీలో గల మధురై గ్రామాలైన, కొత్తవలస చందవలస ,గోగాడవలస గరెల్లవలస, కోటికిపెంట గోగాడవలస గ్రామంలో వీధి దీపాలు వెలగలేదని, ప్రజలు అభ్యర్థన మేరకు అదే పంచాయతీ కొత్తవలస, గ్రామానికి మతల బలరాం ( మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి) దగ్గరుండి పై గ్రామాల్లో బల్బులు లేని చోట్ల నూతనంగా ఎల్ఈడి బల్బులు వేయించారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్,
రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. పావని ఐస్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి వీరపనేని పావని, డి.నెం. 7/7 భాగం, రోళ్లవాక గ్రామం, అంబటివలస, బొండపల్లి మండలం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535003.
2. శ్రీమతి వీరపనేని పావని (ప్రొప్రయిటర్), భర్త: వీరపనేని సురేష్, డి.నెం.1-80, కమ్మటూరు, విస్సన్నపేట గ్రామం & మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521215
3. శ్రీ వీరపనేని సురేష్ (హామీదారు), తండ్రి: లేటు వీరపనేని వెంకటరంగ వరప్రసాద్, డి.నెం.1-80, కమ్మటూరు, విస్సన్నపేట గ్రామం & మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521215.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా పూల్‌బాగ్ బ్రాంచ్ నుండి పావని ఐస్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి వీరపనేని పావని మరియు శ్రీ వీరపనేని సురేష్ పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ తేది | వడ్డీతో కలిపి బకాయి | వడ్డీ రేటు |
|---|---|---|---|
| MSME-OD/OCC. 8480261000134 | రూ. 10,00,000/- తేది: 13.07.2020 | రూ. 10,29,025.00 | 10.25% + 2% పీనల్ వడ్డీ |
| MSME-TERM LOAN. 8480766000020 | రూ. 25,00,000/- తేది: 18.05.2020 | రూ. 5,57,017.22 | 10.50% + 2% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 02.05.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ. 15,86,042.22 (అక్షరాల పదిహేను లక్షల ఎనభై ఆరు వేల నలభై రెండు రూపాయలు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

చరాస్తి: ఎ) హైపోథికేటెడ్ స్టాక్ మరియు బుక్స్ డెబిట్స్, బి) హైపోథికేటెడ్ ప్లాంట్ మరియు మెషినరీ.
స్థిరాస్తి: విజయనగరం జిల్లా, బొండపల్లి మండలం, అంబటివలస, రోళ్లవాక గ్రామం, సర్వే నెం. 7/7 (భాగం)లో విస్తీర్ణం 19 1/2 సెంట్ల (943.79 చ॥గ॥లకు సమానమైన) స్థిరాస్తి యావత్తు ఆస్తి శ్రీ వీరపనేని సురేష్, తండ్రి: లేటు వీరపనేని వెంకటరంగ వరప్రసాద్ పేరున కలదు. శ్రీ మంటూరు శ్రీనివాస రావు గారు అమలు చేసిన రిజిస్టర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం. 1505/2019, తేది 30-03-2019 ప్రకారం. **హద్దులు: తూర్పు:** పలూరి సూరి మరియు ఇతర మెట్ట భూమి, **దక్షిణం:** నీటి కాలువ, **పడమర:** గెడ్డ, **ఉత్తరం:** పలూరి సూరి మరియు ఇతర మెట్ట భూములు. సెర్సాయ్ ఐడి: 400039607963
టైటిల్ హోల్డర్: శ్రీ వీరపనేని సురేష్.

తేది: 05.05.2026, ప్రదేశం: విజయనగరం   సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు అయిన పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం కన్నమ్మపేట గ్రామ కాపురస్తులు డా॥ పింట రాకేష్ S/o లేట్ జగన్నాదం (ఆధార్ నెం.952474548910) సెల్ నెం. 8985165724. ఇందుమూలంగా అందరికి తెలియజేయునది ఏమనగా

విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, బొబ్బిలి మున్సిపాలిటీ జి.హెచ్.కాలనీ, డోర్ నెం.40-250 కాపురస్తులు పైల లేటు లక్ష్మునాయుడు గారి కుమారుడు పైల పైడపు నాయుడు (ఆధార్ నెం.457704487383) వారి వద్ద నుండి నా క్లయింట్ వారికి గల భవనం ఆర్.సి.సి.స్లాబ్ స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ మరియు 3 అప్పర్ ఫ్లోర్స్ కలిగిన ఈ క్రింది ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని కొనుకుంటున్నారు కాబట్టి ఎవరికైన ఎట్టి అక్షేపణలు ఉన్నా వారం రోజులలోగా తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

షెడ్యుల్ ఆస్తి : విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, బొబ్బిలి మున్సిపాలిటీ, 1వ వార్డు బ్లాక్ నెం.2, బి.సి.పి.రోడ్డు (ఆర్.టి.సి. కాంప్లెక్స్ నుండి క్లబ్ వరకు) బొబ్బిలి దరి మల్లమ్మపేట గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెం.80-2 రు భాగం బొబ్బిలి నుండి పార్వతీపురం పోవు రోడ్డునకు పశ్చిమ దిశలో గల డోర్ నెం.2-164రు నకు దరిలోగల కరెంటు సర్వీస్ కనెక్షన్ నెం.001025316రు కలిగిన ప్లాట్ నెం.66,67 ర్లు వెరసి 420 చదరపు గజాలు వైశల్యంలో నిర్మించిన ఆర్.సి.సి.స్లాబ్ స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ మరియు 3 అప్పర్ ఫ్లోర్స్ 10812 చదరపు అడుగుల వైశాల్యం గల బిల్డింగ్.

హద్దులు : తూర్పు : ప్లాటు నెం.65,68 ర్లు గల ఖాళీస్థలం
దక్షిణం : శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు వగైరాల తాలూకా ఖాళీ స్థలం
పడమర : రైల్వే స్టేషన్ రోడ్డు
ఉత్తర : ప్లాటు నెం. 63 రు గల ఖాళీ స్థలం

పై హద్దుల మధ్య గల ఆర్.సి.సి.స్లాబ్ స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ మరియు 3 అప్పర్ ఫ్లోర్స్ గల బిల్డింగ్.

ఇట్లు : తమ్మిరెడ్డి దామోదరరావు M.Com, B.L., MBA అడ్వకేట్, బొబ్బిలి. సెల్: 8919565158

08-05pg10.qxd:08-05pg10.qxd 1/1/02 6:12 AM Page 1



# ఐపిఎల్‌లో సెంచరీల మోత

## లక్నో తరపున మార్ష్ తొలి సెంచరీ నమోదు




**లక్నో:** ఐపీఎల్‌లో సెంచరీల మోత మోగుతోంది. గురువారం 12వ సెంచరీ నమోదైంది. ఆర్సీబీతో జరిగిన ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్ ఈ ఫీట్ సాధించాడు. ఈ సీజన్‌లో తేలిపోతూ నిరాశపరిచిన మిచెల్ మార్ష్ తొలిసారి తన స్థాయికి తగ్గ బ్యాటింగ్ చేశాడు. భువనేశ్వర్ బంతికి సింగిల్‌తో ఖాతా తెరిచిన మిచెల్ మార్ష్..ఆ తర్వాత ప్రతి బౌలర్‌ను దంచేశాడు. ఈ సీజన్‌లో వికెట్ల వేటతో రెచ్చిపోతున్న భువనేశ్వర్, హేజిల్‌వుడ్‌ను సైతం మార్ష్ బాదుడుకు బలయ్యారు. కుర్రాడు రసిక్ దార్ సలాంతో పాటు స్పిన్నర్ కృనాల్ పాండ్యాను సైతం మిచెల్ మార్ష్ ఉతికేశాడు.

హాజిల్‌వుడ్ బంతికి సిక్స్‌తో మొదలుపెట్టిన మిచెల్ మార్ష్... ఆ తర్వాత ఫోర్లు, సిక్స్‌లు కురిపించాడు. భువనేశ్వర్ ఓవర్లో ఓ సిక్స్, క్రూనాల్ బంతులకు ఫోర్, సిక్స్, రసిఖ్ ఓవర్లో రెండు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో 17 పరుగులు సాధించాడు. హాజిల్‌వుడ్ వేసిన ఏడో ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో కేవలం 20 బంతుల్లోనే ఫాసెస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఐపీఎల్‌లో మార్ష్‌కు ఇదే వేగవంతమైన హాఫ్ సెంచరీ. లక్నో తరపున అతడు ఏడో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ నమోదు చేశాడు. హాఫ్ సెంచరీ దాటినా మిచెల్ మార్ష్ దూకుడు తగ్గలేదు. అదే దూకుడుతో బంతులను స్టాండ్స్‌లోకి పంపాడు. 14వ ఓవర్లో షెఫర్డ్ వేసిన బంతులను వరుసగా రెండు బౌండరీ, ఓ సిక్స్‌తో సెంచరీ పూర్తి చేశాడు. 49 బంతుల్లో ఈ సెంచరీ వచ్చింది. ఇందులో 9 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉన్నాయి. ఈ ఐపీఎల్ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా మిచెల్ మార్ష్ నిలిచాడు.

## 200 మ్యాచ్‌ల క్లబ్‌లో భువనేశ్వర్

**లక్నో:** ఐపీఎల్ 2026 సీజన్‌లో సూపర్ ఫామ్ కనబరుస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు స్టార్ బౌలర్ భువనేశ్వర్ కుమార్.. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో అరుదైన రికార్డు సాధించాడు. ఇది భువనేశ్వర్‌కు 200వ మ్యాచ్. ఐపీఎల్లో ఈ ఘనత సాధించిన తొలి పేసర్‌గా భువనేశ్వర్ ఘనత అందుకున్నాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 200 మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో భువనేశ్వర్ 12వ స్థానంలో ఉన్నాడు. భువీ 200 మ్యాచ్‌ల్లో 215 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్‌లో ఆర్సీబీ తరఫున 10 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. 2011లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన భువనేశ్వర్ తొలుత పుణే వారియర్స్ తరపున 26 మ్యాచ్‌లు, ఎస్ఆర్‌హెచ్ తరపున 129 మ్యాచ్‌లు, ఆర్సీబీ తరపున 44 మ్యాచ్‌లు ఆడాడు. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో ధోనీ(278 మ్యాచ్‌లు), రోహిత్ శర్మ(277), విరాట్ కోహ్లీ(276) టాప్ త్రీలో ఉన్నారు.

## తెలంగాణ టీ20 క్రికెట్ లీగ్‌కు బిసిసిఐ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మే 7:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ టీ20 క్రికెట్ లీగ్‌కు బిసిసిఐ అధికారికంగా ఆమోదం ఇచ్చింది. టీజీ20 లీగ్‌కు బీసీసీఐ ఆమోదం లభించడంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ లీగ్‌ను అత్యంత పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తామని హెచ్‌సీఏ కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల్లో విజయవంతమైన టీఎన్‌పీఎల్, కేపీఎల్ తరహాలోనే తెలంగాణ లీగ్ కూడా విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టోర్నీ ద్వారా రాష్ట్రం నుంచి మరికొంత మంది స్టార్ ఆటగాళ్లు తయారయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఫ్రాంచైజీల ఎంపిక, ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై కసరత్తు జరుగుతోంది. త్వరలోనే టోర్నీ షెడ్యూల్, వేదికలు, ప్రైజ్ మనీ వివరాలను త్వరలో వెల్లడిస్తారు. టీజీ లీగ్‌లో ప్రతిభ కనబరిచే ప్లేయర్లకు ఐపీఎల్ వంటి మెగా లీగ్‌లలో చోటు దక్కించుకునే సువర్ణావకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌సీఏ పేర్కొంది.










# హైదరాబాద్ టాప్ గేర్

(వార్త క్రీడా విభాగం)

*ఇండియన్ ప్రీమియర్ లీగ్ కీలక దశకు చేరుకుంది. ప్లేఆఫ్‌లోని నాలుగు బెర్త్‌ల కోసం మ్యూజికల్ చెయిర్ ప్రారంభమైంది. ఆట ఆగిందో సీటు గోవిందా అన్నట్లుగా తయారైంది. రోజు రోజుకు ప్లే ఆఫ్ సమీకరణాలు మారిపోతూ ఉత్కంఠ రేపుతోంది. టాప్ ప్లేస్ పక్కా అనుకున్న పంజాబ్ హ్యాట్రిక్ పరాజయాలతో వెనకబడగా...మొన్నటివరకు గెలుపు రుచి చూడని జట్లు వరుస విజయాలతో దూసుకువచ్చాయి. దీంతో ప్లే ఆఫ్ చేరే జట్ల మధ్య ఆసక్తికర పోరు నెలకొంది.*

ఉప్పల్‌లో ఉప్పెనలా విరుచుకుపడుతున్న సన్ రైజర్స్ టేబుల్ టాపర్‌గా నిలిచింది. నిజానికి ఈ స్థానానికి చేరుకుంటుందని ఈ సీజన్ ఆరంభంలో సన్‌రైజర్స్ ఆటతీరు చూసిన ఎవ్వరూ ఊహించలేదు. తొలి మ్యాచ్‌లోనే ఆర్సీబీ చేతిలో ఓటమి. ఆపై కోల్‌కతాపై నెగ్గినా ఆ వెంటనే రెండు పరాజయాల వెక్కిరింత. సొంత గ్రౌండ్‌లోనే ఓటమి. ఈ స్థితిలో సన్ రైజర్స్ ఆటతీరు ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఉప్పల్‌లోనే రాజస్థాన్ రాయల్స్‌పై బిగ్ విక్టరీ అందుకున్న ఆరేంజ్ ఆర్మీ ఆ తర్వాత అదరగొట్టింది. వరుసగా అయిదు విజయాలతో రేసులోకి వచ్చింది. మధ్యలో కేకేఆర్ మ్యాచ్‌లో తలబడ్డా వెంటనే పుంజుకుని టాప్ ప్లేస్‌కు చేరుకుంది. దీనికంతటికీ ఫియర్ లెస్ ఫైటింగే కారణం. సన్‌రైజర్స్ టాప్ ప్లేస్ అందుకుందంటే ప్రతి ప్లేయర్‌ది కీలక రోల్.

### విధ్వంసక ఓపెనింగ్ జోడీ

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లదే ఐపీఎల్‌లో అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీ. మొదట్లో హెడ్ ఇబ్బంది పడినా.. ఆ లోటు తెలియనీయకుండా అభిషేక్ కవర్ చేసేవాడు. ఇప్పుడు ఆసీస్‌స్టార్ బ్యాటర్ కూడా శివాలెత్తడం మొదలుపెట్టాడు. కీలక సమయంలో ఫామ్ అందుకోవడం సన్‌రైజర్స్‌కు కలిసొస్తోంది. అభి 11ఇన్నింగ్స్‌లో 47.50 సగటుతో 475 రన్స్ సాధించి మోస్ట్‌రన్స్‌లో రెండో స్థానంలో ఉన్నాడు. ఓ సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ట్రావిస్ కూడా 11మ్యాచ్‌ల్లో 45.40 సగటుతో 361 రన్స్ సాధించాడు. 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.




### మూలస్థంభాల్లా ఇషాన్, క్లాసెన్

ఓపెనర్లు ఏడెనిమిది ఓవర్లకల్లా స్కోరును సెంచరీ దాటించేస్తుంటే ఆ తర్వాత బాధ్యతను ఇషాన్ కిషన్ మోస్తున్నాడు. మెరుపు ఇనింగ్స్‌లతో అదరగొడుతున్నాడు. క్రీజ్‌లోకి వచ్చింది మొదలు భారీ షాట్లతో విరుచుకుపడుతూ పటిష్ట స్కోర్లు అందిస్తున్నాడు. 11ఇన్నింగ్స్‌లో నాలుగు అర్ధసెంచరీతో 409 రన్స్ చేసి టాప్-4లో ఉన్నాడు. ఇక మిడిల్ ఓవర్లలో హెన్రిచ్ క్లాసెన్ ఇన్నింగ్స్ సన్‌రైజర్స్‌కు ప్లస్ అవుతోంది. చివరి వరకూ క్రీజ్‌లో నిలబడి భారీ స్కోరు అందించే బాధ్యత తీసుకుంటున్నాడు. 11 మ్యాచ్‌ల్లో 54.88 బ్యాటింగ్ సగటుతో 494 రన్స్ చేసి టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఆ మాటకొస్తే టాప్-4 లో ముగ్గురు సన్‌రైజర్స్ ప్లేయర్లే.

### నితీష్ ఆల్‌రౌండర్ షో

ఈ సీజన్‌లో అత్యంత నిలకడైన ఆటతీరుకు క్లాసెన్ మారుపేరుగా నిలిస్తే, అతనికి చక్కని తోడ్పాటు ఇస్తూ సూపర్ ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి నిలుస్తున్నాడు. మిడిల్ ఓవర్ నుంచి చివరివరకూ హెన్రిచ్ క్లాసెన్ నితీశ్ కుమార్ రెడ్డి జోడీ మ్యాచ్‌ను తీసుకెళ్తున్న తీరు అద్భుతం. పది మ్యాచ్‌ల్లో 31,71 బ్యాటింగ్‌సగటుతో 222 రన్స్ సాధించాడు. అలాగే కీలక దశలో వికెట్లూ పడగొడుతూ సన్ రైజర్స్ విజయాల్లో కీ రోల్ పోషిస్తున్నాడు. గత సీజన్‌లో 13 మ్యాచులు ఆడిన నితీష్ కుమార్ కేవలం 182 పరుగులు, 2 వికెట్లు మాత్రమే తీశాడు. ప్రస్తుతం సీజన్‌లో 10 మ్యాచుల్లోనే 222 పరుగులు, ఏడు వికెట్లు తీసి సత్తా చాటాడు.

### అప్పుడప్పుడు ఆ ఇద్దరు

సన్‌రైజర్స్ బ్యాటింగ్ ఆర్డర్‌లో సలీల్ అరోరా తోపాటు అనికేత్ వర్మ సత్తా చాటుతున్నాడు. ఎప్పుడు ఛాన్స్ వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగా ఉండటం ఎస్ఆర్‌హెచ్‌కు సానుకూలాంశం. ఇద్దరూ స్లాగ్ ఓవర్లలో ధాటిగా ఆడుతూ పరుగులు అందిస్తున్నారు.

### సన్‌రైజర్స్ బౌలింగ్ జోరు

ఆరేంజ్ ఆర్మీ బౌలింగ్ ఈ సీజన్‌లో వైవిధ్యంగా ఉంది. పర్పుల్ క్యాప్ రేసులో పోటీపడుతోన్న మలింగ...ఆరంభంలోనే బ్రేక్ అందిస్తూ ఇప్పటి వరకు 16 వికెట్లు పడగొట్టాడు. ఇక ఆలస్యంగా వచ్చినాతనఇంపాక్ట్ ఏంటో కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ చూపిస్తున్నాడు. వీరితో పాటు సకిబ్ హుస్సేన్ (10 వికెట్లు) ప్రతి మ్యాచ్‌లోనూ వికెట్ తీస్తూ సత్తా చాటాడు. ప్రఫుల్ హింగే (8), శివాంగ్ (8), హర్ష్ దూబే (8) అదరగొట్టేస్తున్నారు.

టాస్ ప్లేస్‌కు చేరుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఇదే స్థాయి విజయాలు అవసరం. ఇంకా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈనెల 12న ఆహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో... 18న చెన్నైలో చెన్నై సూపర్ కింగ్స్‌తో, 22న సొంతగడ్డ ఉప్పల్ స్టేడియంలో ఆర్సీబీతో తలపడనుంది. ఈ మూడు మ్యాచ్‌లు నెగ్గితేనే టాప్-2 ఛాన్స్ ఉంటుంది. కనీసం రెండు నెగ్గినా ప్లే ఆఫ్ చేరుకుంటుంది. ఇది జరగాలంటే సన్‌రైజర్స్ టాప్ గేర్‌లోనే వెళ్లాల్సి ఉంటుంది.




## చివరి నిమిషంలో లాభాల స్వీకరణ

# స్వల్ప నష్టాల్లో సెన్సెక్స్,నిఫ్టీ

**ముంబయి, మే 7:** ఎగువస్థాయిలో లాభాల స్వీకరణ పెరగడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలతో గురువారం ట్రేడింగ్ ముగించాయి. అమెరికా ఇరాన్ శాంతి ఒప్పందం కొలిక్కి వస్తుందన్న ఆశలు, భౌగోళిక ఉద్రిక్తతలు సర్దుబాటవుతాయన్న అంచనాలతో స్టాక్ మార్కెట్లు ప్రారంభంలో పెరిగినప్పటికీ ఇంట్రాడే తర్వాత ఎగువస్థాయిలో లాభాలు స్వీకరణ జరిగింది. ముడిచమురు కూడా బ్యారెల్‌కు 100 డాలర్ల దిగువకు రావడం, రూపాయి మారకం విలువల్లో 23 పైసలు రికవరీ వంటివి కొన్ని రంగాలకు కలిసొచ్చాయి. అలాగే నాలుగోత్రైమాసిక ఫలితాలు కూడా కొన్ని సూచీలకు ఊతం ఇచ్చాయి. ఐటి, ఎఫ్‌ఎంసిజి, కన్స్యూమర్ రంగాల షేర్లు క్షీణించాయి. ఆటో, ప్రైవేటు బ్యాంకింగ్ రంగ షేర్లు మాత్రం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 114 పాయింట్లు క్షీణించి 77,844.52 పాయింట్లకు చేరితే నిఫ్టీ 50 సూచీ 4.30 పాయింట్లు క్షీణించి 24,326.65 పాయింట్ల వద్ద నమోదయింది. హిందూస్థాన్ యూనిలీవర్ 1.95శాతం, టిసిఎస్ 1.38శాతం, ఐటిసి 0.95 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచీ 0.99శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.07శాతం పెరిగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ రికార్డుగరిష్టానికి అంటే 22,808.45 పాయింట్లకు పెరిగింది. ఇక గురువారం ట్రేడింగ్‌లో బిఎస్ఇ 2735 షేర్లుపెరిగితే 1521షేర్లు క్షీణించాయి. 174కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. పదేళ్ల బాండ్లు 0.03శాతంపెరిగి 6.928 శాతంగా నడిచింది.

విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి మారకం విలువలు ముందురోజు 94.49 నుంచి 94.24కి పటిష్టపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 0.50శాతం పెరిగి రూ.1,52,896చొప్పున కొనసాగింది. అమెరికా పదేళ్లబాండ్లు 0.57శాతం క్షీణించి 4.330శాతంగా కొనసాగితే కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి ఫ్యూచర్స్‌లో 2.212డాలర్లు క్షీణించి 99.15 డాలర్లుగా కొనసాగింది. యూరోపియన్ మార్కెట్లు గురువారం క్షీణించాయి.

ఆసియా మార్కెట్లపరంగాచూస్తే జపాన్ ఈక్విటీలు రికార్డుస్థాయికి పెరిగాయి. అమెరికా ఇరాన్ శాతం డీల్ ఎక్కువ ప్రభావం చూపించింది. అమెరికా స్టాక్స్ రాత్రికిరాత్రే ర్యాలీ తీసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుతున్నాయన్న అంచనాలే ఇందుకు కీలకం. ఎస్అండ్‌పి 500 1.46శాతం పెరిగితే నాస్‌డాక్ కాంపోజిట్ 2.20 శాతం ర్యాలీ తీసింది. రెండు సూచీలు కూడా రికార్డు గరిష్టాలను తాకాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 612.34 పాయింట్లుపెరిగింది. ఎల్‌అండ్‌టి 0.35శాతం పెరిగితే కార్‌ట్రేడ్ టెక్ కూడా 6,.52శాతం, బజాజ్ ఆటో 2.83శాతం, సిజి పవర్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ 3.54 శాతం, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ 5.99 శాతం పెరిగాయి. భారత్ ఫోర్జ్ 6.23శాతం క్రాఫ్ట్స్‌మాన్ ఆటోమేషన్ 10.96శాతం బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ 4.62శాతం చొప్పున పెరిగాయి. మీషో కూడా 1.07శాతం పెరిగింది. టిడి పవర్ సిస్టమ్స్ 7.23శాతం, యాప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ 3.09శాతం చొప్పున పెరిగితే బిఎండబ్ల్యు ఇండస్ట్రీస్ 5.11శాతం ర్యాలీ తీసాయి. కాన్సాయ్ నెరోలాక్ పెయింట్స్ 4.94శాతం, అపోటెక్స్ ఇండస్ట్రీస్ 20శాతం ఆర్ సిస్టమ్స్ ఇంటర్నేషనల్ 4.80శాతం, స్యూలా వైన్‌యార్డ్స్ 1.47శాతం చొప్పున పెరిగాయి.




## బిఎస్ఇ నికరలాభం రూ.797 కోట్లు

**ముంబయి, మే 7:** బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి నాలుగో త్రైమాసికంలో 32.5శాతం లాభాలను పెచుకోగలిగింది. ఈత్రైమాసికంలో రూ.602 కోట్లనుంచి రూ.797 కోట్లకు లాభం పెరిగింది. ఎక్స్ఛేంజి రాబడులు కూడా 25.7శాతం పెరిగాయి. రూ.1244కోట్లనుంచి రూ.1564 కోట్లకు చేరాయి. ఇక ఎబిడిటా ప్రకారం చూస్తే 43.9శాతంపెరిగి రూ.738 కోట్లనుంచి రూ.1061 కోట్లకు పెరిగింది. పన్నుల వ్యయాలు రూ.199 కోట్లనుంచి రూ.268 కోట్లకు పెరిగాయి. బిఎస్ఇ వాటాదారులకు ప్రతి షేరుకు రూ.10 చొప్పున డివిడెండ్‌ను కూడాప్రకటించింది. అయితే 2018 తర్వాత అతితక్కువ మొత్తం డివిడెండ్ ప్రకటించడం ఇదే మొదటిసారి. కంపెనీ డివిడెండ్ పంపిణీ సుమారు 407.88 కోట్లు వాటాదారులకు అందచేస్తామని చెప్పింది. రికార్డుతేదీ జులై 10గా చెప్పింది. సంస్థ సర్వసభ్యసమావేశంలో వాటాదారుల ఆమోదం తర్వాత డివిడెండ్‌పంపిణీజరుగుతుందని చెప్పింది. ఆమోదం పొందినతర్వాత డివిడెండ్‌ను ఈ ఏడాది సెప్టెంబరు 17వ తేదీలోపు చెల్లిస్తుంది. కంపెనీ ఈనెల 14వ తేదీనే ప్రతి వాటాకు రూ.23 డివిడెండ్‌ప్రకటించింది. 2024లో అయితే కంపెనీ రూ.15 ప్రతిషేరుకు డివిడెండ్ ఇస్తామన్నది. అలాగే 2023లో కూడా ప్రతి వాటాకు రూ.12 డివిడెండ్‌ను ప్రకటించింది.

## డాలర్ వర్సెస్ రూపాయి 94.26

**న్యూఢిల్లీ, మే 7:** డాలరుతో రూపాయి విలువలు కొంతమేర పటిష్టం అయ్యాయి. మారకం విలువల్లో గురువారం 23 పైసలవరకూ రూపాయి రికవరీ కనిపించింది. గురువారం ట్రేడింగ్‌ముగిసేనాటికి ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్ఛేంజి కౌంటర్లలో డాలరుకు రూపాయి 94.26వద్ద ముగిసింది. ముడిచమురు ధరలు కొంతమే బ్యారెల్‌కు 100 డాలర్లకు లోబడి నమోదయ్యాయి. దీనికి తోడు అమెరికా ఇరాన్‌మధ్య 14 అంశాలతో కూడిన డిమాండ్లపై చర్చించి సానుకూల ఒప్పందం రెడీ అవుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం కూడా రూపాయి పటిష్టతకు దారితీసింది. ముడిచమురు దిగమతుల బిల్లులు ఇపుడు తగ్గుతుండటంతో రూపాయి మారకం విలువలు పటిష్టం అయ్యాయి. ఉదయం 94.77వద ప్రారంభం అయిన ట్రేడింగ్ అంతకుముందురోజు 28 పైసలు క్షీణించింది. గురువారం ఇంట్రాడేలో రూపాయి విలువలు 94.90వద్దకు కూడా చేరాయి. ఒకదశలో 94.08వరకూ దిగివచ్చింది. చివరకు 94.26వద్ద ట్రేడింగ్‌ముగిసింది. ముందురోజు ముగింపుకంటే 23 పైసలు బలపడిందని ట్రేడర్లు వెల్లడించారు. బుధవారం రూపాయి 69 పైసలు పెరిగి డాలరుకు 94.49గా ట్రేడ్ అయింది. అయితే దిగుమతిదారులకు డాలర్ చెల్లింపులు, విదేశీ ఇన్వెస్టర్ల ఈక్విటీ విత్‌డ్రాలు వంటి డిమాండ్లు లాభాలను కట్టడిచేస్తాయి. రానున్న రోజుల్లో రూపాయి మారకం డాలరుకు 93.80 నుంచి 94.40వరకూ ఉండవచ్చని మిరాయ్ అసెట్ షేర్‌ఖాన్ విశ్లేషకులు అనూజ్ చౌదరి అన్నారు. ముడిచమురు గ్లోబల్ బెంచ్‌మార్క్‌లో 2.23శాతం తగ్గి బ్యారెల్‌కు 99.01 డాలర్లుగా ఉంది. ముందురోజు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.5,834.90 కోట్ల పెట్టుబడులను విత్‌డ్రాచేసుకున్నారు.







### ఎన్ఎస్ఇలో ప్రభుత్వ రంగ సంస్థల వాటాదారులు

## 15 వేల కోట్ల ఆఫర్ ఫర్ సేల్

**ముంబయి, మే 7:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజిలోని ప్రభుత్వరంగ సంస్థల వాటాదారులు సుమారు రూ.15,500 కోట్లమేర విక్రయించేందుకు నిర్ణయించారు. ఎన్ఎస్ఇ ఇందుకోసం ఆఫర్ ఫర్ సేల్ ప్రకటించింది. ఎన్ఎస్ఇలో 4-5 శాతం వాటాలు ఈ ఒఎఫ్ఎస్‌లో అమ్ముడుపోతాయి. ప్రభుత్వరంగ సంస్థలు ఎన్ఎస్ఇలో 31శాతం వాటాతో ఉన్నాయి. ఇపుడు సమారు 10శాతం వాటాలను విక్రయించాలని నిర్ణయించాయి. ఎన్ఎస్ఇ ఈక్విటీ మొత్తంలో 3.1శాతంగా ఉంటుందని అంచనా. ఎల్ఐసి అతిపెద్ద వాటాదారుగా ఉంది. ఒఎఫ్ఎస్‌కు కూడా ఎక్కువ మొత్తం ప్రకటించింది. సుమారు రూ.5,300 కోట్లు మేర ఒఎఫ్ఎస్‌లో సమీకరిస్తుందని అంచనా. ఎక్ఛేంజిస్థాయిలో ఒకటిశాతం ఈక్విటీ వాటాను విక్రయిస్తోంది. స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ తన వాటాల్లో రూ.2200 కోట్లు షేర్ల విక్రయం ద్వారా ఆర్జిస్తోంది. సుమారు 0.44శాతంగా ఉంటుంది. ఎస్‌బిఐ గ్రూప్ అనుబంధ ంస్థలు కూడా రూ.3700కోట్లు మేర షేర్లు విక్రయిస్తాయి. 0.7శాతం ఈక్విటీ విక్రయిస్తారని అంచనా. ప్రభుత్వ రంగ బీమా సంస్థలు సమిష్టిగా రూ.4వేల కోట్లు విత్‌డ్రాచేస్తాయి. ఎక్స్ఛేంజి విలువల్లో 0.8శాతం వాటాతో ఉంటాయి. ఎన్ఎస్ఇ కూడా సంస్థాగత వాటాదారులను పెట్టుబడులకు ప్రోత్సహిస్తోంది. సంస్థాగతంగా విక్రయాలు కూడా రూ.5 వేలనుంచి రూ.7500 కోట్లుగా ఉంటాయి. మొత్తంగా ఒఎఫ్ఎస్ రూ.20 వేల కోట్లనుంచి రూ.23 వేల కోట్లవరకూ ఉంటుందని అంచనా. ఈ మొత్తంతో ఎన్ఎస్ఇలో ఈక్విటా వాటాల విక్రయం అనేది 4నుంచి 5శాతంగా ఉంటుంది. న్యూ ఇండియా అస్యూరెన్స్, జిఐసి రె, టీమ్‌సెక్, క్రిస్ క్యాపిటల్ వంటిసంస్థలు ఈ ఒఎఫ్ఎస్‌లో పాల్గొనబోతున్నాయి.

## వేదిక్స్,స్కిన్‌క్రాఫ్ట్‌లో ఇమామి వాటా కొనుగోలు

**కోల్‌కత్తా, మే 7:** సౌందర్య ఉత్పత్తుల సంస్థ ఇమామి ఇంక్‌నట్ డిజిటల్‌లో 60శాతం వాటా కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. వినియోగ రంగ బ్రాండ్లు వేదిక్స్, స్కిన్‌క్రాఫ్ట్ సంస్థల్లో రూ. 321 కోట్లతో ఈ వాటాల కొనుగోలు చేస్తోంది. పనితీరు ఆధారంగా సర్దుబాట్లు ఉంటాయిన రెండేళ్ల వ్యవధిలో పూర్తవుతుందని వివరించింది వచ్చే నాలగున్నరేళ్లలో ఇక్‌నట్ డిజిటల్‌లో ఉన్న మిగిలిన వాటాను కూడా కొనేస్తుందని కంపెనీ వర్గాలు వెల్లడించారు. అయితే ఈకొనుగోలు రెండువిడతలుగా ఉంటుంది. ఇందుకు సంస్థ ప్రస్తుత, భవిష్యత్తు పనితీరును కూడా అంచనావేస్తారు. వేదిక్స్, స్కిన్‌క్రాఫ్ట్ రెండు సంస్థలు కూడా నేరు వినియోగరంగ విక్రయాలు అంటే డి2సి ప్లాట్‌ఫామ్‌లో కకేశ సంరక్షణ, చర్మసంరక్షణ ఉత్పత్తులను అందిస్తోంది. వేదిక్స అయితే ఆయుర్వేదిక్ ఫరిష్కారాలు అందిస్తుంది. స్కిన్‌క్రాఫ్ట్ సంస్థ అయితే చర్మసంరక్షణ సంబంధిత పరిష్కారాలు అందిస్తుంది ఇమామి వైస్‌ఛైర్మన్ ఎండి హర్షవర్ధన్ అగర్వాల్‌మాట్లాడుతూ కంపెనీ బ్యూటీ, పర్సనల్‌కేర్ విభాగంలో మరింత ఉనికిని విస్తరించేందుకు ఈ కొనుగోలు తోడ్పడుతుందని చెప్పారు. ఇంక్‌నట్ డిజిటల్ సిఇఒ చైదన్య నల్లాన్‌మాట్లాడుతూ ఇమామి భాగస్వామ్యంతో వేదిక్స్, స్కిన్‌క్రాఫ్ట్ మరింత విస్తరణదిశగా వెళతాయన్నారు. ఇప్పటికే ఇమామి దిమాన్ కంపెనీ, బ్రిల్లెయిర్‌సంస్థలనుకొనుగోలుచేసిన సంగతి తెలిసిందే. ఎఫ్‌ఎంసిజి రంగంలో అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ యాక్సియామ్ ఆయుర్వేద లో మిగిలి ఉన్న 73.5శాతం వాటాను కూడా కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. ఆలోఫ్రూట్ అనే ఉత్పత్తి యాక్సిమోమ్‌నుంచి వస్తున్నది.

## నాలుగుశాతం పెరిగిన వెండిధరలు



**ముంబయి, మే 7:** వెండిధరలు అంతర్జాతీయ మార్కెట్లలో నాలుగుశాతం మేర పెరిగాయి. ఔన్స్ ఒక్కింటికి 80 డాలర్లుగా ఉన్నాయి. దేశీయ ఫ్యూచర్ల పరంగాచూస్తే ఎంసిఎక్స్‌లో కిలో ఒక్కింటికి 2.6 లక్షల వరకూ ఎగబాకింది. స్పాట్ మార్కెట్‌లో వెండి 4.56శాతం పెరిగి ఔన్స్‌కు80.87డాలర్లుగా అమ్మకాలున్నాయి. ఎంసిఎక్స్‌లో జులై 26 సెటిల్‌మెంట్లు 3.54శాతంపెరిగి కిలో ఒక్కింటికిరూ.2,62,238గా ట్రేడ్ అయింది. ఇంట్రాడేలో ఒకదశలో 2లక్షల 62వేల443 గా కూడా నమోదయింది. బంగారం ధరలు కూడా గ్లోబల్ మార్కెట్లలో పెరిగాయి. ముడిచమురు ధరలు కొంతమేర తగ్గడంతో ఇపుడు బులియన్ రంగానికి డిమాండ్‌పెరిగింది. స్పాట్ పసిడి ధరలు 0.94శాతంపెరిగి ఔన్స్ ఒక్కింటికి 5735.27 డాలర్లుగా నడిచింది. ఎంసిఎక్స్ పసిడి ఫ్యూచర్లు 0.6శాతం పెరిగి రూ.1.53 లక్షలుగా పదిగ్రాముల ధరలు కొనసాగాయి. ట్రేడర్లు ఇపుడు రానున్న అమెరికా ఆర్థిక గణాంకాలు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీరేట్ల సవరణలపైనా దృష్టిపెట్టారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.